
Estd 1938

ఆంధ్రప్రభ

www prabhanews com

Journalism first!

సంపుటి: 56 • సంచిక: 131 • సోమవారం 21 ఆగస్టు 2017 • హైదరాబాద్ ✻ పేజీలు: 12+12 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad | Khammam



ఇరిగేషన్ శాఖలో హై అలర్ట్

- భారీ వర్షాల నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణ
- చెరువులకు గండ్లు పడకుండా చర్యలు
- ఇంజనీర్లు ఫీల్డ్‌లోనే ఉండాలి
- మంత్రి హరీష్‌రావు ఆదేశం




హైదరాబాద్, ఆంధ్రప్రభ: భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది నిరంతర అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖా మంత్రి హరీష్‌రావు ఆదివారం ఆదేశించారు. వర్షాలు, వరద పరిస్థితులను ఎప్పటికపుడు ఆన్‌లైన్‌లో, వాట్సాప్‌లో ఆయన సమీక్షిస్తూ.. మీడియం, మైనర్ ఇరిగేషన్ విభాగాల సిఈలకు పలు సూచనలు ఇస్తున్నారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ శాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు తెగిపోయే ప్రమాదముందని ఆ జిల్లాల సిఈలు, ఎస్ఈలను అప్రమత్తం చేశారు. ఇంజనీర్లంతా వారి హెడ్ క్వార్టర్లలోనే ఉండాలన్నారు. ప్రతి గంటకు వర్షపాతం నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వర్షాలకు చెరువులు, తూములు తెగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సిమెంట్ సంచులు, ఇసుకబస్తాలు నిల్వ ఉంచుకోవాలని అన్ని ఇరిగేషన్ సబ్‌డివిజన్లను మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని అధికారయంత్రాంగాన్ని కోరారు. చెరువులు, రిజర్వాయర్లలో ఏ మేరకు నీళ్ళు చేరాయో వాటిని నమోదు చేసే జిల్లా అధికారులకు వెంటనే పంపాలన్నారు. భారీ వర్షాలకు కొన్ని చోట్ల చెరువులు పొంగిపొర్లనున్నందున చెరువుల రక్షణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని మంత్రి హరీష్‌రావు కోరారు. కింది స్థాయి నుండి సిఈ వరకు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం సమీక్షించాలన్నారు. రెవెన్యూసిబ్బంది తో సమన్వయం చేసుకుని భారీ వర్షాల సమయంలో చెరువులను కాపాడుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ అత్యవసర పరిస్థితి తలెత్తగానే జిల్లా కలెక్టర్లకు, ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని మంత్రి హరీష్ ఇంజనీర్లను కోరారు. ఒక వేళ ముంపు పరిస్థితి తలెత్తితే ఆయా ప్రాంతాల్లో రెవెన్యూయంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

సింగితం గేట్లు ఎత్తివేత




నిజాంసాగర్, కెఎన్ఎన్ : కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలంలోని సింగితం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు రావడంతో ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో సింగితం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. దీంతో ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తవేయడం జరిగింది. దీని ద్వారా 972 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నామని, అదేవిధంగా కళ్యాణీ ప్రాజెక్టులోకి 654 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో అదే స్థాయిలో 2 గేట్లు ఎత్తవేసి వరదనీటిని నిజాంసాగర్ పంటకాలువలోకి వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 18,099 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. నిజాంసాగర్ మండలంలో భారీ వర్షాలు కురియడంతో ప్రాజెక్టులోకి వరదనీరు పోటెత్తింది. కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా ప్రస్తుతం 1382.16 అడుగులు, సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 1.752 టీఎంసీల నీరు నిల్వ ఉందని నీటిపారుదలశాఖ జేఈ శివకుమార్ కెఎన్ఎన్‌కు తెలిపారు.

పాలెం ప్రాజెక్టుకు జలకళ



నూగూరు వెంకటాపురం, కెఎన్ఎన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నూగూరు వెంకటాపురం మండల పరిధిలోని మల్లాపురం వద్ద నిర్మాణంలో ఉన్న పాలెంవాగు ప్రాజెక్టు జళకలను సంతరించుకుంది. 3 రోజులుగా ఎడతెరపిలేని వర్షంతో పాటు సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాలెం ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి నీరు అధికంగా చేరడంతో పాలెం ప్రాజెక్టు నిండు కుండలా కనిపిస్తుంది. ఇటీవల కాలంలో గేట్ల పనులు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు నిండుగా కనిపిస్తుండటంతో ఆయకట్టు రైతుల ముఖాల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. అధికారుల వివరాల ప్రకారం రిజర్వాయర్‌లోకి నీరు చేరడంతో 3వేల క్యూబిక్ మీటర్ల నీటిని బయటకు వదిపెట్టడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కుగానూ 5వేల ఎకరాలకు నీరు అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారి వలీ మహ్మద్ తెలిపారు. రబీలో 2వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఆ తరువాత ఖరీఫ్ వరకు పనులు మొత్తం పూర్తయి లక్ష్యంగా ప్రకారం 10వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముందన్నారు. వర్షం కారణంగా పాలెం ప్రాజెక్టుతో పాటు మండలంలోని కుంటలు, చెరువులు వర్షపు నీటితో నిండు కుండను తలపిస్తున్నాయి.

గోదావరి పరవళ్లు



రెంజల్, కెఎన్ఎన్ : రెండు రోజుల నుంచి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లా, కందకుర్తి వద్ద గోదావరమ్మ ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాలలోని మంజీరా, ఆరిద్ర వాగుల నుంచి వరద నీరు అధికంగా రావడంతో కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి కదం తొక్కి ప్రవహిస్తోంది. గోదావరి నదిలో ఉన్న పురాతన శివాలయం నీటి మునిగిపోయింది. ఇదిలాఉండగా జోరు వానకు నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, బాన్సువాడ, ఆర్మూర్, కామారెడ్డి తదితర పట్టణాలలోని లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. నిజామాబాద్ నగరంలో ఎడతెరిపి లేని వాన కురిసింది. జిల్లాలో నందిపేట్, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బోధన్, నవీపేట్, డిచ్‌పల్లి మండలాల్లో భారీగాను కురవగా మరికొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వాన కురిసింది.

ఖరీఫ్‌కు ఊరట

వరంగల్, కెఎన్ఎన్ : ఆందోళనలో ఉన్న అన్నదాతకు ఊరట లభించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షం పంటలకు జీవం పోసింది. ఈ వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జలాశయాలు జలకళను సంతరించుకోను న్నాయి. వరంగల్ రూరల్ జిల్లాలోని పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, శాయంపేట, నల్లబెల్లి, ఖానాపూర్ మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. మిగతా మండలాల్లో కూడా ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. లోతట్టుప్రాంతాలు జలయమయ్యాయి. జిల్లాలో మొక్కజొన్న, వరి, పత్తి, సోయా, చెరుకు పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయాధికారులు అంటున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో నార్లు పోసుకుని ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షంతో ఊరట లభించినట్లయింది.

పాకాల వాగులో కొట్టుకుపోయిన మహిళ



కౌంసల్య (ఫైల్ ఫోటో)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లోని రాములుతండా గ్రామ శివారు చిర్ర కుంటతండాకు చెందిన బానోతు కౌంసల్య(37) పాకాల వాగులో కోట్టుకుపోయిందని గ్రామస్తులు తెలిపారు. శనివారం వ్యసాయ పొలంలో పని చేసుకొని తిరిగి వస్తుండగా వాగు దాటే క్రమమంలో వాగులో కోట్టుకుపోయిందని తెలిపారు.ఆమెకు భర్త భగ్య,పిల్లలు ఉన్నారు.

కేసీఆర్ జలసంకల్పానికి వరుణుడు అండ!

(మొదటిపేజీ తరువాయి)

సాగునీరందించారు. ఈఏడాది అదనంగా 8లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు సరైన వర్షాలు లేకపోవడంతో కొంత ఆందోళన చెందింది. ఈ ఏడాది కూడా మంచి వర్షాలు కురుస్తాయని ముఖ్యమంత్రి ముందునుండీ చెబుతుండగా, అదే మాట మరోసారి నిజమైంది. జోరువర్షాలతో రాష్ట్రమంతా జలకళ సంతరించుకుంది. అనేక చెరువులు, కుంటలు నిండగా.. తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల గేట్లు ఎత్తారు.

గోదావరి నుండి వరదనీరు వృధాగా లక్ష క్యూసెక్కులకు పైగా ప్రవాహంతో సముద్రంలో కలుస్తోంది. నిజామాబాద్ జిల్లా కందకుర్తి త్రివేణి సంగమం వద్ద వరదగోదావరి కదం తొక్కుతుండగా, ఎస్సారెస్పీలోకి కూడా 5వేల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం మొదలైంది. భారీ వర్షాలకు రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు తడిసిముద్దవుతుండగా.. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అయుత చండీయాగ ఫలితంగానే.. రాష్ట్రంలో గత రెండేళ్ళుగా కరవులేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, నాయకునికి సంకల్పబలం ఉంటే.. చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కాలం ఎలా కలిసొస్తుందో ఈ వర్షాలే ఉదాహరణ అని రాష్ట్రమంత్రి ఒకరు అన్నారు. కోటి ఎకరాల మహాయజ్ఞం చేస్తున్న కేసీఆర్ లక్ష్యానికి.. వరుణుడు కూడా సహకరిస్తున్నాడని విశ్లేషించారు. అనేక గ్రామాల్లో చెరువులు మత్తడి పోస్తుండగా, ప్రాజెక్టులు, డ్యాములు, ఇప్పటికే జలకళను సంతరించుకున్నాయి. కాస్త లేటైనా.. లేటెస్టుగా కురుస్తున్న వర్షాలతో జనం ఫిదా అవుతున్నారు. పొలం పనులతో రైతులు ఆనందపడుతున్నారు. రాష్ట్రంలోని పూర్వ ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షం గత రెండు రోజులుగా దంచికొడుతోంది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి, మహబూబాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. లఖంపూర్ వాగు, కడెంవాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. హైదరాబాద్‌లో మూడురోజులుగా వర్షం కురుస్తూనే ఉంది.

గేట్లు ఎత్తేశారు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుండి వస్తున్న వరదలకు తాలిపేరు ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఈ ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తి 20,191క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22అడుగులకు పెరిగింది.

శరవేగంగా కాళేశ్వరం పనులు

- అధికారులకు జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కితాబు



మహదేవపూర్, కెఎన్ఎన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వ రం ప్రాజెక్టును తెలంగాణ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ వి. ప్రకాష్ రావు ఆది వారం ఆకస్మికంగా సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపెల్లిలో నిర్మిస్తున్న పంపుహౌజ్, అన్నారం వద్ద నిర్మిస్తున్న బ్యారేజి సందర్శించిన ఆయన ఆదివారం వర్షంలో కూడా పనులు శరవేగంతో నడుస్తుండటం చూసి ఒక్క సారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఒకవైపు ప్రతి పక్షాలు ప్రాజెక్టు పనులలో వేగంలేక రైతులలో అసం తృప్తి నెలకొందని ప్రచారం చేస్తుండగా దానికి విరు ద్ధంగా పనులు శరవేగంతో సాగడం చూసి అధికా రులను, ప్రాజెక్టు నిర్మాణ సంస్థలను అభినం దించారు. అనంతరం అక్కడే పనుల పురోగతి పై అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి చేపడుతున్న ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి ప్రతిపక్షాలతో పాటు జేఏసీ చైర్మన్ కోదండరాంతీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిం చారు. కోదండరాం ఒకసారి ఇక్కడి వచ్చి ఈ పనులను చూసి మాట్లాడాలని ఆయన సలహా ఇచ్చారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పని చేస్తున్నామని అక్కడ కూర్చొని మాట్లాడటం కాదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని, వారి త్యాగానికి వెలకట్టలేమని కొనియాడారు. ప్రాజెక్టులు శరవేగంగా పనులు జరుగుతున్నాయని వచ్చే సంవత్సరం నాటికి గోదావరి నీరును పంట పొలాలకు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కాళేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



దక్షణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వి. ప్రకాష్ రావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం గోదావరి మాతకు పత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆల యానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యా దలతో అర్చకులు స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి పాలాభిషేకాలు, శుభానంద దేవి (పార్వతి) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ బుర్రి శ్రీనివాస్ గౌడ్ స్వామి వారి శేష వస్త్రాలను ప్రకాష్ రావుకు అందచేశారు. ఆయన వెంట కాళేశ్వరం సర్పంచ్ మెంగాని మాధవి, అన్నారం సర్పంచ్ పానెం రాజాబాబు, ఆలయ మాజీ డైరెక్టర్లు అశోక్ , అడప సమ్మయ్య, తదితరులున్నారు.

పంటకు ప్రాణం


- వర్షాలు శృతి మించితేనే నష్టం
- స్థిరంగా కొనసాగుతున్న అల్పపీడనం
- మరో వారం రోజులపాటు భారీ వర్షసూచన
- వ్యవసాయ క్షేత్రాల్లో సాగులో పుంజుకున్న వేగం
- తీర ప్రాంతాలను అప్రమత్తం చేసిన ప్రభుత్వాలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : మొన్నటివరకూ ఆశించిన మేరకు వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతాంగానికి ప్రస్తుతం కురుస్తున్న కుండపోత నానలు ఊరట కలిగిస్తున్నాయి. విస్తరించిన రుతుపవనాలకు తోడు వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. అల్పపీడనం వాయుగుండంగా మారినందున భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకున్న వాతావరణ పరిస్థితులను బట్టి మరో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటి సరాసరిగా గంటకు 45 కిలోమీటర్ల వేగంతో విస్తరిస్తున్నందున బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఇప్పటికే ప్రధాన జలాశయాలన్నీ దాదాపు గరిష్ట నీటిమట్టానికి చేరుకున్నాయి. అధికారుల అంచనా ప్రకారం తుపాను ప్రభావం ప్రారంభమైతే తెలంగాణ వ్యాప్తంగా 46వేలకు పైగా ఉన్న చెరువులన్నీ నిండి ఆయకట్టు విస్తీర్ణం పూర్తిగా సస్యశ్యామల మవుతుందని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు. ఆశించిన మేరకు గ్రామాల్లో పొలం పనుల్లో వేగం పుంజుకుంది.

అల్పపీడనం ద్రోణి స్థిరంగా కొనసాగుతున్నందున మరో వారం రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆ సమాచారం మేరకు 24 గంటల తర్వాత అల్పపీడన ప్రభావం మరింత తీవ్రమయ్యే అవకాశాలు ఉన్నాయి. మొదలైతే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం , మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పెద్దఎత్తున వరదలు సంభవించే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగు రాష్ట్రాల్లోని రెవెన్యూ అధికారులు ప్రజలకు సూచించారు. ఇలా ఉండగా గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. గడిచిన ఇరవై సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో రికార్డుస్థాయి వర్షాలు పడ్డాయి. పశ్చిమబెంగాల్, ఒడిషాను ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం రుతుపవనాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాలు మరో వారం, పది రోజులపాటు కొనసాగుతాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. తుపాను తీవ్రత విస్తరిస్తున్న క్రమంలో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలైన మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండలలో కుండపోత వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.

భారీ వర్షాల నేపథ్యంలో విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ విపత్తుల నిర్వహణ శాఖ సిద్ధమవుతోంది. జిల్లాల్లో కలెక్టర్లు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల జనజీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, వ్యవసాయ పనులకు వాతావరణం సానుకూలంగా మారింది. వర్షాల రాకతో ఖరీఫ్ పంటల సాగు జోరందుకుంది. రెట్టింపు ఆసక్తితో అన్నదాతలు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు, సాగునీటి కాలువల్లోకి భారీగా వరద నీరు వస్తోంది. చెరువులు, కుంటల్లో ఇప్పుడిప్పుడే నీరు చేరుతోంది. దీంతో ఆయకట్టు రైతులు కూడా ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభానికి ముందుగా కొంత ప్రతికూల వాతావరణం కనిపించినప్పటికీ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో ఎండిన బోరు బావులు కూడా పనిచేసే అవకాశాలున్నాయి. రెండు, మూడు రోజులుగా అక్కడక్కడ కురిసిన అతిభారీ వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. లోతట్టు ప్రాంతాలు, రోడ్లు నీటిలో మునిగిపోయాయి. కొన్ని మారుమూల గ్రామాలకు రాకపోకలు కూడా స్తంభించాయి. ఇలా ఉండగా ఇప్పుడున్న వాయుగుండానికి తోడు బంగాళా ఖాతంలో మరో వాయుగుండం ఏర్పడేందుకు పరిస్థితులు సానుకూలంగా కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో ఈ నెల 22 నుంచి మళ్ళీ అతిభారీ వర్షాలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ ప్రభావం ఉభయ తెలుగు రాష్ట్రాలపై ఉంటుందని అధికారులు తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకుని మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. దీని కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఓ మోస్తరు జల్లులు మొదలుకుని అతిభారీ వర్షాలు కూడా కురిసే అవకాశాలున్నాయి. 72 గంటల పాటు ఈ అల్పపీడన ద్రోణి ప్రభావం కొనసాగుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మళ్ళీ ప్రారంభమయ్యే అల్పపీడనం కారణంగా ఉత్తర తెలంగాణాలో అత్యధిక వర్షాలు కురుస్తాయి. అప్పటివరకు ఉభయ రాష్ట్రాల్లోనూ ఆకాశం దట్టంగా మేఘావృతమై ఉంటుంది.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
మహిళా, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, వరంగల్(గ్రామీణ) జిల్లా

నెం.505/ఎ1/ 2017 — ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు — తేది:16.08.2017

వరంగల్ (గ్రామీణ) జిల్లాలోని 3 ఐసిడిఎస్‌లకు అవసరమైన ఫ్రీ స్కూల్‌కిట్స్ మెడికల్ కిట్స్, యంఐఎస్ రిజిష్టర్లు మరియు వేయింగ్ స్కేల్స్ సరఫరా చేయుటకు ఆసక్తి గల ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖ నందు రిజిష్టర్డ్ అయిన వ్యాపారస్థుల నుంచి టెండరు కోరనైనది. మిగతా వివరాలను www.tender.eprocurement.gov.in నందు పొందగలరు. టెండరు ప్రాసెసింగ్ ఫీజు రూ.3000/- మరియు ఇ.ఎం.డి (వివరాలకు టెండరు షెడ్యూలు నందు చూడగలరు) Dist.,Welfare Officer, WCD&SC, Warangal Rural వారి పేరు మీద డి.డి.ని అప్‌లోడ్ చేయవలెను. టెండరును ఆన్‌లైన్లో మాత్రమే దాఖలు చేయవలెను. ఇ.ఎం.డి మరియు ప్రాసెసింగ్ ఫీజులను చెల్లించని టెండరు దరఖాస్తు తిరస్కరించబడును. ఇ.ఎం.డి విషయంలో ఎవరికి మినహాయింపు లేదు, తదుపరి సమాచారం నిమిత్తం 9440814436 గారిని సంప్రదించగలరు. టెండరు నిర్వహించు స్థలం: సంయుక్త కలెక్టర్, వరంగల్ (గ్రామీణ) గారి కార్యాలయం, ఆన్‌లైన్ నందు టెండరు ప్రారంభ తేది:21-08-2017 @10.30 am. ఆన్‌లైన్ నందు షెడ్యూలు అమ్మకం ముగింపు 28-08-2017 upto 2.00 pm. ఆన్‌లైన్ టెండరు ముగింపు తేది:28-08-2017 upto 5.00pm. టెక్నికల్ బిడ్ తెరిచే తేది:29-08-2017@ 11.00am. ఫైనాన్సియల్ బిడ్ తెరిచే తేది: 31-08-2017@11.00am.

సం/- సంయుక్త కలెక్టర్ / చైర్మన్, డి.పి.సి.,వరంగల్ (గ్రామీణ)

Ro No.1375/CL/Advt/1/1/2017-18, Dt. 20.08.2017

భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

15 సంవత్సరాల రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్ వేలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ₹1000 కోట్ల (ముఖ విలువ) మొత్తాన్ని వేలం ద్వారా విక్రయించడానికి ఆఫర్ చేసింది.

మల్టిపుల్ ప్రైస్ ఫార్మాట్ క్రింద రాబడి ఆధారిత వేలం, భారతీయ రిజర్వ్ బ్యాంకు కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ (E-Kuber) మీద ఆగస్టు 22, 2017 (మంగళవారంము) న నిర్వహించ బడుతుంది.

మరింత సమాచారం కొరకు ఆగస్టు 18, 2017 (శుక్రవారంము) తేదీ నాటి భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి పత్రికా ప్రకటనను RBI వెబ్ సైట్ (www.rbi.org.in) ను చూడండి.


"మీకు డబ్బు ఆశచూపుతూ వచ్చే ఇమెయిల్స్/ఎస్ఎమ్ఎస్‌లకు/కాల్స్ వల్ల మీరు మోసపోవద్దు"

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో వాన హోరు

- వరద ఉద్ధృతికి తెగిపోయిన వంతెనలు
- పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు



ఆదిలాబాద్ , కెఎన్ఎన్ బ్యూరో : రెండు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షానికి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. నాలుగు జిల్లాల్లోనూ వర్షం తాకిడికి కుంటలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పలు తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు చెన్నూరు మండలం కత్తెరశాల వాగుపైన గల తాత్కాలిక వంతెన తెగిపోవడంతో ఆదివారం ఉదయం చెన్నూరు పట్టణానికి వెళ్లాల్సిన సుమారు 30 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వంతెన తెగిపోయిన విషయం తెలుసుకున్న నూతన వంతెన నిర్మాణ పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ జేసీబీ ద్వారా పనులు చేపట్టి రాకపోకలు జరిగేలా చేశారు. కుంటాల మండలంలో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. రోడ్లన్నీ వరద నీటితో జలమయమయ్యాయి. కుంటాల, సూర్యపూర్, ఓలా, లింబా (బీ) తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు భైంసా పట్టణంలోని గడ్డెన్న సుద్దవాగు ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. క్రమ క్రమంగా వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. గత ఏడాది కురిసిన వర్షాలతో ఇప్పటి వరకు అంతంత మాత్రంగా వరద నీరు ఉండేది. ప్రస్తుతం కురిసిన వర్షాలతో ప్రాజెక్టు జలకళ ఉట్టిపడుతుంది. 750 క్యూసెక్కుల వరద నీటి ప్రాజెక్టులోకి వస్తుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నీటి మట్టం 355.5 అడుగులకు చేరింది. మరో ఒకటి, రెండు భారీ వర్షాలు ఇలాగే కురిస్తే ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండడంతో సందర్శకుల తాకిడి పెరుగుతుంది. లోకేశ్వరం మండలంలో రెండు ఇళ్లు నేలమట్టమయ్యాయి. మండలంలోని జోహర్‌పూర్ గ్రామానికి చెందిన బ్యాగరీ లక్ష్మణ్, వ్యాదరీ సాయన్నలకు చెందిన ఇండ్లు వర్షానికి కూలి నేలమట్టమయ్యాయి. తానూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో చెరువులు వరద నీటితో నిండి కళకళలాడుతున్నాయి. ఇటు వర్షంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలలో వరద నీటితో ఇండ్లు మునిగిపోయాయి. ముథోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ముద్గల్, ఆష్టా, కారేగాం, బ్రహ్మణ్‌గావ్, ఎడ్‌బిడ్ తదితర గ్రామాలలో రెండ్రోజులుగా భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలతో చెరువులు నిండకుండలా మారాయి. వాగులు, వంకలు పోంగి ప్రవహించాయి. మండల కేంద్రంలోని ఖజానా చెరువు వరద నీటితో కళకళలాడుతుంది. భైంసా మండలంలోని గుండెగాం వద్ద నిర్మాణంలో ఉన్న వంతెనపై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో భైంసా-పార్డి (బీ) రాకపోకలు నిలిచిపోయాయి. జన జీవనం స్తంభించింది. భైంసా వైపు వచ్చే ప్రజలు గుండెగాం వద్ద ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో చింతల్‌బోరి, కోతుల్‌గాం, మాటేగాం మీదుగా చేరుకున్నారు. దీంతో దూర భారం పెరిగింది. వానల్‌పాడ్, కామోల్ పోచమ్మ చెరువులు వరద నీటితో మత్తడి పోస్తున్నాయి. చెరువు కింద ఆయకట్టు రైతులు వరద నీటితో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



హోమియో ట్రెండ్స్
మీ అమూల్యమైన ఆరోగ్యం కోసం
మా సూపర్ స్పెషాలిటీ చికిత్సలు:
• సెక్స్ సమస్యలు • స్పాండిలోసిస్
• వెరికోస్‌వీన్స్ • సయాటిక
• తల తిరగడం • మోకాళ్ళనొప్పులు
• హెపటైటిస్ • గౌట్
• హైదరాబాద్ • విజయవాడ • వైజాగ్
©77 3000 5000 / 77 3000 4000

Estd. 1938

ఆంధ్రప్రభ

Journalism first

సంపుటి: 56 • సంచిక: 131 • సోమవారం 21 ఆగస్టు 2017 • హైదరాబాద్ ❋ పేజీలు: 12+12 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad | Khammam

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం
ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
36
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ముహూర్తం | శ్రీ హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి: అమావాస్య రా. 12.17 వరకు; నక్షత్రం: ఆశ్లేష సా. 4.57 వరకు, అనంతరం మఖ; అమృతకాలం: మ. 3.25 నుండి 4.55 వరకు; వర్జ్యం: ఉ. 6.15 నుండి 7.47 వరకు, తదుపరి తె. 4.35 నుండి 6.08 వరకు; దుర్ముహూర్తం: మ. 12.31 నుండి 1.22 వరకు, తదుపరి మ. 3.04 నుండి 3.55 వరకు; రాహుకాలం: ఉ. 7.30 నుండి 9.00 వరకు; యమగండం: ఉ. 10.30 నుండి 12.00 వరకు

ఐదు నక్షత్రాల విలాసాలొద్దు



- అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దంటూ హుకుం
- అవినీతిరహితంగా ఉండాలి
- కేబినెట్ మంత్రులకు ప్రధాని మోడీ హెచ్చరిక

న్యూఢిల్లీ: అధికారిక విధుల్లో పాల్గొన్నప్పుడు విలాసాలకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేబినెట్ సహచర మంత్రులకు సూచించారు. అదేవిధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడితే సహించబోనని హెచ్చరించారు. ప్రభుత్వరంగ సంస్థల ద్వారా ప్రయోజనాలు పొందే పద్ధతులకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. కొందరు మంత్రులు ప్రభుత్వం సమకూర్చిన వసతులలో కాకుండా ఫైవ్ స్టార్ హోటళ్ళలో బస చేస్తుండటం పట్ల ప్రధాని మోడీ అసంతృప్తి వ్యక్తంచేశారు. వారి విలాసాలకు ప్రభుత్వ నిధులను ఖర్చు పెడుతుండటంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు మంత్రులు తమ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల వాహనాలను స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నట్లు కూడా తన దృష్టికి వచ్చిందన్న ప్రధాని, ఇటువంటి వ్యవహారాలను సహించబోనని పేర్కొన్నట్లు తెలుస్తోంది. అవినీతికి పాల్పడుతూ కుంభకోణాల్లో ఇరుక్కుంటే సహించేది లేదని మంత్రులకు ప్రధాని తేల్చి చెప్పారు. 2019 ఎన్నికలకు ఇంకా రెండేళ్లు మాత్రమే ఉన్నందున అవినీతి రహిత ప్రభుత్వంగా ప్రజలు ఆదరించేలా నడుచుకోవాలని మంత్రులకు సూచించారు. బ్యూరోక్రాట్లు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్లపై విమానాల్లో ప్రయాణించడాన్ని, ఫైవ్ స్టార్‌హోటళ్ళలో సమావేశాలను నిర్వహించడాన్ని మానుకోవాలని మోడీ ప్రభుత్వం గతంలో ఆదేశించిన సంగతి తెలిసిందే.



పోచంపాడు పునరుజ్జీవ ప్రాజెక్టు పనులకు సీఎం కేసీఆర్ శ్రీకారం (ఫైల్)

కేసీఆర్ జలసంకల్పానికి వరుణుడు అండ!

కోటి ఎకరాల మహాయజ్ఞం చేస్తున్న కేసీఆర్ లక్ష్యానికి.. వరుణుడు కూడా సహకరిస్తున్నాడు. అనేక గ్రామాల్లో చెరువులు మత్తడి పోస్తుండగా, ప్రాజెక్టులు, డ్యాములు, ఇప్పటికే జలకళను సంతరించుకున్నాయి. కాస్త లేటైనా.. లేటెస్టుగా కురుస్తున్న వర్షాలతో జనం ఫిదా అవుతున్నారు. పొలం పనులతో రైతులు ఆనందపడుతున్నారు.

- పైరుకు ప్రాణం పోస్తున్న వర్షం... అన్నదాతల్లో హర్షం...
- ప్రతి చేనుకూ నీరందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక
- పొంగిపొర్లుతున్న చెరువులు... తాలిపేరు గేట్లు ఎత్తివేత
- కందకుర్తి త్రివేణిసంగమం వద్ద గోదావరి పరవళ్లు
- నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ప్రతిష్ఠాత్మక వ్యవసాయ నాయకత్వ అవార్డు.. పైరుకు ప్రాణం పోసేలా రాష్ట్రమంతా విస్తారంగా వర్షాలు.. రెండూ ఒకేసారి రావడంతో రాష్ట్రరైతాంగంలో హర్షం వ్యక్తం అవుతోంది. ఈ ఖరీఫ్‌కు సంబంధించి తొలిసారి చెరువులు, కుంటలు నిండేలా.. విస్తారంగా వానలు సీఎంకు అవార్డు ప్రకటించిన సందర్భంలోనే వస్తుండడంతో రైతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. గత ఏడాది కూడా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవగా.. మిషన్ కాకతీయ చెరువుల నిర్మాణం, సమర్థవంతంగా జల వినియోగం చేసి.. వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు ➩ 2వ పేజీలో...



తాళ్లచెరువు నిండి అలుగుమీద పారుతున్న వరద నీరు



చితక్కొట్టారు

- తొలివన్డేలో భారత్ ఘన విజయం
- 216 పరుగులకే శ్రీలంక ఆలౌట్
- సెంచరీతో కదంతొక్కిన ధావన్
- కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన కోహ్లి 12

అమ్ములపొదిలోకి అంబ్రెల్లా!



న్యూఢిల్లీ: దేశ రక్షణ ప్రథమ ప్రాధాన్యానిచ్చే కేంద్ర ప్రభుత్వం రాజధాని ఢిల్లీ భద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలకు సిద్ధమైంది. రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా ఇతర ప్రముఖులంతా ఢిల్లీలోనే నివాసముంటారు కాబట్టి రాజధాని భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఇటీవల కాలం లో ఉగ్రవాద సంస్థల బెదిరింపులు పెరిగిపోతున్న నేపథ్యంలో ... ఢిల్లీ భద్రతకు అత్యాధునిక టెక్నాలజీని వాడాలని ప్రభుత్వం యోచిస్తోంది.. అయితే 2005 నుంచి అమెరికా ఆదేశ రాజధాని వాషింగ్టన్ భద్రతకు వినియోగిస్తున్న అత్యాధునిక క్షిపణి యాంటీ మిస్సైల్ అంబ్రెల్లాను కొనుగోలు చేయాలని భారత ప్రభుత్వం యోచిసున్నట్లు సమాచారం.శత్రువు జాడను క్షణాల్లో కనిపెట్టి... నాశనం చేయగల అంబ్రెల్లా భారత అమ్ములపొదిలో ఉంటేభద్రతకు డోకా ఉండదని భావిస్తున్న ప్రభుత్వం ఈ దిశగా చర్చలు జరుపుతోంది. లష్కరీతోయిబా వంటి ఉగ్రవాద సంస్థల ఆగడాలు పెచ్చుమీరుతున్న తరుణంలో శత్రువులు ప్రయోగించే క్షిపణలు, ➩ 5వ పేజీలో...



ఉపాధి కల్పనలో పొలిటిక్స్ టాప్!

దేశంలో రాజకీయ రంగం అతిపెద్ద ఉపాధి కల్పనా వ్యవస్థగా అవతరించింది. భారతీయ రైల్వేలు, ఆఖరకు భారతీయ సైన్యాన్ని కూడా ఇది మించిపోయింది.ఇదే నేపథ్యంలోఎన్నికల వ్యవస్థ అత్యంత ఖరీదుగా మారిపోయింది. వేతనాలు చెల్లిస్తే తప్ప కార్యకర్తలు దొరకని పరిస్థితి నెలకొనడంతో పోటీపడాలంటే కోట్లు వ్యయం చేయక తప్పనిస్థితి నెలకొంది. ఇది పార్టీలకు భారంగా మారినా మరే పనిలోనూ నైపుణ్యంలేని యువతకు ఉపాధి కల్పనా పరంగా మాత్రం మెరుగైన ఫలితాల్నిస్తోంది.

- ప్రత్యక్షంగా, పరోక్షంగా 16 కోట్ల మందికి లబ్ది
- ఏటా కోట్లు వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీలు
- కార్యకర్తలకు నెలవారీ జీతాలు, బీమా సౌకర్యం
- పార్టీలకు భారమైనా తప్పనిసరిగా అమలు

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

దేశంలో రాజకీయ ఉపాధి కల్పనారంగం సంఘటిత వ్యవస్థగా రూపు దిద్దుకుంటోంది. ఇంతవరకు దేశంలో వ్యవసాయ రంగమే అత్యధిక సంఖ్యలో ఉపాధి కల్పించేది. ఇక ఉద్యోగాల విషయానికొస్తే భారతీయ రైల్వేలో 14లక్షల మందికి ప్రత్యక్షంగా కొలువు లభించింది. రక్షణ రంగంలో 13లక్షల మందికి ఉద్యోగాలున్నాయి. తపాలా శాఖలో 4.60లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఇకసాంకేతిక రంగానికి చెందిన టీసీఎస్‌లో 3లక్షల మంది ఉద్యోగాలు పొందారు. ఆ తర్వాత స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.22 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించింది. సాఫ్ట్‌వేర్ వ్యవస్థ ఇన్ఫోసిస్ 1.60 లక్షల మందికి ఉద్యోగాలిస్తే మరో సాఫ్ట్‌వేర్ సంస్థ ఐబీఎమ్ ఇండియా 1.50లక్షల మందికి, విప్రో 1.34లక్షల మందికి కొలువులిచ్చింది. చైనా తర్వాత భారత్‌లోనే పనిచేసే వయసు, శక్తిగల వ్యక్తుల సంఖ్య అధికం. ఈ దేశంలో 48.70కోట్ల మంది ఉపాధి లేదా ఉద్యోగం నిర్వర్తించగలిగే శారీరక, మానసిక సామర్థ్యం కలిగి ఉన్నారు. అయితే వీరిలో 94శాతం మంది ఇప్పటికీ అసంఘటిత రంగాల్లోనే ఉపాధి పొందు తున్నారు. ఇదిలా ఉంటే పెరుగుతున్న విద్యార్థికుల సంఖ్యకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల్ని పెంపొందించాలని దేశంలోని ఐదు ప్రధాన రంగాలు నిర్దేశించుకున్నాయి. 2020నాటికి 3కోట్ల మందికి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు కల్పించాలని నాసాకాం ప్రతిపాదించింది. టెలికం రంగంలో ➩ 5వ పేజీలో...

సిగరెట్ల కంటైనర్ దోపిడీ



యాదాద్రి, కెఎన్ఎన్: యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దు గ్రామమైన కైతాపురం వద్ద ఆదివారం భారీ దోపిడీ జరిగింది. దొంగల ముఠా ఓ లారీని అటకాయించి అందులోని రూ. 4 కోట్ల విలువైన సిగరెట్లను దొంగిలించింది. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నుంచి బయలుదేరిన కంటైనర్ నగర శివారులో పెద్దఅంబర్‌పేట చేరుకోగానే రెండు సుమోల్లో వచ్చిన సుమారు 20 మంది దుండగులు లారీని ఎక్కి డ్రైవర్‌ను చితకబాదుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం శివారులోకి తీసుకువచ్చారు. అక్కడ డ్రైవర్‌ను ఒక సుమోలో పక్కనే ఉన్న గుట్టల్లోకి తీసుకుపోయి వదిలేశారు. అనంతరం దుండగులు ఆ లారీలోని సిగరెట్లను ముందుగానే తమ వెంట తెచ్చుకున్న మరో కంటైనర్‌లో లోడు చేసుకొని పరారయ్యారు. డ్రైవర్ చౌటుప్పల్ చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. దుండగుల కోసం గాలిస్తున్నారు.



ఫేస్‌బుక్ కాపాడింది

న్యూయార్క్: ఈతకొలనులో చిక్కుకుపోయి బయటకురాలేకపోయిన న్యూయార్క్‌కు చెందిన 61 ఏళ్ల బామ్మను 'ఫేస్‌బుక్' కాపాడింది. ఈనెల 11న న్యూయార్క్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. లెస్సీకాన్ రోజూ మాదిరిగానే తన పెరట్లోని ఈతకొలనులో దిగింది. అయితే బయటకు వచ్చేటప్పుడు కొలను నుంచి పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన నిచ్చెన విరిగిపోయింది. అధికబరువు, వయోభారం, గతంలో బ్రెస్ట్ కేన్సర్ నుంచి ➩ 5వ పేజీలో...



నవ్వుతూ... కన్నుమూత


న్యూయార్క్: ఓ అమెరికా స్కూల్ టీచర్ పగలబడి నవ్వుతూ ఇంటిపై నుంచి కింద పడి చని పోయింది. ఈ ఘటన మెక్సికోలో జరిగింది. ఆమె పేరు షరాన్ రెగోలి సిఫర్నొ. వయసు యాభై ఏళ్లు. పెన్సిల్వేనియాలోని హోస్టన్ మిడిల్ స్కూల్‌లో టీచర్. వెకేషన్ కోసం మెక్సికో వెళ్లిన సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. తన స్నేహితురాలి ఇంటిపైన రెయిలింగ్ మీద కూర్చొని మాట్లాడుతుండగా.. ఇంతలో ఎవరో వేసిన జోక్‌కు ఆమె పగలబడి ➩ 5వ పేజీలో...

ఔరా..!



సైనికులకు ఏసీ జాకెట్లు

న్యూఢిల్లీ: ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గంటల తరబడి విధులు నిర్వహించే స్పెషల్ ఫోర్స్ జవాన్లకు కేంద్ర ప్రభుత్వం ఏసీ జాకెట్లు ఇవ్వనుంది. ఇప్పటికే ట్రయల్స్ నడుస్తున్నాయని మాజీ రక్షణశాఖ మంత్రి మనోహర్ పారికర్ వెల్లడించారు. అయితే ఈజాకెట్స్‌ను ఏ మెటీరియల్ తో తయారు చేస్తారు? ఎలాంటి టెక్నాలజీ వాడుతారన్నది ➩ 5వ పేజీలో...



లడఖ్‌లో ఇలా కొట్టుకున్నారు!

న్యూఢిల్లీ: లడఖ్‌లో భారత్-చైనా సైన్యాల మధ్య జరిగిన రాళ్లదాడికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇరు దేశాలకు చెందిన భద్రతాసిబ్బంది రాళ్లతో దాడి చేసుకున్నట్లు ఈ వీడియోలో కనిపి స్తోంది. దీనిని రక్షణశాఖ రిపోర్టర్లు ట్విట్టర్ లో పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. దాదాపు రెండు గంటల పాటు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరిపై ఒకరు పంచ్‌లతో, కిక్కింగ్స్‌తో రెచ్చిపోయారు. అనంతరం చివరగా రాళ్లదాడికి దిగారు. ఓ సైనికుడిని మరో సైనికుడు కాలి తో కొట్టడంతో ఆయన కిందపడి పోయా డు. అతనికి గాయాలైనట్లు కనిపించింది. అయితే ఆ ఇద్దరు సైనికులు ఏదేశానికి చెందినవాళ్లో స్పష్టంగా తెలియరాలేదు. వీడియోలో కుడివైపున భారత బలగాలు, ఎడమవైపున చైనీస్ పీఎల్‌ఏ సైన్యం ఉన్నట్లు స్పష్టమైంది. ఆగస్టు 15న ఈ ఘటన చోటుచేసుకుంది. ప్యాంగ్యాంగ్ సరస్సు సమీపానికి దగ్గరల్లో ఉన్న లడఖ్‌లో చొరబడేందుకు చైనా సైన్యం రెండు సార్లు ప్రయత్నించిన ➩ 7వ పేజీలో...



ఆంధ్రప్రభ సారస్వత వేదిక

సాహితీగవాక్షం

జీవిత మర్మాలెరిగిన కవి

కుంచెను హృదయంలో ముంచి చిత్రాన్ని గీస్తే ఎలా ఉంటుంది? కలాన్ని లోలోపలి మనసు పొరలకు తాకిస్తూ పదచిత్రాలను చిత్రిస్తే ఎలా ఉంటాయి? అంటే డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి కవితల్లా ఉంటాయి. ఒక తాత్వికతతో కూడిన ఆర్ద్రత, అంతర్లోక చలనాలతో ఆయన కవిత్వం కవిగా ఆయన్ను చిరంజీవి చేస్తుంది. తీసుకున్న వస్తువేదైనా దానికి కవిత్వ భాషను అద్ది ఆకట్టుకునే విధంగా రాయడం ఆయనలో కనిపిస్తుంది.

ఒక పురాతన కట్టడంలా/ అయిందస్థుల దేహపంజరం/ చీకటిగాలి/ చితి మంత్రోచ్చాటన/నాముందు/స్పష్టాస్పష్ట చారికల పాదముద్రలు/ఎవరివో చిత్ ప్రతిబింబాలు/అంత్యక్రియలు నోచుకోని/అనాథ ప్రేత శవాలు/ ప్రతి క్షణం/ ఊపిరాడని ఉద్విగ్నస్థితి/స్వరూప విభ్రంశం/జననంలోంచి/మృత్యువులోకి/ పునరపి జననం/పునరపి మరణం/అవిరామలోలకం/నిద్ర నుంచి/ మెలకువ లోకి/మరలా సమాధి/మనో శూన్యస్థితి/నిత్యానందమైన చిదాత్మతో/ నన్ను నేను తెలుసుకుంటూ/ బ్రతకటం నేర్చుకుంటున్నాను/భూమిని కబళించిన జలరాశి/ ఆ నీటిపైనని వెలుగు/ శూన్యగగన ఆకాశం/స్వప్నంలాంటిగాలి/ ఒకతప్త క్షణంలో/ ఆనంద ఘనుడుగా ఆ విస్మృతమవుతాను!'అంటూ మానవజీవితం యొక్క చావు పుట్టుకల మర్మాలు తెలిపిన ఒక యోగిలా మనకీ కవితలో డా॥ధేనువకొండ కనిపిస్తారు. నిరంతరం అధ్యయనం, లోకపరిశీలనతో ఆలోచనా ప్రపంచాన్ని అత్యంత విశాలం చేసుకుంటూ గొప్ప కవిత్వాన్ని సృష్టించారు. రెండున్నర దశాబ్దాల కాలంలో ఆయన ఆశల సముద్రం, అమ్మ ఒడి/వల్మీకం/ఐలాండ్ విల్లా (కథాసంపుటి) ఐలాండ్ విల్లా, (ఆడియో కథల సంపుటి) మోహతిమిరం(కథాసంపుటి), అశోవోంకా సాగర్ (హిందీ) 'Some Silent Melodies'వంటి పుస్తకాలను వెలువరించారు. ఆయన వెలువరించిన 'చింతయామి' కవితా సంపుటి ఆయన్ను కవిగా ఎన్నో మెట్లు పైకి ఎక్కించింది. కవిలోని కవిత్వగాఢత ఎంతో ఈ 'చింతయామి' నిరూపించింది. విశ్వపతి/విశ్వ కల్పక/విశ్వాత్మక, విశ్వసాక్షి, విశ్వంభర ఏదీ! ఒక్కసారి కళ్లు తెరు/నీ విస్ఫులింగచ్ఛటావుళుల/వెలుతురు వెలుగు/మా మీద సోకనీ!! అంటారు 'చింతయామి' పేరుతో రాసిన కవితలో. మానవ జీవిత రహస్యాలెన్ని తెలిస్తే ఇలాంటి పరిఎక్వత వస్తోందో కదా! అనిపించకమానదు. అలాంటి పరిపక్వత సాధించిన సాహిత్యకారుడిగా ధేనువకొండ శ్రీరామమూర్తి మనకు కనిపిస్తారు.

ధేనువకొండ వృత్తిరీత్యా ఆయుర్వేద వైద్యులు. ఇక సాహిత్యం ఆయనలో ఒకభాగం. ధేనువకొండ ప్రకాశం జిల్లా అద్దంకి మండలంలోని ధేనువకొండ గ్రామంలో 1947సంవత్సరంలో జన్మించారు. సంగీత, సాహిత్య సంప్రదాయాలు గల కుటుంబం వారిది రామసుబ్బారావు, ఆదిలక్ష్మమ్మ వారి తల్లిదండ్రులు. ఒంగోలు సి.ఎస్.ఆర్.శర్మ కాలేజీలో పి.యు.సి చదివారు. తదనంతరం హైదరాబాద్ ప్రభుత్వం ఆయుర్వేద కళాశాలలో బి.ఎ.ఎమ్.ఎస్ పూర్తిచేశారు. భారతీయ వైద్యశాఖలో మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి 2002లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. హైదరాబాద్‌లో సిద్ధేశ్వరి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదం (శ్రియం) ఏర్పాటు చేసి ఆయుర్వేద వైద్య విధాన విస్తృతికి కృషి చేస్తున్నారు.


ధేనువకొండ సాహిత్యపరంగా వివిధ ప్రక్రియలు చేపట్టి ఒక పరిణతి చెందిన సాహిత్యకారుడిగా నిరూపించుకున్నారు. కవిత, కథ, వ్యాసం, నవల ఇలా ఏది రాసినా తనదైన ఒక ముద్ర ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఆయన రాసిన తొలి నవల 'స్నిగ్ధ ఛాయ' ఆయనకు ఎంతో గుర్తింపును తెచ్చింది. ఈ నవలకు ప్రతి సంవత్సరం మొదటి నవలకు అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ వారు ఇచ్చే అవార్డ్‌కు ఎంపికై 10000 రూపాయల బహుమతిని అందుకుంది. ఈ నవలలో మానవజీవితంలోని అనేక కోణాలను ఆవిష్కరించారు. ఇక ఆయన రాసిన 'ఐలాండ్ విల్లా' కథలలో ఒంగోలు ప్రాంత జన జీవితాలను వాస్తవి కతా కోణంలో ఆవిష్కరించారు. 'అమ్మ ఒడి' పేరుతో రాసిన దీర్ఘకవిత కూడా ఆయన్ను ప్రతిభావంతుడైన కవిగా నిరూపించింది. ఈ 'అమ్మ ఒడి' ఒక పల్లెకు ప్రతీక: అది ప్రకాశం జిల్లాలోనిదే కానక్కరలేదు. నల్లగొండ జిల్లాలోని రాజంపేట కావచ్చు. గతాన్ని విశ్వజనీనం చేయడంలో ఒడుపు ఉన్నకవి ధేనువకొండ శ్రీరామమూర్తి అంటారు డా॥ఎన్.గోపి అమ్మ ఒడి దీర్ఘ కవిత గురించి. డా॥నాగభైరవ కోటేశ్వరరావు, డా॥ఎన్.గోపి, అంపశయ్య నవీన్, సజ్జా వెంకటేశ్వర్లు, ఆశాకిరణ్, ఎం.నారాయణశర్మ. ఎ.కె. ప్రభాకర్, పెన్నా శివరామకృష్ణ వంటి ఎందరో ప్రముఖుల ప్రశంసలకు పాత్రమైంది ధేనువకొండ సాహిత్యం.

దిష్టిబొమ్మల దహనక్రియలు/అడ్డంగా రోడ్ల మీద అంత్యక్రియలు/ఈ రోడ్లన్నీ/ నరకద్వారాలైనాయి/స్వయం నియంత్రిత/మార్మిక తంత్రంలో ప్రతి పౌరుడు/హాయిగా ఉండేదెన్నడు అని ప్రశ్నిస్తారొక కవితలో. వస్తువు సామాన్యమైనదైనా అసామన్యంగా అక్షరఘోష వినిపిస్తారు. ఏ వస్తువును తీసుకున్నా దాన్ని కవిత్వంగా మార్చగల శక్తి కొందరికే ఉంటుంది. అటువంటి శక్తి ధేనువకొండలో నిండుగా ఉందని ఆయన కవిత్వం చదివితే తెలుసుకోగలం.

ఇప్పటిదాకా ఈదారంట/నడిచిన దేహం/పెదవి పారవశ్యంతో హర్ష శోక సుఖ దుఃఖాల/నృత్యగాన గాత్రాలతో/చిటికెల వాద్యాలతో/అనుభవ మృత్యువు/ అంతిమ చరణం ఆలపిస్తున్నది/ఏదో ఛాయా శరీరం కదిలింది/స్వప్న దేహం నడుస్తున్నట్లుగా/అధివాస్తవిక/పద్యపాదంలా/స్వప్నాస్వప్న/రూప విభ్రంశం/నపరః నజీవః అంటూ ఒక గొప్ప తాత్విక ప్రపంచాన్ని ఆవిష్కరించిన డా॥ధేనువకొండ శ్రీరామమూర్తి సాహిత్యలోకపు ఎల్లలు దాటి, దేహచ్ఛాయలు వీడి, అన్నింటిని ఇక్కడే వదలి గురువారం (17వతేది) ఉదయం శాశ్వతంగా వెళ్లిపోయారు.

(17వ తేదీ ఉదయం కన్నుమూసిన ధేనువకొండ శ్రీరామమూర్తికి నివాళిగా)

- నియోగి
9553097319



ధేనువకొండ శ్రీరామమూర్తి

నగదు



నెలరోజుల రెక్కల కష్టం
నెల తర్వాత చేతిల పడంగనే
లెక్కించిన నోట్లు పచ్చని అనుభూతి
అది స్వేదం చిలికిన కర స్పర్శ

సాలరీ అంతా ఆన్‌లైన్
అకౌంట్ కు బదిలీ అయినంక
కనిపించేవి అంకెల లంకెలే తప్ప
ముట్టుకొని మురిసిందీ లేదు
అంతా కనిగట్టు లెక్క

విపణిల వస్తువులు ఎంచుకొని
పర్సులోంచి పచ్చనోట్లు అందిస్తే
కండ్లతోనే కరచాలన ఆనందం

ఎటిఎం కార్డ్ స్వైప్ చేస్తే
అనాసక్తంగానే రూకల్ డెబిట్
మనీ క్రెడిట్ అయినా వెలగని ముఖం

ఇచ్చిపుచ్చుకోవడమే
పచ్చపచ్చని వ్యాపకం
నగదు ఒక పుప్పొడి స్పర్శ
ప్లాస్టిక్ కార్డు కన్నా కడక్ నోటు
వయ్యారమే వేరబ్బా!

- అన్నవరం దేవేందర్
9440763479

కవిత్వం ఎలా పుడుతుంది?

కవులు ఫలానా వస్తువుపైనే కవిత్వం రాయాలని ఎవరు కచ్చితంగా చెప్పగలరు? ఇక కవితా నిర్మాణ పద్ధతంటారా? ఏ కవి అయినా తనకిష్టమైన అనువైన కవితా నిర్మాణపద్ధతిని చేపట్టి కవిత్వం రాయవచ్చు. కొందరు పెద్ద కవులు తమ కూటాల్లో ఉన్న యువకవులను ప్రోత్సహించడానికో, స్వలాభానికో, స్వార్థానికో...వారిని పొగిడి...వారి కవితా సంపుటాలకు ముందు మాటలు రాస్తుంటారు. అంతమాత్రాన కాపీ కవుల, కుకవుల, అనుకరణ కవుల కవిత్వాన్ని గొప్ప కవిత్వమని భ్రమపడకండి. అలానే రాస్తేనే అది మంచి కవిత్వమని పొరపడకండి. ఏది మంచి కవిత్వమో కాదో కాలమే నిర్ణయిస్తుంది. కవిత్వమంటే తెలియని న్యాయనిర్ణేతలు అస్మదీయులకు వారి కవితా సంపుటాలకు అవార్డులు ఇచ్చినంత మాత్రాన అవి గొప్ప కవితా సంపుటాలు కావని గుర్తించండి.

కవిత్వం ఎలా పుడుతుంది? కవి హృదయంలో ఎలాంటి రసాయనిక చర్య (రసచర్య) జరుగుతుంది? వస్తువుకు కవి ఎలాంటి శిల్పాన్ని తొడిగిస్తాడు? కవితా నిర్మాణం జరిగే సమయంలో కవి ఎలాంటి మానసిక సంఘర్షణకు లోనవుతాడు? వస్తురూపపరమైన ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటాడు? వస్తువు ఎంపిక పట్ల కవులు ఎలా జాగరూకులై ఉండాలి మొదలైన విషయాలన్నీ కవిత్వం డిక్షన్‌లో తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. అసలు కవిత్వం ఎప్పుడు ఎలా పుడుతుందో కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. శ్రీశ్రీ మహాప్రస్థానం రాస్తాడని గాని, కె.శివారెడ్డి మోహనా మోహనా రాస్తాడని గాని, ఎన్.గోపి కాలాన్ని నిదురపోనివ్వను అన్న కవితా సంపుటి వెలువరిస్తాడని గాని... వాటికి కేంద్ర సాహిత్య అకాడమీల అవార్డులు వస్తాయని గాని అనుకొని ఉండరు. ఇక సి.నా.రే. విశ్వంభర కవితా సంపుటికి జ్ఞానపీఠ అవార్డు వస్తుందని ఆయన ఊహించి ఉండరు. కవుల జీవితాల్లో ఊహించని సంఘటనలే జరుగుతాయి. కవిత్వం కూడా ఎవరూ ఊహించని మెస్మరిజమన్నది ఒక్క తిలక్‌కే కాదు కవులందరూ తెలుసుకోవాలి. అందుకే యువకవులు తెలుసు కోవాల్సిందేమిటంటే ... వచ్చీ రాని కవిత్వాన్ని రాస్తూ పోవడమే...ఒకటి మాత్రం నిజం... కవిత్వం పుట్టే ముందు ఒక భావోద్వేగం లోప లికి ప్రవేశిస్తుంది. గుండెకు గుచ్చుకుంటున్నట్లు తిరుగుతూ ఉండిపోతుంది. వదలదు. ఏ పని చేస్తున్నా లోపల రసాయనిక ప్రక్రియ జరుగుతూ ఉంటుంది. ఎప్పుడో ఒక పదంతో ...ఒక ఘటనతో లింకప్ అయినప్పుడు మనసు కాంతివంతం అవుతుంది. వెంటనే రాయకపోతే చాలా కోల్పోతానని అనిపిస్తుంది. రాయకుండా ఉండడం అసాధ్యమవుతుందని కవిత్వం పుట్టుకను హెచ్చార్కే చక్కగా వివరించాడు. అంటే కవిత్వం రాసే ముందు కవులు ఒక ఉద్విగ్నతకో, ఏదో ఒక ఫీల్‌కో, లేదా స్పందనకో...మరే అలజడికో, భావో ద్వేగానికో గురికావడం సహజమే. అయితే కవితను నిర్మించే సందర్భంలోనే యువకవులకు అనేక సందేహాలు వస్తుంటాయి. అసలు అది కవిత అవునో కాదో అంటూ చాలా మంది తాము రాసిన కవిత్వం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు. ముఖ్యంగా వారి అనుమానాలివి.

1. వస్తువు సరైనదేనా...ఈ విషయం పట్ల కవిత రాయవచ్చునో లేదో?
2. కవితా నిర్మాణం సరైనదేనా? ఏ కవితా నిర్మాణ పద్ధతి సరైనదో?
3. కవితలో వాక్యనిర్మాణం సంక్లిష్టంగా ఉందా? అస్పష్టత అంటే ఏమిటి?
4. కవిత మరీ పొడుగ్గా ఉందా? పొట్టిగా ఉందా?
5. పొడుగైన కవితలు రాస్తే వ్యాసాలను కుంటారా?
6. ఎవడో పెద్ద కవి ఏ కుర్ర కవినో మెచ్చుకుంటే వాడిలాగే మనం కవిత రాయాలా?
7. కవితలో ఏవో ప్రతీకలు, భావచిత్రాలు, ఇమేజరీ ఉండాలట...అవి నా కవితలో ఉన్నాయో లేవో...
8. కవిత్వంలోసిమిలీస్ అని, మెటాఫర్లని, సింబల్స్ అని, ఇమేజెస్ అని, డిక్షన్ అని అంటున్నారు. అవన్నీ తెలుసుకునే కవితలు రాయాలా?
9. కవితా నిర్మాణాల్లో దృశ్యాలను కవిత్వం చేయాలని, పర్సోనిఫికేషన్ అని, సబ్లాటన్ థియరీ అని...ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఏవేవో చెబుతున్నారు. అవి మాకు తెలియవే...
10. మేము రాసిన కవితా సంపుటాలకు ముం దు మాటలు పెద్ద కవులతో రాయించి తీరాలా..? ఇలాంటి అనుమానాలకు చాలా మంది యువకవులు వ్యక్తం చేస్తుంటారు. కొందరు నాతో వ్యక్తం చేశారు కూడా. కాని కవిత్వం రాయడానికి ఇవన్నీ అవరోధాలు కావని కొత్తగా కవిత్వం రాసేవారు తెలుసుకోవాలి. **'అపారేకావ్య సంసారే కవిరేకః ప్రజాపతిః'** అనే శ్లోకంలో కవి తన ఇచ్ఛానుసారం సృష్టించడమే కాదు. ప్రజాపతి సృష్టించిన జగత్తు పోకడలను మార్చగలడన్నారు లాక్షణికులు. పోతన, షేక్స్‌స్పియర్ లాంటి గొప్ప కవులు గ్లామర్‌ను గురించి పట్టించుకుని కావ్యా లు రాయలేదు. నేటి ఆధునిక కవులు కూడా మొదట్లో ఇంగ్లీషు కవుల కవితలు చదివి కవిత్వం రాశారని యువ కవులు గుర్తించుకోవాలి.



కవిత్వం-డిక్షన్-4

వస్తువు ఏది ఉండాలన్నది కవి ఇష్టం. ఇప్పుడు ప్రపంచీకరణ నేపథ్యంలో సమాజంలో సంస్కృతి విధ్వంసమే కాదు మానవ విలువలకు అర్థాలే మారిపోయాయి. విప్లవం, మార్పు, అస్తిత్వం, సిద్ధాంతాలు, సామాజిక స్పృహ, ప్రేమ, స్నేహం, జాలి, కరుణ, బంధాలు, అనుబంధాలు, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇలా ఏ వస్తువు తీసు కున్నా మునుపటిలా లేవు. ఇవాళ అన్నీ మార్కెట్ వస్తువులయ్యాయి. కంజ్యూమరిజం రాజ్యమేలుతోంది. నోస్టాలజి గురించి మాట్లాడటం రాయడం కూడా కొందరికి నచ్చదు. విలువల గురించి బాధపడే వారిని లౌక్యం తెలియని పిచ్చి వాడనుకుంటున్నారు. డబ్బు ఎలా సంపాదించాడు. ఎన్ని అకృత్యాలు చేసి అధికారంలో కొచ్చాడన్నది కాదు...ఎంత సంపాదించాడో వాడి వల్ల మనకేంటి ఉపయోగం. అన్న దాన్ని బట్టే మనుషులను గౌరవిస్తుందీ సమాజం. మారుతున్న సమాజంతో పాటు మనుషులు మారా లా? వద్దా? అన్న విషయం కూడా తేల్చుకోలేకపోతు న్నాడు నూతన్‌ప్రసాద్. ఓ సినిమాలో అన్నట్లు దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉంది. కాదు.. కాదు..సమాజం ప్రపంచీకరణ ప్రమాదంలో పడింది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు గతంలో కన్నా ఇప్పుడు ఎక్కువ ఆత్మసంఘర్షణకు లోనవుతున్నారు. నిరుద్యోగులు, చిరుద్యోగులు, రైతులు, కార్మికులు బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాజ్యహింసను ప్రశ్నించాల్సిన మీడియా అందంగా వాటికి ప్రచారం కల్పిస్తోంది. ఒకప్పుడు నాయకుడు నీతిమంతులు ఆద ర్శంగా ఉండేవారు. నేడు అవినీతిపరులు, అక్రమ సంపాదనాపరులే నాయకులై భావిపౌరులకు ఆదర్శమవుతున్నారు. కోట్లు, కొల్లగొట్టడమే నేటి నాయకుల, అధికారుల, మేధావుల ఆదర్శమవుతోంది. మతం కొత్తరూపంలో దోపిడీదారులకు ఉపయోగపడుతోంది. భక్తి, ఆధ్యాత్మికత లాభసాటి వ్యాపారమైపోయింది. సినిమాలు విషసంస్కృతిని ప్రజల మెదళ్లలోకి ఇంజెక్టుచేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సున్నిత మనస్కులైన కవులు మాత్రమే అనేక విషయాలపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఇవాళ కవులు వ్యక్తిగతమైన బాధలు కవిత్వీకరించినా...వారి బాధలకు మూలాలు అస్తవ్యస్తమైన వ్యవస్థలో ఉన్నాయన్న సంగతి మరచిపోరాదు. అందుకే కవులు ఏ వస్తువు పైన అయినా కవిత్వం రాయవచ్చు. ఎందు కంటే ఎక్స్‌ట్రీమిస్టులు కూడా ఎస్కిపిస్టులుగా మారిపో యిన సంధికాలమిది. అభ్యుదయ రచనలు విప్లవ రచనలు చేసిన కవులు రచయితలు పదవులకు అమ్ముడుబోయిన విలువల రాహిత్య సమాజంలో మనమున్నాం. కవులు ఫలానా వస్తువుపైనే కవిత్వం రాయాలని ఎవరు కచ్చితంగా చెప్పగలరు? ఇక కవితా నిర్మాణ పద్ధతంటారా? ఏ కవి అయినా తనకిష్టమైన అనువైన కవితా నిర్మాణపద్ధతిని చేపట్టి కవిత్వం రాయవచ్చు. కొందరు పెద్ద కవులు తమ కూటాల్లో ఉన్న యువకవులను ప్రోత్సహించడానికో, స్వలాభానికో, స్వార్థానికో... వారిని పొగిడి...వారి కవితా సంపుటాలకు ముందు మాటలు రాస్తుంటారు. అంత మాత్రాన కాపీ కవుల, కుకవుల, అనుకరణ కవుల కవిత్వాన్ని గొప్ప కవిత్వమని భ్రమపడకండి. అలానే రాస్తేనే అది మంచి కవిత్వమని పొరపడకండి. ఏది మంచి కవిత్వ మో కాదో కాలమే నిర్ణయిస్తుంది. కవిత్వమంటే తెలియని న్యాయనిర్ణేతలు అస్మదీయులకు వారి కవితా సంపుటాలకు అవార్డులు ఇచ్చినంత మాత్రాన అవి గొప్ప కవితా సంపుటాలు కావని గుర్తించండి. అసమ ర్థులు అందలాలెక్కి అవార్డు కమిటీలకు న్యాయనిర్ణేతల యినంత మాత్రాన మంచి కవిత్వాన్ని గుర్తిస్తారనుకోకండి. చలం అన్నట్లు కవిత్వాన్ని తూచే తూనిక రాళ్లు ఇప్పుడు ఎవరిదగ్గరా లేవని గుర్తించండి. ప్రభుత్వాలు కవితా సంపుటాలకు ఇచ్చే అవార్డులు కవిత్వం స్థాయిని నిర్ణయించలేవని ప్రతి యువకవి తెలుసుకోవాలి. అసలు అవార్డుల కోసం కవిత్వం రాయకూడదు. కవిత్వం చదివే సహృదయులు ఇచ్చే అవార్డుల కన్నా ప్రజల సొమ్ము మెక్కి మదమెక్కిన అకడమిక్ అహంకారులు, మానవరూపంలో ఉన్న దానవులైన అన్యాయపు మేధావుల మెదళ్లకు కవిత్వం తెలుసని అనుకో వడం కన్నా పెద్ద మూర్ఖత్వం మరొకటి ఉండదు.

(కొత్తకలాల కోసం-వచన కవితా నిర్మాణపద్ధతులు)

- బిక్కి కృష్ణ
8374439053


అంతే మరి!

ఒక్కోసారి అంతే మరి!
ఆకాశానికైనా అవకాశం చిక్కదు.
చుక్క చినుకైనేల చెక్కిలి తాకేందుకు.
పెక్కు ఋతువులుగా వేచియుంటుంది.
కళ్లలో చుక్కలు నింపుకొని.
దిక్కుల్లో ఆశలు ఒంపుకొని.

- డా॥ డి.వి.జి.శంకరరావు



విశృంఖల మృగం



ఉప్పొంగే విషపు
కంటి జ్వాలలతో
మానవత్వాన్ని వేటాడుతూ
ప్రవహించే పైశాచిక
కోరికల లావాలోంచి
పద్ధతైన పెంపకాల హద్దులు దాటి
వాడొక
స్వయంభువుగా ఉద్భవిస్తాడు
జూలు విదిల్చిన కార్చిచ్చై
హాలాహలం నింపే
సామాజిక మాధ్యమాల
ఆజ్యం తోడై
పచ్చని 'ఆడ' శరీరాల్ని కాల్చి
బూడిద కుప్పలతో రుధిర దాహం
తీర్చుకుంటాడు
మగతనపు అహంకారాన్ని
పరాక్రమంగా
భావిస్తున్న వాడికి తెలియదు
శివాలెత్తిన కన్నీటి హోమంలో
దహించుకుపోయిన విలువలతో
సమాజం దృష్టిలో వాడెప్పుడో
ఛీత్కారపు శిక్ష విధించబడిన
కుసంస్కార నపుంసకుడయ్యాడని!

(నిత్యం మహిళలపై జరిగే అరాచకాలను ఖండిస్తూ)

- డేగల అనితాసూరి
9247500819

రచనలకు ఆహ్వానం

సాహితీగవాక్షం పేజీకి సమకాలీన సాహిత్యంపై మీ అభిప్రాయాలను,రచనలను ఆహ్వానిస్తున్నాం. మీ రచనలు sahithigavaksham@ gmail.com పంపగలరు.
చిరునామా: ఎడిటర్, ఆంధ్రప్రభ, సాహితీ గవాక్షం పేజీ, రోడ్ నెం. 9, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, హైదరాబాద్ - 500033

సాహిత్య వార్తలు

చిన్న కథలకు ఆహ్వానం

సోమేపల్లి జాతీయస్థాయి పురస్కారాల కొరకు చిన్నకథల పోటీ నిర్వహిస్తున్నాము. కథలు రాత ప్రతిలో రెండు పేజీలు మించరాదు. ఒకరు ఎన్ని కథలైనా పంపవచ్చు. రచయిత పేరు హామీపత్రంపై మాత్రమే పేర్కొనాలి. ఎంపిక కాబడిన కథలకు అత్యుత్తమ కథకు 2500/-రూ.లు , ఉత్తమ కథకు 1500/-రూ.లు, మంచి కథకు 1000/-రూ.లు ప్రత్యేక బహుమతులుగా ఇద్దరికి 500రూ.చొప్పున పురస్కారాలకు గాను అందించబడతాయి. చివర తేదీ సెప్టెంబర్ 30. చిరునామా: రమ్యభారతి, పి.బి.నెం.5, 11-57/1-32, జె.ఆర్.కాంప్లెక్స్, రెండవ అంతస్తు, రజక వీధి, విజయవాడ-520001. సెల్ నెం. 9247475975

సోమేపల్లి సుబ్బయ్య, చలపాక ప్రకాష్

రంజని సాహితీ సమితి కథానిక, పద్యకవితల పోటీ-2017

నేటి నిజం సౌజన్యంతో రంజని-నందివాడ భీమారావు కథానికల పోటీ-2017ని, ఎ. సత్యవర్ధన సౌజన్యంతో రంజని-విశ్వనాథ పద్యకవితల పోటీ-2017 ని నిర్వహిస్తున్నది. కథానికలు తెలుగువారి జీవితం, సంప్రదాయాల ఆధారంగా చేతిరాతలో పది పేజీలు మించని విధంగా పంపాలి. కథానికలకు మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులు వరసగా 4వేలు, 3వేలు, 2వేలు, వెయ్యి రూపాయలు ఇవ్వబడతాయి. పద్యకవితలు ఏ ఛందస్సులోనైనా ఒక అంశం మీదే 13 పద్యాలకు తక్కువగాకుండా ఉండాలి. సామాజికత తప్పనిసరి. ఒకరు ఎన్ని శీర్షికలనైనా పంపవచ్చు. పద్య కవితలకు మొదటి, రెండవ, మూడు ప్రత్యేక బహుమతులుగా రెండువేలు, 1500రూ.లు ఐదు వందలు (3 500) ఇవ్వబడతాయి. రచనలు చేరవలసిన చివర తేదీ ఆగస్టు-30. రచనలు పంపవలసిన చిరునామా- ప్రధాన కార్యదర్శి, రంజని, తెలుగు సాహితి సమితి, ఏ.జీ.ఆఫీసు, హైదరాబాద్-500004.

నందిరాజు పద్మలత జయరామ్ అధ్యక్షులు-9492921383

-మట్టిగుంట వెంకటరమణ ప్రధాన కార్యదర్శి-8374822255

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ - ఖమ్మం జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు అనుసరించి)
(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం.జి1/4992/2016 తేది: 19.08.2017
ఆర్‌డిఓ/ఎల్ఎఓ కెఎంఎం ఫైల్ నెం. సి1/4451/2017 తేది : 19.08.2017
గెజిట్ నెం. తేది: .08.2017

తెలంగాణా ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, ఖమ్మం గారు దిగువ నిర్దిష్టపరచిన ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలములోని యడవల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ.04.38 1/4 గుం. ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ స్టేజి-II క్రింద కాలువ నిర్మాణము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందున భావించడమైనది.

కావున ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలములోని యడవల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ.04.38 1/4 గు. గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము : యడవల్లి మండలం : ముదిగొండ జిల్లా : ఖమ్మం

వ సం.	సర్వే నెం.	టైటిల్ రకం	భూమి రకం	భూ సేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు, అనుభవదారు, ఆసక్తిదారు / తండ్రి పేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశంపై ఉన్న చెట్లు / కట్టడము / ఇతరములు
1	533ఈ	పట్టా	మెట్ట	0.07	బరిగెల వీరమ్మ భర్త వెంకయ్య (ప & అ)	ఉత్తరం: వట్టికూటి రాములమ్మ భర్త రామనాథం దక్షిణం: బరిగేల వీరమ్మ భర్త వెంకయ్య తూర్పు: డొంక పడమర: బరిగేల వీరమ్మ భర్త వెంకయ్య	లేవు
2	537/అ 1/1	పట్టా	మెట్ట	0.08 1/2	యామిని అరుణ భర్త ఉపేందర్ (ప & అ)	ఉత్తరం: యామిని అరుణ భర్త ఉపేందర్ దక్షిణం: మొర్తల సైదిరెడ్డి తండ్రి హన్మిరెడ్డి తూర్పు: యామిని అరుణ భర్త ఉపేందర్ పడమర: డొంక	వేపచెట్లు-4
3	537/అ 1/2	పట్టా	మెట్ట	0.16	మొర్తాల సైదిరెడ్డి తండ్రి హనిమిరెడ్డి (ప & అ)	ఉత్తరం: యామిని అరుణ భర్త ఉపేందర్ దక్షిణం: నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ తూర్పు: మొర్తల సైదిరెడ్డి తండ్రి హన్మిరెడ్డి పడమర: మొర్తల సైదిరెడ్డి తండ్రి హన్మిరెడ్డి	లేవు
4	538	పట్టా	మెట్ట	0.13	నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ (ప & అ)	ఉత్తరం: మొర్తల సైదిరెడ్డి తండ్రి హన్మిరెడ్డి దక్షిణం: మల్లిడి మధుసూదనరావు తండ్రి అప్పయ్య తూర్పు: నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ పడమర: నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ	వేపచెట్లు-15 టేకుచెట్లు-15 ఫెన్సింగ్-16 స్టోన్స్ డ్రిప్ పైప్స్-(80" & 2.2")
5	538/ ఆ1	పట్టా	మెట్ట	0.26	మల్లిడిమధు సూదన రావు తండ్రి అప్పయ్య (ప & అ)	ఉత్తరం: నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ దక్షిణం: నువ్వుల శ్రీనివాసరావు తండ్రి నారాయణ తూర్పు: మల్లిడి మధు సూదనరావు తండ్రి అప్పయ్య పడమర: మల్లిడి మధు సూదనరావు తండ్రి అప్పయ్య	మామిడి చెట్లు-20 టేకు చెట్లు-10 డ్రిప్ పైప్స్-(80"-2.2") ఫెన్సింగ్ - 30 స్టోన్స్
6	540ఈ	పట్టా	మెట్ట	0.03 1/2	గింజుపల్లి సీతయ్య తండ్రి నారాయణ (ప & అ)	ఉత్తరం: మల్లిడి మధుసూదనరావు తండ్రి అప్పయ్య దక్షిణం:ఉన్నం సబిత తూర్పు: గింజపల్లి సీతయ్య తండ్రి నారాయణ పడమర: గింజపల్లి సీతయ్య తండ్రి నారాయణ	లేవు
7	540 ఇ2	పట్టా	మెట్ట	0.07	మల్లిడి మధుసూదన రావు తండ్రి అప్పయ్య (ప & అ)	ఉత్తరం: మల్లిడి మధుసూదనరావు తండ్రి అప్పయ్య దక్షిణం: గింజపల్లి సీతయ్య తండ్రి నారాయణ తూర్పు: మల్లిడి మధుసూదనరావు తండ్రి అప్పయ్య పడమర: మల్లిడి మధుసూదనరావు తండ్రి అప్పయ్య	లేవు
8	540అ1	పట్టా	మెట్ట	0.16	ఉన్నం సభిత భర్త శశిధర్ (ప & అ)	ఉత్తరం: గింజపల్లి సీతయ్య తండ్రి నారాయణ దక్షిణం: గింజపల్లి వెంకటేశ్వర్లు తండ్రి గోపయ్య తూర్పు: ఉన్నం సబిత భర్త శశీదర్ పడమర: ఉన్నం సబిత భర్త శశీదర్	లేవు
9	541అ4	పట్టా	మెట్ట	0.05 1/2	గింజుపల్లి వెంకటేశ్వర్లు తండ్రి: గోపయ్య (ప & అ)	ఉత్తరం: ఉన్నం సబిత భర్త శశీదర్ దక్షిణం: మల్లిడి వేణుమాదవ్ తండ్రి అప్పయ్య తూర్పు: గింజపల్లి వెంకటేశ్వర్లు తండ్రి గోపయ్య పడమర: గింజపల్లి వెంకటేశ్వర్లు తండ్రి గోపయ్య	లేవు
10	541ఆ2	పట్టా	మెట్ట	0.17	మల్లిడి వేణుమాధవ్ తండ్రి అప్పయ్య (ప & అ)	ఉత్తరం: గింజపల్లి వెంకటేశ్వర్లు తండ్రి గోపయ్య దక్షిణం: మల్లిండి శంకర్ రావు తండ్రి అప్పయ్య తూర్పు: మల్లిడి వేణుగోమాధవ్ తండ్రి అప్పయ్య పడమర: మల్లిడి వేణుమాధవ్ తండ్రి అప్పయ్య	వేపచెట్లు-5 టేకు చెట్లు-20 మామిడి చెట్లు-20 డ్రిప్ పైప్స్-(80"-2.2") ఫెన్సింగ్-24 స్టోన్స్
11	560/అ	పట్టా	మెట్ట	0.17	ఏలూరి వెంకటేశ్వరరావు తండ్రి క్రిష్ణయ్య (ప & అ)	ఉత్తరం: వున్నం శ్రీదేవి భర్త గాంధీ దక్షిణం: లక్కీరెడ్డి సుజాత భర్త కామేశ్వరరావు తూర్పు: ఏలూరి వెంకటేశ్వర్లు తండ్రి క్రిష్టయ్య పడమర: ఏలూరి వెంకటేశ్వర్లు తండ్రి క్రిష్టయ్య	లేవు
12	ఎస్‌డి ఆర్ ప్రకారం 560అ 3/1 రికార్డు ప్రకారం గ 541 ఆ7	పట్టా	మెట్ట	0.01	మల్లిడి శంకర్‌రావు తండ్రి అప్పయ్య (ప & అ)	ఉత్తరం: మల్లిడి వేణుమాదవ్ తండ్రి అప్పయ్య దక్షిణం: వున్నం శ్రీదేవి భర్త గాంధీ తూర్పు: మల్లిడి శంకర్ రావు తండ్రి అప్పయ్య పడమర:మల్లిడి శంకర్ రావు తండ్రి అప్పయ్య	లేవు
13	560 అ3	పట్టా	మెట్ట	0.19	వున్నం శ్రీదేవి భర్త గాంధీ (ప& అ)	ఉత్తరం:మల్లిడి శంకర్ రావు తండ్రి అప్పయ్య దక్షిణం: ఏలూరి వెంకటేశ్వర్లు తండ్రి క్రిష్ణయ్య తూర్పు : వున్నం శ్రీదేవి భర్త గాంధీ పడమర: వున్నం శ్రీదేవి భర్త గాంధీ	లేవు
14	560 అ2	పట్టా	మెట్ట	0.03	పొట్ల వీరయ్య తండ్రి అప్పయ్య (ప& అ)	ఉత్తరం: లక్కి రెడ్డి సుజాత భర్త కామేశ్వరరావు దక్షిణం:ఉసికల రమేష్ తండ్రి నారాయణ తూర్పు :పొట్ల వీరయ్య తండ్రి అప్పయ్య పడమర:పొట్ల వీరయ్య తండ్రి అప్పయ్య	వేపచెట్టు-1
15	560 అ2/1	పట్టా	మెట్ట	0.11	లక్కి రెడ్డి సుజాత భర్త కామేశ్వరరావు (ప& అ)	ఉత్తరం: ఏలూరి వెంకటేశ్వర్లు తండ్రి క్రిష్ణయ్య దక్షిణం: పొట్ల వీరయ్య తండ్రి అప్పయ్య తూర్పు:లక్కీ రెడ్డి సుజాత భర్త కామేశ్వరరావు పడమర:లక్కీరెడ్డి సుజాత భర్త కామేశ్వరరావు	లేవు
16	561అ5	పట్టా	మెట్ట	0.10	ఉసికల రమేష్ తండ్రి నారాయణ (ప& అ)	ఉత్తరం:పొట్ల వీరయ్య తండ్రి నారాయణ దక్షిణం: ఉసికల రమేష్ తండ్రి నారాయణ తూర్పు: మొత్కురి మాధవి భర్త మధు పడమర: ఉసికల రమేష్ తండ్రి నారాయణ	బోర్ వెల్ మరియు పైప్స్-1
17	561అ3	పట్టా	మెట్ట	0.08	మోతుకూరి మాధవి భర్త మధు (ప& అ)	ఉత్తరం:పొట్ల వీరయ్య తండ్రి నారాయణ దక్షిణం: మోత్కురి మాధవి భర్త మధు తూర్పు: రోడ్డు పడమర: ఉసికల రమేష్ తండ్రి నారాయణ	లేవు
18	10/అ1 /2	పట్టా	మెట్ట	0.05	బొడ్లపాటి హరినాథ్‌బాబు తండ్రి రామారావు (ప & అ)	ఉత్తరం : యరకల వెంకటేశ్వర్లు తండ్రి గురవయ్య దక్షిణం : బొడ్లపాటి హరినాథ్ బాబు తండ్రి రామారావు తూర్పు : బొడ్లపాటి హరినాథ్‌బాబు తండ్రి రామారావు పడమర : రోడ్డు	లేవు
19	536	ప్రభుత్వ భూమి	మెట్ట	0.02 3/4	డొంక		
20	రోడ్డు	ప్రభుత్వ భూమి	మెట్ట	0.02	రోడ్డు		
		మొత్తం		4.38 1/4			

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ)చట్టం 2016 (చట్టం నెం.21/2017)ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస, కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013) సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదేని పని దినములలో కార్యాలయ పనివేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు, భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ -(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం/భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60)దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవల్సియున్నది.


సం/- **భూసేకరణ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం**
సం/- **జాయింట్ కలెక్టర్, ఖమ్మం**
సం/- **జిల్లా కలెక్టర్, ఖమ్మం**

ఉపాధి కల్పనలో
పొలిటిక్స్ టాప్!

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా కోటిమందికి ఉపాధి అవకాశాలు 2020నాటికి అందుబాటులోకి తేవాలని ట్రాయ్ ప్రతిపాదించింది. వైద్య సేవారంగంలో 4కోట్ల మందికి ఉపాధి కల్పించాలని భారతీయ హెల్త్ కేర్ రంగం నిర్దేశించుకుంది. ఏటా 7నుంచి 10శాతం వరకు అభివృద్ధి సాధిస్తున్న నిర్మాణరంగంలో 2020 నాటికి 2.75 కోట్ల మందికి కొత్తగా ఉపాధి అందించాలని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ భావిస్తోంది. కొత్తగా 5లక్షల ఉద్యోగాల కల్పనకు భారతీయ రిటైల్ రంగం వ్యూహాలు సిద్ధం చేసింది. అయితే వీటన్నింటికి మించి భారతీయ రాజకీయ వ్యవస్థ ఉపాధి కల్పనారంగంలో దూసుకుపోతోంది.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు కీలకం. 2016 డిసెంబర్ 31నాటికి ఈ దేశంలో గుర్తింపు ఉన్న జాతీయ పార్టీలు ఏడు ఉన్నాయి. ఈ ఏడాది జులై చివరి నాటికి కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించిన 49 ప్రాంతీయ పార్టీలుండగా ఇంకా గుర్తింపునకు నోచుకోని మరో 30పార్టీలు ఉన్నాయి. ఇందులో ప్రాంతీయ, రాష్ట్రస్థాయితో పాటు ఒకే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీలు కూడా ఉన్నాయి. ఈ పార్టీలు దాదాపు అన్ని ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. ఈ పార్టీలన్నింటిలో కలిపి సుమారు 13కోట్ల మంది క్రియాశీలక, సాధారణ కార్యకర్తలు ఉన్నారు. భారత్‌లో నిత్యం ఏదొక ఎన్నికల సంరంభం సాగుతూనే ఉంటోంది. ఈ దేశంలో పాలనా వ్యవస్థలు మూడంచెలుగా ఉన్నాయి. కేంద్ర స్థాయిలోని లోక్‌సభ ఎన్నికలు ఒకసారి జరిగితే, రాష్ట్రాల స్థాయిలోని అసెంబ్లీ ఎన్నికలు మరోసారి జరుగుతాయి. స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్, పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, పంచాయతీలు, మండల పరిషత్‌ల ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. దీంతో దాదాపు ప్రతి ఏటా ఏదొక ఎన్నిక తప్పదు. ఎన్నికలంటే జనం, ధనంతో కూడుకున్నవి. గతంలో ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు కార్యకర్తల్ని వెంటేసుకు తిరిగేవారు. అప్పట్లో దేశంలోని నిరుద్యోగం బలంగా ఉండేది. ఎప్పుడు పిలిస్తే అప్పుడు కార్యకర్తలొచ్చేవారు. ఏ రోజుకారోజు వేతనాలు చెల్లిస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు దేశంలో నిరుద్యోగం తగ్గింది. ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో పిలిచిన వెంటనే కార్యకర్తలు అందుబాటులో ఉండడం లేదు. పైగా దాదాపు ప్రతి రోజు రాజకీయ వ్యాపకం తప్పనిసరైంది. అధికారపక్షంతో పాటు ప్రతిపక్షం కూడా నిత్యం రాజకీయ కార్యకలాపాలకు పాల్పడాల్సి వస్తోంది. ఇందుకోసం కార్యకర్తల బలగాన్ని నిర్వహించడం తప్పడంలేదు. ఈ పరిస్థితుల్లో నెలవారీ జీతాలపైనే కార్యకర్తల్ని నియమించుకోవడం దేశవ్యాప్తంగా పరిపాటిగా మారింది. గతంలో బీహార్‌లోని ధన్‌బాద్, గయా, పాట్నా,



ఉత్తర్‌ప్రదేశ్‌లోని చాప్రా, అలహాబాద్, కనౌజ్, లక్నో, రాయబరేలి, తమిళనాడులోని మధురై, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, పశ్చిమబెంగాల్ మిడ్నాపూర్, ఒడిషాలోని పుల్బనీ వంటి ప్రాంతాల్లో ఫ్యాక్షనిజం అధికంగా ఉండేది. రాజకీయవేత్తలే ఫ్యాక్షనిజాన్ని పెంచిపోషించేవారు. దాడుల కోసం సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకునేవారు. కార్యకర్తల్లోంచే మెరికల్లాంటి వారిని ఇందుకోసం ఎంపిక చేసుకునేవారు. వారికి నెలవారీ జీతభత్యాలతో పాటు వారెలాంటి ఆపదలో చిక్కుకున్నా నష్టపరిహారాన్ని చెల్లించేందుకు ఒప్పందాలు చేసుకునేవారు. ప్రైవేటు సైన్యం తోడులేనిదే ఏ కార్యక్రమానికి హాజరయ్యేవారు కాదు. అయితే ఇప్పుడు ఫ్యాక్షనిజం ఘాటు తగ్గింది. కానీ కార్యకర్తల అవసరం మాత్రం మరింత పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ రాజకీయ వేత్తలు వెంట కార్యకర్తలు లేనిదే తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఎలక్షన్‌వాచ్ అనే స్వచ్ఛంద సంస్థ అధ్యయనం మేరకు దేశంలో సుమారు 16 కోట్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా రాజకీయాలపైనే ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. మరీ విడ్డూరమేంటంటే వీరంతా 40ఏళ్ళ లోపువారే. అందరూ ఆరోగ్యవంతులే. వైరిపక్షంపై తిరగబడి దాడులు చేయగలిగే సమర్థులే. ఇందులో కొందరైతే పలురకాల ఆయుధాల వినియోగంలో కూడా శిక్షణ పొందినవారు.

వీరందరినీ రాజకీయ నాయకులు, పార్టీలు పెంచిపోషిస్తున్నారు. ఇందుకోసం ఏటా కోట్లు వ్యయం చేస్తున్నారు. ఈ దేశంలో ఎన్నికలు నిత్యకృత్యంగా మారడంతోపాటు పార్టీలు సమీకరించే నిధులకు సంబంధించి చట్టబద్ధమైన నియమ నిబంధనల్లేవు. పార్టీలు ఎవరి నుంచి ఎంతైనా తీసుకోవచ్చు. వివరాల్ని వెల్లడించాల్సిన అవసరం లేదని ఇటీవలె పార్లమెంట్ చట్టం చేసేసింది. ఇలా ఈ సాకుతో వ్యాపారులు, కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తల నుంచి రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున నిధులు వసూలు చేస్తున్నాయి. వీటినుంచి కొంత భాగాన్ని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నాయి. కొన్ని పార్టీలైతే కార్యకర్తల కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నాయి. వారి కుటుంబ సభ్యులకు బీమా పథకాలు అమలు చేస్తున్నాయి. వారికి నెలవారీ వేతనాలు చెల్లించేందుకు ప్రత్యేకంగా బ్యాంక్ ఖాతాల్ని కూడా తెరిచాయి.

ఇలా ఇప్పుడు దేశంలో రాజకీయ రంగం అతిపెద్ద ఉపాధి కల్పనా వ్యవస్థగా అవతరించింది. భారతీయ రైల్వేలు, ఆఖరకు భారతీయ సైన్యాన్ని కూడా ఇది మించిపోయింది. ఇదే నేపథ్యంలో ఎన్నికల వ్యవస్థ అత్యంత ఖరీదుగా మారిపోయింది. వేతనాలు చెల్లిస్తే తప్ప కార్యకర్తలు దొరకని పరిస్థితి నెలకొనడంతో పోటీపడాలంటే కోట్లు వ్యయం చేయక తప్పనిస్థితి నెలకొంది. ఇది పార్టీలకు భారంగా మారినా మరే పనిలోనూ నైపుణ్యంలేని యువతకు ఉపాధి కల్పనాపరంగా మాత్రం మెరుగైన ఫలితాల్నిస్తోంది.

అమ్ములపొదిలోకి అంబ్రెల్లా!

(మొదటిపేజీ తరువాయి)

డ్రోన్ల వంటి వాటిని ఆకాశంలోనే నిలువరించే అత్యాధునిక క్షిపణి అవసరమన్న వాదన తెరపైకి రావడంతో కేంద్రం అమెరికా రాజధాని భద్రతకు ఉపయోగిస్తున్న క్షిపణి వివరాలను ఆరా తీస్తోంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ అధికారులు అంబ్రెల్లాపై భారత వైమానిక దళ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అంబ్రెల్లా కొనుగోలుపై ప్రభుత్వం చర్చలు జరుపుతోంది.

రాజధాని రక్షణకు ప్రస్తుతం రష్యా మిస్సైల్

దేశ రాజధాని ఢిల్లీ రక్షణకు భారత వైమానిక దళం ప్రస్తుతం రష్యా నుంచి కొనుగోలు చేసిన క్షిపణులను వినియోగిస్తోంది. రాజధానితో పాటు ముఖ్యమైన ఆస్తుల పరిరణలోనూ రష్యా క్షిపణులనే వాడుతున్నారు. అయితే తమ రాజధాని రక్షణకు వినియోగిస్తున్న అంబ్రెల్లా...అత్యధిక శక్తి,సామర్థ్యం కలిగి...శత్రువును క్షణాల్లో పసిగట్టి నాశనం చేస్తుందనిఅమెరికా పేర్కొంది. శత్రువుల విమానాలు, మన పరిసరాల్లో అనుమానంగా సంచరించే వాహనాలను విధ్వంసం చేస్తుందని తెలిపింది. నార్వే, ఫిన్లాండ్,స్పెయిన్, నెదర్లాండ్ వంటి దేశాలు కూడా తమ మిస్సైల్ సేవలను వినియోగించు కుంటున్నాయని వెల్లడించింది. ఏకకాలంలో శత్రువుల కుట్రను నాశనం చేయగల అంబ్రెల్లా మిస్సైల్ సేవలు ఢిల్లీ,ముంబైవంటి నగరాలకు అవసమని ప్రభుత్వం వర్గాలు పేర్కొంటున్నాయి.

నవ్వుతూ... కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

నవ్వింది. ఈ క్రమంలో పట్టు తప్పడంతో అక్కడి నుంచి కింద పడిపోయింది. తలతోపాటు మిగతా శరీరభాగాలకు తీవ్ర గాయాలయ్యాయని ఆమె సోదరుడు డేవిడ్ రెగోలి చెప్పాడు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆమె చనిపోయింది.

ఫేస్‌బుక్ కాపాడింది

(మొదటిపేజీ తరువాయి)



బయట పడిన విషయం గుర్తుకొచ్చి ఆమె గుండె గుభేల్ మంది. సాయం కోసం చూస్తే ఆ చుట్టపక్కల ఎవరూ లేరు. మూడు గంటల సేపు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉండిపోయింది. చివరకు అతికష్టం మీద ఓ కడ్డీ సాయంతో కొలను సమీపంలోనే ఉన్న ఐపాడ్‌ను దగ్గరకు లాక్కుని ఫేస్‌బుక్ తెరిచి ఓ గ్రూప్ పేజీకి ఎస్ఏఎస్ మెసేజ్ పంపింది. అంతే.. ఫేస్‌బుక్ కమ్యూనిటీ నిమిషాల్లో స్పందించింది. పొరుగింటి వారు వెంటనే ఆమెను ఈతకొలనులో చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అంతా కలిసి ఈతకొలను నుంచి ఆమె ను బయటకు తీశారు. దీంతో బామ్మగారి సంతోషానికి అవధుల్లేవు. తనకు సాయంగా నిలిచిన గ్రూప్ మెంబర్లందరికీ పేరుపేరునా ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

కర్షక దేవుడు కేసీఆర్

- ఆయన మంత్రి వర్గంలో పనిచేయడం నా అదృష్టం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతుల పాలిట దేవుడని, ఆయన గొప్ప దార్శనికత గల కర్షకరత్న అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. టిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ శ్రీనివాస రెడ్డితో కలిసి మాట్లాడారు. గ్లోబల్ అగ్రికల్చర్ సమ్మిట్ కమిటీ కెసిఆర్‌కు వ్యవసాయ నాయకత్వ అవార్డు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. హరిత పితామహుడు, ప్రపంచమే గర్వపడే ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామి నాథన్ సారథ్యంలో 20మంది సభ్యులు ఉన్న గ్లోబల్ అగ్రికల్చర్ సమ్మిట్ సొసైటీ ఈ అత్యుత్తమ అవార్డుకు సిఎం కెసిఆర్‌ను ఎంపికచేయడం యావత్ తెలంగాణకు గర్వ కారణ మన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ముఖ్య మంత్రికి ఈ అవార్డు రాలేదని, సమైక్య పాలకులు ధ్వంసం చేసిన వ్యవసాయరంగాన్ని గాడి లో పెట్టి రైతుల కండ్లలో ఆనందం చూడడానికి కెసిఆర్ మూడేళ్ళుగా ఎంతో తపనతో శ్రమపడుతు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమొస్తది అన్న చర్చలకు.. ఈ అవార్డే సరైన నిర్వచనం అన్నారు. అధికారం చేపట్టిన మూడేం డ్లలోనే వ్యవసాయ రంగంలో అనేక నూతనపద్ధతులు తెచ్చి రైతులకు అనేక రాయితీలు కల్పించి రాష్ట్ర రైతాంగం పట్ల దేవుడిగా మారిన కెసిఆర్ మంత్రి వర్గంలో తాను వ్యవసాయ మంత్రి గా బాధ్యతలు నిర్వహించడం తన అదృష్టమన్నారు.

మళ్లీ కేసీఆరే సీఎం

తెరాసకు వంద సీట్లు ఖాయం: డీఎస్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వం పజల ఆకాంక్షలకు నెరవేర్చే దిశగా పయనిస్తున్నదని,సీఎంకేసీఆర్ మళ్ళీ సీఎం కావడం ఖాయమని, అదే తన ధ్యేయమని టిఆర్ఎస్ నేత, రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ఖచ్చితంగా వంద అసెంబ్లీ సీట్లు గెలుచు కుంటుందని, టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల్లో పూర్తి సానుకూలత ఉందని అన్నారు. రాష్ట్రంలో వందసీట్లు గెలిచి కేసీఆర్ మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని, 17ఎంపీ సీట్లు గెలవాలని తాను కోరుకుంటున్నానని.. ఇందుకోసం తనకేమైనా బాధ్యత ఇస్తే పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై ఎంతో ఆప్యాయత చూపి టీఆర్ఎస్ లోకి ఆహ్వానించారని, రాగానే గౌరవం కాపాడేవిధంగా ప్రభుత్వ ప్రతినిధి, రాజ్యసభ పదవులు ఇచ్చారన్నారు. వచ్చిన రెండేళ్ళలోనే తనకు ఎంతో ఇచ్చారని, వారికి తాను ఏం చేయలేకపోతున్నాననే బాధ తనకు ఉందన్నారు. తనకు పార్టీ మారే ఆలోచన లేదని, తనకు ఎవరి నుండి ఆహ్వానాలు అందలేదన్నారు. తనపై కుట్రతో కొందరు కావాలని ప్లాన్ చేసి ప్రచారం చేస్తున్నట్లు కనబడుతోందన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉండగా రెండుసార్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చినా.. తనకు సరైన గౌరవం దక్కలేదని, పార్టీ నుండి బయటకు వచ్చాక దీనిపై మాట్లాడుకోవడం సరైంది కాదన్నారు.

సైనికులకు ఏసీ జాకెట్లు

(మొదటిపేజీ తరువాయి)


మాత్రం వెల్లడించలేదు. ప్రత్యేక బలగాలు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. దీంతో వాళ్ల శరీరాలు వేడెక్కి తీవ్ర అసౌకర్యానికి గురవుతారు. అలాంటి సమయంలో వారికి ఏసీ జాకెట్లు సౌకర్యవంతంగా ఉంటాయి. విధులను ఉత్సాహంగా నిర్వర్తించ గలుగుతారు అని పారికర్ చెప్పారు. ఆదివారం పనజీలో జరిగిన ఓ కార్య క్రమంలో భాగంగా విద్యార్థు లతో మాట్లాడుతూ పారికర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటికే అమెరికా వారి సైనికు లకు ఈ ఏసీ జాకెట్లు ఇస్తున్నది. ఈ జాకెట్‌లో ఓ బ్యాటరీని అమర్చడం వల్ల అది దానికి కావాల్సిన శక్తిని అందిస్తుందని



అమెరికా రక్షణ శాఖ తెలిపింది. ఇక తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ప్రపంచంలో ఉన్న అత్యాధునిక విమానాల్లో ఒకటని కూడా ఈ సందర్భంగా పారికర్ తెలిపారు. అయితే అది కేవలం 3.5 టన్నుల బరువున్న బాంబును మాత్రమే మోసుకెళ్ల గలదని, అదొక్కటే దాని బలహీనత అని ఆయన చెప్పారు. ప్రపంచంలోని యుద్ధవిమానాలతో పోల్చుకుంటే ఇది భేషుగ్గా ఉందన్నారు. ఐదారేళ్ల కిందటే దీని నిర్మాణం పూర్తయింది. సైన్యంలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఇంకా అనుమతివ్వలేదు. దీనిపై నేను 18 వరుస భేటీలు నిర్వహించాను. ప్రస్తుతం మూడు తేజస్ యుద్ధవిమానాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రతి రెండు నెలలకు ఒక కొత్త విమానం ఎయిర్‌ఫోర్స్‌కు అందుబాటులోకి వస్తుంది అని పారికర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పారికర్ 2014 నుంచి 2017 వరకు రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గోవా ముఖ్యమంత్రిగా ఉన్నారు.

భూ రికార్డులకు మోక్షం..!

- తేలనున్న అక్రమాల చిట్టా
- గ్రామ మ్యాపులు, ఎఫ్ఎంబీలు, ఆర్ఎస్ఆర్‌లు రీసర్వే
- అన్ని అంశాల సమగ్ర పరిశీలన



ఆంధ్రప్రభ, హైదరాబాద్: రాష్ట్రంలోని భూములన్నింటినీ నిర్దేశిత భూ సర్వేకు ముందే ఖచ్చితమైన డిజిటలైజేషన్‌తో సమగ్ర గ్రామ మ్యాపులను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు భూమితి సాఫ్ట్‌వేర్‌నుఅమలులోకి తెచ్చింది. అయితే ఉమ్మడి రాష్ట్రంలోని భూ రికార్డులపై తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అనేక అనుమానాలను ఇది నివృత్తి చేయనుంది. విలువైన ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, భూదాన్, శిఖం, వక్ఫ్ వంటి భూముల లెక్కలు, వాటి రికార్డులు భవిష్యత్ అవసరాలకు అనువుగా స్కానింగ్ చేసి ఆన్‌లైన్‌లో భద్రపర్చే కసరత్తు మొదలైంది. ఇందుకు కీలకమైన సర్వే మ్యాపులు, టీపన్‌లతో పాటు ఎఫ్ఎంబీలు, ఆర్ఎస్ఆర్‌లు, గ్రామ మ్యాపులను స్కాన్ చేయనున్నారు.

పురాతనం...శిథిలం...

తెలంగాణ రాష్ట్రంలోని ఎఫ్ఎంబీలు, భూమి రిజిస్టర్లు, గ్రామ మ్యాపులు వంటి సర్వే రికార్డులు 75 ఏళ్లకు మించినవి కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని అనేక కార్యాలయాల్లో రోజువారీ అవసరా కోసం నిరంతరంగా వాడటం, అనేక ఏళ్లుగా ఒకే చోట ఉంచడం కారణంగా పెళుసుబారి, చిరిగిపోయి, అనేక రకాలుగా ముక్కలుగా చిరిగి పనికిరాని స్థితికి చేరాయి. కొన్ని రికార్డులయితే పూర్తిగా సమాచారం కోల్పోయిన పరిస్థితి నెలకొంది. అయితే సర్వేద్వారా తాజాపర్చిన రికార్డు సెట్‌లు ఏర్పాటు చేయకపోవడంతో భూ సమస్యలు నివారించడం దుర్లభమవుతోంది. ఈ నేపథ్యంలో క్షీణస్థితికి చేరిన రికార్డుల భద్రతకు ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది.

అధునాతన చర్యలు రెడీ...

ఇందుకు స్కానింగ్, డిజిటలైజేషన్, కంపాక్టర్ స్టోరేజీ వంటి అధునాతన చర్యలను అనుసరించాలని నిర్ణయించింది. స్కానింగ్‌లో భాగంగా ఎఫ్ఎంబీలు, ఆర్ఎస్ఆర్‌లు, గ్రామ మ్యాపులను స్కాన్ చేసి రికార్డులను డిజిటలైజ్ చేస్తారు. దీంతో భవిష్యత్ అవసరాలకు రికార్డులను భద్రపర్చే వీలుకల్గనుంది. ఒరిజినల్ రికార్డులకు నష్టం కల్గకుండా వీలు కలుగుతుంది. అవసరమైనప్పుడల్లా స్కాన్ చేసిన రికార్డులను తిరిగి రాబట్టుకోవచ్చు. దుర్వినియోగం, దిద్దడం, ధ్వంసం నుండి రక్షించేందుకు వివిధ స్థాయిల్లో బహుళ కాపీల డిజిటల్ సమాచారాన్ని ఉంచుకోవచ్చు. వెబ్‌సైట్‌లో ఉంచిన స్కాన్ డేటా అందరికీ అందుబాటులో ఉండి రికార్డులను పారదర్శకంగా నిర్వహించువచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. మేనేజ్‌మెంట్ డేటాను నమోదు చేయడం ద్వారా ఎఫ్ఎంబీల డిజిటలైజేషన్ కీలక లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలను చేపడుతోంది.

రికార్డుల ఆధునీకరణపై సమీక్ష...

తాజాగా కేంద్ర ప్రభుత్వం కూడా భూముల రికార్డులను పక్కాగా రూపొందించి భద్రపర్చేందుకు భూములను సమగ్ర సర్వే చేయించాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ యుద్ధప్రాతిపదికన సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకవసరమైన కసరత్తు ప్రారంభమైంది. రికార్డుల భద్రత, డిజిటలైజేషన్, కంప్యూటరీకరణకు ఇందులో ప్రాధాన్యత నివ్వాలని రాష్ట్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలోని హైదరాబాద్, నిజామాబాద్ మినహా మిగతా 8 జిల్లాల్లో పునః సమగ్ర భూ సర్వే చేయనున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సర్వే సంపుటి ప్రకారం ప్రతీ 40 ఏళ్లకు ఒకసారి రీ సర్వే జరగాల్సి ఉంది. అయితే దశాబ్దాల క్రితం నిర్వహించిన సర్వేలో రూపొందించిన రికార్డులు నేడు అధికారులకు లభ్యం కావడం లేదు. దీంతో భూ రికార్డుల లభ్యత, వాస్తవ స్థితి, డిజిటలైజేషన్‌కు అడ్డంకిగా మారింది. దీంతో మరోసారి సమగ్ర భూసర్వేతో గ్రామ మ్యాపులు, ఎఫ్ఎంబీలు, ఆర్ఎస్ఆర్‌లు, భూమి రిజిస్టర్లు వంటివి ఏర్పాటు చేయాల్సి ఉంది. తెలంగాణ రెవెన్యూ రికార్డుల్లో 7194765 వ్యవసాయ ఖాతాలున్నాయి. ఇందులో 2833341 మంది వివరాలు తాజాగా వెబ్‌ల్యాండ్‌లో నిక్షిప్తం చేశారు. ఈ వెబ్‌ల్యాండ్ వివరాలు త్వరగా పూర్తిచేసి వచ్చే నెలలో సమగ్ర భూ సర్వేకు వెళ్లాలని నిర్ణయించారు.



స్టాక్‌ట్రేడింగ్‌కు ఆధార్ తప్పనిసరి



ముంబై: స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఇక నుంచి తప్పకుండా తమ ఆధార్‌ను సమర్పించాల్సి ఉంటుంది. బ్రోకర్లు తమ క్లయింట్ల నుంచి ఆధార్ నెంబర్ సేకరించాలని స్టాక్ ఎక్స్ఛేంజీలకు మార్కెట్ నియంత్రణా సంస్థ సెబి ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 31 నాటికి ఈ తంతు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇక నుంచి షేర్లు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా ఆధార్ నెంబర్‌ను తప్పని సరిగా కోట్ చేయాల్సి ఉంటుంది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ దీనికి సంబంధించి ఆగస్టు 23న బ్రోకర్ల అభిప్రాయాలను తెలుసుకుంటామని సర్క్యులర్‌లో పేర్కొంది. బ్రోకర్లు తమ క్లయింట్ల నుంచి డిసెంబర్ 31వ తేదీలోగా ఆధార్ నెంబర్ సేకరించాల్సింది బీఎస్ఈ బ్రోకర్లను కోరింది. కొత్త క్లయింట్లు డిమాట్ ఖాతా ప్రారంభించిన తర్వాత ఆరు నెలల్లోగా ఆధార్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్లో నల్లధనం ప్రవాహానికి అడ్డుకట్ట వేయడానికి ఆధార్ తప్పనిసరి చేయాల్సి వచ్చిందని సెబి వివరణ ఇచ్చింది.



సిక్కా = ?

• వారసుడి ఎంపిక కష్టమేనంటున్న ఇన్ఫీ వర్గాలు

• సిక్కా నిష్క్రమణకు మూర్తే కారణం: బోర్డు • వచ్చే ఆర్థిక సంవత్సరానికి కొత్త సీఈవో

న్యూఢిల్లీ : దేశంలోని ఐటి కంపెనీల్లో రెండో స్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌లో జరుగుతున్న పరిణామాలను సాధారణ ఇన్వెస్టర్ల నుంచి ఐటి కంపెనీలో పనిచేసే వారి వరకు అందరూ ఆసక్తితో గమనిస్తున్నారు. గత శుక్రవారం నాడు ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) విశాల్ సిక్కా నాటకీయ పరిణామాల మధ్య రాజీనామ చేశారు.

కంపెనీ రోజు వారి కార్యాకలాపాల్లో మాజీ సహ వ్యవస్థాపకుడు ఎన్ ఆర్ నారాయణమూర్తి, జోక్యం తీవ్రరూపం దాల్చడంతో పాటు నేరుగా బోర్డుతో పాటు సీఈవోపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించడంతో మనస్తాపానికి గురైన సిక్కా రాజీనామా చేసి వెళ్లిపోయారు. అయితే కొత్తగా ఇన్ఫోసిస్ సీఈవోగా బాధ్యతలు చేపట్టానికి ఎవరూ ముందుకు రావడం లేదని ఐటి రంగానికి చెందిన నిపుణులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తరచూ వ్యవస్థాపకుడు నారాయణమూర్తితో అవమానాలకు గురయ్యే బదులు పదవి చేపట్టకపోవడమే మేలనే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే మార్చి 31, 2018 నాటికి మూర్తి కొత్త అభ్యర్థిని తీసుకువస్తారని వారు అంచనా వేస్తున్నారు.

కొత్త సీఈవో అన్వేషణ తర్వాత అంతర్గతంగా లేదా బయటి వ్యక్తులనైనా ఇది వరించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే కంపెనీలో చేరబోయే సీఈవో మొదటి భయం ఏమిటంటే నారాయణమూర్తి లాంటి వ్యక్తి బోర్డును విమర్శించాలంటే విమర్శించుకోవచ్చు.. ఆయన బహిరంగంగా విమర్శించడమే ఎవరికి మింగుడుపడ్డం లేదని ఇన్సిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ అడ్వయిజరీ సర్వీసెస్‌కు చెందిన వారు చెబుతున్నారు.

అయితే ఐటి రంగానికి చెందిన నిపుణులు మాత్రం మూర్తి తనకు వచ్చిన వ్యక్తిని తమ కంపెనీలో పనిచేసే వారిని ఎంపిక చేసుకోవడం ఉత్తమమని, వారైతే .. వ్యవస్థాపకులకు అణిగి మణిగి ఉంటారని.. స్వామిభక్తి చాటుకుంటారని అభిప్రాయపడుతున్నారు. అయితే కొత్తగా వచ్చిన సీఈవో వ్యవస్థాపకులు మాటే వేదంగా తలూపాల్సి ఉంటుంది. లేదంటే మూర్తి మళ్లీ బహిరంగంగా విమర్శలు గుప్పిస్తారని వారు గత ఐదు నెలల నుంచి కంపెనీలో జరిగిన పరిణమాల గురించి ఉదాహరణగా చెబుతున్నారు. నారాయణమూర్తిగత ఐదు నెలలనుంచి కంపెనీలో కార్పొరేట్ సుపరిపాలన సవ్యంగా లేదని బహిరంగంగానే విమర్శిసున్న విషయం తెలిసిందే. మొత్తానికి ఇన్ఫోసిస్‌లో అసలు ముసలానికికారణం ఇజ్రేల్ ఆటోమెషిన్ టెక్ కంపెనీ పనాయాను 200 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంలో గోల్‌మాల్ జరిగిందని పెద్దెత్తున రాద్ధాంతం జరిగింది. దీనిపై అంతర్గతంగా దర్యాప్తు జరిగింది.. దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు జరగలేదని నివేదిక కూడా వచ్చింది. నివేదిక వచ్చిన తర్వత కొంత మంది టాప్ ఎగ్జిక్యూటివ్‌లు ఇన్ఫీకి గుడ్‌బై చెప్పారు. దీనికి కారణం ఏమిటనేది చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వ్యవస్థాపకుడు తరచూ తమను అనుమానంతో చూడ్డంతో పాటు తీవ్రమైన ఆరోపణలు గుప్పించడంతో ఇక్కడ మసలలేమని కంపెనీకి సలాం కొట్టి వెళ్లిపోతున్నారు.

మూడు దశాబ్దల క్రితం నారాణమూర్తితో పాటు ఆరుగురు కలిసి ఇన్ఫోసిస్‌ను కేవలం రూ.10వేల పెట్టుబడితో ప్రారంభించారు. అది కూడా తమ భార్యలు పొదుపు చేసిన డబ్బుతో కంపెనీని స్థాపించారు. ప్రస్తుతం దేశంలోనే అతి పెద్ద ఐటి కంపెనీల్లో రెండో స్థానంలో ఉంది. కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది.

కంపెనీ మాజీ వ్యవస్థాపకులు మాజీ సీఎఫ్ఓ రాజీవ్ బన్సల్, మాజీ కౌన్సిల్ డేవిడ్ కెన్నెడీలు కంపెనీ నుంచి రాజీనామా చేసి వెళ్లిపోయేటప్పుడు యాజమాన్యం కోట్లాది రూపాయలు నజరానాగా ఇవ్వడాన్ని వ్యవస్థాపకులు (మూర్తి) ప్రశ్నించింది. అదే సమయంలో యాజమాన్యం కూడా వ్యవస్థాపకులు, వాటాదారులు లేవనెత్తిన కొన్ని అనుమానాలను నివృత్తి చేయడానికి కానీ, దర్యాప్తు నివేదికలను బహిర్గతం చేయడానికి నిరాకరించడం కూడా యాజమన్యానాలపై లేనిపోని అనుమానాలను తావిస్తోంది.

జెన్‌ప్యాక్ మాజీ సీఈవో ప్రమోద్ బాసిన్ కూడా ఇన్ఫోసిస్ సీఈవో ఎంపిక అంత తేలిక కాదని అంటున్నారు. అదే సమయంలో బోర్డుతో పాటు కొత్తగా రాబోయే సీఈవోలు కూడా అతి పెద్ద భాగస్వాములు అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

ఐటి రంగానికే చెందిన మరో ప్రముఖుడు గణేశ్ నటరాజన్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఇన్ఫోసిస్ తక్షణమే కొత్త సీఈవోను అన్వేషణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. విశాల్‌సిక్కా కంపెనీ నుంచి నిష్క్రమించిన ఎలాంటి ఇబ్బంది లేదని ఇన్వెస్టర్లకు సంకేతాలు ఇవ్వాలని ఆయన సూచించారు. కంపెనీలో చాలా మంది నిపుణులైన వ్యక్తులున్నారని.. ప్రస్తుతం పరిస్థితుల్లో కంపెనీని గాడిలో పెట్టే సత్తా కలగిన వారికి కొరత లేదని నటరాజన్ అన్నారు.

తాజా పరిణామాల నేపథ్యంలో బోర్డు కొత్త సీఈవో ఎంపిక కష్టం కాదా అని ప్రశ్నించగా.. అలాంటిదేమీ ఉండదన్నారు. నిపుణులైన సీఈవోలు పరిస్థితిని అదుపులోకి తేవచ్చునన్నారు. ప్రస్తుతం దేశంతో పాటు విదేశాల్లో కూడా ఈ పాత్ర పోషించడానికి చాలా మంది క్యూలో ఉన్నారని, చాలా మంది సీఈవోలు దివాలా కంపెనీలను గాడిలో పెట్టినవారు ఉన్నారని, అలాంటి వారు ఇలాంటి సవాళ్లతో కూడిన పాత్రలో ఇమిడిపోవడానికి సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.



దీంతో పాటు కంపెనీకి మరో ప్రమాదం పొంచి ఉంది అదేమిటంటే క్లయింట్లతో పాటు ఉద్యోగులు కూడా కంపెనీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో నిష్క్రమించే అవకాశాలున్నాయని ఐటి రంగానికి చెందిన సీనియర్ నిపుణులు చెప్పారు. కంపెనీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో క్లయింట్లు కూడా ఆందోళన చెందుతారని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఆయన తెలిపారు. బలమైన నాయకుడు లేడంటే ఇన్ఫీకి కష్టాలు మరింత పెరుగుతాయన్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో పోటీని దృష్టిలో ఉంచుకుంటే ఇన్ఫోసిస్‌లో జరుగుతున్న పరిణామాలను పోటీ కంపెనీలు తమ అనుకూలంగా మలుచుకుంటాయని ఆయన వివరించారు.

మాజీ నాస్కామ్ అధ్యక్షుడు సోమ్ మిట్టల్ మాట్లాడుతూ.. ఇన్ఫోసిస్‌లో జరుగుతున్న పలు పరిణామాలు ఐటి రంగమే కాకుండా ఇతర రంగాల్లో కూడా కొన్ని కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. ప్రస్తుతం దేశంలో పలు కంపెనీలు నిపుణులైన వారి చేత నిర్వహించబడుతున్నాయి. అలాంటి సమయంలో యజమానులు లేదా వ్యవస్థాపకులు కంపెనీ నుంచి నిష్క్రమించేటప్పుడు తమ పాత్రలేమింటో ఖచ్చితంగా నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అదే సమయంలో కంపెనీని విజయవంతంగా పైకి తీసుకెళ్లడానికి ఎలాంటి పాత్ర పోషించాలో ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. కంపెనీ వ్యవస్థాపకులు, వారి కుటుంబసభ్యులు రోజు వారి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని మిట్టల్ సూచించారు. ఇదిలా ఉండగా ఇన్ఫోసిస్ కొత్త సీఈవో అన్వేషణ మొదలుపెట్టింది. వారిలో ప్రస్తుతం తాత్కాలికంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్‌రావు, సీఎఫ్ఓ రంగనాథ్, డి మావిన్‌కేర్, డిప్యూటీ సీఓఓ రవికుమార్, మోహిత్ జోషి బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఇన్స్యూరెన్స్ సర్వీసెస్, హెల్త్‌కేర్ విభాగాల చీఫ్‌లు సీఈవో పదవికి పోటీ పడుతున్నారు. వారిలో విజయలక్ష్మి ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.



ఇన్ఫీలో టై సంస్కృతి ఘరూ!

గత శుక్రవారం నాడు ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా ఆకస్మిక రాజీనావూతో వాటాదారులతో పాటు ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఉద్యోగుల ఆందోళన ఏమిటంటే కొత్త యాజమాన్యం తమను తప్పకుండా టై ధరించి రావాలనే నిబంధన తీసుకొస్తుందని భయపడుతున్నారు. ఎందుకంటే కంపెనీ వ్యవస్థాపకుల్లో ఒకరు తరచూ కార్పొరేట్ సుపరిపాలన జపం పాటిస్తుంటారు కాబట్టి .. కార్పొరేట్ సు..పా..లో భాగంగా ఉద్యోగులు టై ధరించి రావాల్సి ఉంటుంది. అయితే 2014లో విశాల్ సిక్కా సీఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థాపకులతో సంప్రదించకుండా ధైర్యంగా టై నిబంధన ఎత్తివేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టే సీఈవో వ్యవస్థాపకులను ప్రసన్నం చేసుకోవడానికి మళ్లీ టై నిబంధనను తీసుకొచ్చే అవకాశాలున్నాయని కంపెనీ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. సిక్కా ఎప్పుడూ టై వేసుకున్న దాఖలాలు లేవు. కాబట్టి తమకు కూడా టై ధరించే బాధ తప్పదని ఉద్యోగులు చెబుతున్నారు. అయితే గత మూడు సంవత్సరాల నుంచి టై లేకుండా విధులు నిర్వహించామని, పాత టైలన్నీ పారేశామని, టైలు ఖరీదైనా వ్యవహారం కాకపోయినా.. కట్టుకోవడానికి కాస్తా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఉద్యోగులు వాపోతున్నారు.

స్థిరాస్థి రంగంపై జాతీయ సదస్సు



ఈ నెల 28, 29న

హైదరాబాద్ : ఈ ఏడాది జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టి), స్థిరాస్తి నియంత్రణ మరియు అభివృద్ధి (రెరా) చట్టం -2016 అమల్లోకి వచ్చిన తర్వాత ఈ రంగంలో వచ్చిన మార్పులను గురించి రియల్ ఎస్టేట్ కౌన్సిల్ (నారెడ్కో - జాతీయ స్థిరాస్థి అభివృద్ధి మండలి) ఈ నెలో 28, 29 ఢిల్లీలో 14వ జాతీయ సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సులో కొత్తగా వచ్చిన ఈ రెండు చట్టాలను గురించి విస్తారంగా చర్చిస్తుంది.

ఈ నెలాఖరున జరగనున్న జాతీయ సదస్సు నేపథ్యంలో నారెడ్కో దక్షిణ రీజియన్ ఉపాధ్యక్షుడు ఆర్ చలపతి రావు, తెలంగాణ స్థిరాస్తి డెలవపర్ల సంఘం (టీఆర్ఈడీఏ) అధ్యక్షులు రవీంద్రరావు, నారెడ్కో ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు జి హరిబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

కొత్తగా తీసుకొచ్చిన ఈ రెండు చట్టాల వల్ల ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా.. భవిష్యత్తులో అన్నీ సర్దుకుంటాయని వారు వివరించారు. జీఎస్టి అమల్లోకి వచ్చిన తర్వాత ప్రారంభంలో కొంత స్తబ్దుగా ఉన్నా, ప్రస్తుతం పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయన్నారు. జీఎస్టి, రేరా వంటి కొత్త చట్టాలు స్థిరాస్తి రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కొత్త నిర్మాణాలు పెద్దెత్తున చేపడుతున్న నేపథ్యంలో సదస్సుకు హాజరయ్యే తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు జాతీయ, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కంపెనీలను మన రాష్ట్రాల వైపునకు ఆకర్షించేందుకు కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఢిల్లీలో జరగనున్న ఈ సదస్సుక ు తెలంగాణ నుంచి 20 నుంచి 25 వరకు ఆంధ్రప్రదేశ్ నుంచి 50 వరకు ప్రతినిధులు హాజరయ్యే అవకాశాలున్నాయని వారు అంచనా వేస్తున్నారు.

గ్లోబల్ పరిణామాలు ఇన్ఫీ సంక్షోభాలే కీలకం

• శుక్రవారం వినాయక చవితి సందర్భంగా సెలవు



ముంబై : ఈ వారం స్టాక్ మార్కెట్ల కీలకం కానున్న అంశాల విషయానికి వస్తే గ్లోబల్ మార్కెట్లో జరిగే పరిణామాలతో పాటు, గత వారం టాప్ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌లో చోటు చేసుకున్న పరిణామాలు మార్కెట్లను నడిపించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. కాగా శుక్రవారం నాడు వినాయకచవితి సందర్భంగా మార్కెట్లకు సెలవు.

గత శుక్రవారం నాడు ఇన్ఫోసిస్ సీఈవో విశాల్‌సిక్కా నాటకీయ పరిణమాల మధ్య రాజీనామా చేయడంతో స్టాక్ మార్కెట్లు పట్టాలు తప్పాయి. బీఎస్ఈ ఏకంగా 271 పాయింట్లు క్షీణించాయి. ఇన్ఫోసిస్ షేరు ఏకంగా 9.60 శాతం నష్టపోయింది. కాగా సోమవారం నాడు ఇన్వెస్టర్ల ఫోకస్ ఇన్ఫోసిస్ షేరుపై ఉంటుంది. ఇదిలా ఉండగా శనివారం నాడు కంపెనీ బోర్డు షేర్ల బైబ్యాక్‌కు ఆమోదం తెలిపింది. మొత్తం రూ.13వేల కోట్ల బైబ్యాక్ ఉంటుంది. వాటాదారుల నుంచి 11.3 కోట్ల షేర్లను రూ.1,150 కొనుగోలు చేస్తుంది. శుక్రవారం నాటి క్లోజింగ్‌తో పోల్చుకుంటే 25 శాతం ప్రీమియం లభిస్తుంది. కాగా శుక్రవారం నాడు ఇన్ఫోసిస్ షేరు రూ. 923.10 వద్ద ముగిసింది.

ఇన్వెస్టర్లు మార్కెట్లకు దూరంగా ఉండటంతో పాటు అమ్మకాల ఒత్తిడి వల్ల నిఫ్టీ బ్యాంకు, ఫార్మా, ఐటి సూచిలు నష్టాల్లో తచ్చాడుతున్నాయని.. దీనికి కారణం ఇన్ఫోసిస్ అని.. ఈ సూచిల్లో ఎలాంటి మార్పులు కనిపిస్తే దాని ప్రభావం రాబోయే ట్రేడింగ్ సెషన్‌లలో వాటి ప్రభావం కనిపిస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

ఇక గ్లోబల్ మార్కెట్ల విషయానికి వస్తే యూరోప్‌లో జరిగిన టెర్రర్ దాడులు కూడాసెంటిమెంట్‌ను దెబ్బతీస్తాయని అంచనా వేస్తున్నారు. దీంతో పాటు ఈ వారంలోనే జాక్సన్ హోల్ ఎకనమీ పాలసీపై ఇన్వెస్టర్లు దృష్టిపెడతారని చెబుతున్నారు. కాగా గత వారం బీఎస్ఈ, నిఫ్టీ వరుసగా 311.09 పాయింట్లు 126.60 పాయింట్లు లాభపడ్డాయి.

ఎన్‌పీఏలో ఎస్‌బీఐ వాటా 27శాతం

• తర్వాతి స్థానం పీఎన్‌బీ

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకుల్లో ఉద్దేశపూర్వక ఎగవేతదారుల్లో అగ్రస్థానంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 27 శాతంలో అన్నీ బ్యాంకుల కంటే ముందుంది. మార్చి 31, 2017 నాటికి సుమారు 1,762 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులు బ్యాంకుకు రూ.25,104 కోట్లు బకాయిలు పడ్డారు. దీంతో బ్యాంకు బ్యాలెన్స్ షీట్‌పై ఒత్తిడి పెరిగింది. రెండవ స్థానంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) ఉంది. 1,120 మంది డిఫాల్టర్ల బకాయి రూ.12,278 కోట్ల వరకు ఉంటుంది. ఈ రెండు బ్యాంకులు కలిపితే మొత్తం మొండిబకాయిల్లో 40 శాతంతో రూ. 37,382 కోట్ల వరకు ఉంటోంది. ఆర్థికమంత్రిత్వశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఉద్దేశ పూర్వక ఎగవేతదారులు బ్యాంకుకు రూ.92,376 కోట్ల వరకు బకాయిపడ్డారని చెబుతోంది. అంతకు ముందు అంటే 2015-16 లో రూ.76,685 కోట్లతో పోల్చుకుంటే బకాయిలు 20.4 శాతం పెరిగాయి. అదే సమయంలో సంవత్సరం ప్రాతిపదికన చూస్తే ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 10 శాతం పెరిగి రూ.8.915 మందికి చేరగా.. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 8,167 మంది ఉన్నారు. మొత్తం 8,915 కేసుల్లో బ్యాంకులు 1,914 కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాయి. వారి నుంచి రూ.32,484 కోట్ల వరకు బ్యాంకులకు బకాయి రావాల్సి ఉంటుంది. 2016-17 ఆర్థిక సంవత్సరం ఎస్‌బీఐ దాని ఐదు అనుబంధ బ్యాంకులు గత ఐదు ఆర్థిక సంవత్సరాల నుంచి రావాల్సిన రూ.81,683 కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. క్రితం ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 41 శాతం పెరిగింది.

ఇదిలా ఉండగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకుల్లో మొండిబకాయిలు రూ.6.41 లక్షల కోట్లకు ఎగబాకాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇవి రూ.5.02 లక్షల కోట్లుగా ఉన్నాయి.



బ్యాంకుల్లో పెరిగిపోతున్న మొండిబకాయిలకు అడ్డకట్ట వేసేందుకు రిజర్వుబ్యాంకు కొన్ని నిబంధనలను కఠినతరం చేసింది. వాటిలో ప్రధానంగా.. ప్రమోటర్ కంపెనీలో హోల్‌టైం డైరెక్టర్ కానని బాధ్యతల నుంచి తప్పించుకోకుండా నిబంధనలు కట్టుదిట్టం చేశాయి. గతంలోని నిబంధనల ప్రకారం నాన్ హోల్‌టైం డైరెక్టర్‌ను ఉద్దేశపూర్వక ఎగవేతదారునిగా ముద్ర వేయడానికి వీల్లేకుండా ఉంది.

రేపే బ్యాంకు ఉద్యోగుల సమ్మె


• బ్యాంకింగ్ సేవలకు అంతరాయం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఉద్యోగులు మంగళవారం నాడు సమ్మె బాటపడుతున్నారు. యూఎఫ్‌బీయు నేతృత్వంలోని అన్నీ యూనియన్‌లు సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ప్రభుత్వం బ్యాంకుల విలీనానికి వ్యతిరేకంగా, ఇతర డిమాండ్లను తీర్చాలని సమ్మెకు దిగుతున్నాయి. ఇప్పటికే పలు బ్యాంకు తమ కస్టమర్లకు సమ్మె గురించి ముందుస్తు సమాచారం అందించాయి.

అయితే ప్రైవేట్ బ్యాంకులు ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కొటక్ మహీంద్రా బ్యాంకులు మాత్రం యధావిధిగా పనిచేస్తాయి. చెక్‌ల క్లియరెన్స్ కాస్తా ఆలస్యం కావచ్చు. ఇక యూనైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయు) గొడుగు కింది తొమ్మిది యూనియన్లున్నాయి. వాటిలో ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరెన్స్ (ఐబాక్) ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంకు వర్కర్స్(ఎన్‌బీడబ్ల్యు)లున్నాయి.

యాజమాన్యానికి - సిబ్బందికి మధ్య రాజీ చర్చలు ప్రధాన కార్మిక కమిషనర్ ముందు విఫలం కావడంతో, గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చింది. ప్రభుత్వం నుంచి బ్యాంకు యాజమాన్యంనుంచి కానీ తమకు ఎలాంటి హామీ లభించలేదని ఐబాక్ ప్రధాన కార్యదర్శి డీటి ఫ్రాంకో చెప్పారు.

తమ డిమాండ్ల పరిష్కారానికి చేసిన అన్నీ ప్రయత్నాలు విఫలం కావడంతో ఈ నెల 22న సమ్మకు దిగాలని యూనియన్ నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.




ఇతర డిమాండ్ల గురించి వివరిస్తూ.. బ్యాంకుల్లో పేరుకుపోతున్న కార్పొరేట్ మొండిబకాయిలను రైటాఫ్ చేయడం, ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై క్రిమినల్ కేసులను నమోదు చేయడం, బకాయిలు వసూలు చేసుకోవడానికి పార్లమెంటరీ కమిటి సిఫారసులు అమలు చేయాలని ఏఐబీఈఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం కోరారు. కార్పొరేట్ మొండిబాకాయిలను భారాన్ని బ్యాంకు కస్టమర్లపై రుద్ది చార్జీలను పెంచారాదని ఆయన సూచించారు. అలాగే బ్యాంక్స్ బోర్డు బ్యూరోను రద్దు చేసి మొండిబకాయిలను వసూలు చేసుకోవడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు టాప్ ఎగ్జిక్యూటివ్‌లను దీనికి బాధ్యులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూఎఫ్‌బీయు గొడుగు కింది సుమారు 10 లక్షల మంది బ్యాంకు సిబ్బంది సభ్యులుగా ఉన్నారని ఆయన వివరించారు. దీంతో పాటు పెద్దనోట్ల రద్దు తర్వాత బ్యాంకులపై పడిన అదనపు వ్యయభారాన్ని ప్రభుత్వం భరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విదేశీ నిల్వలు @ 400 బిలియన్ డాలర్లకు

న్యూఢిల్లీ : వచ్చే నెల సెప్టెంబర్ నాటికి రిజర్వుబ్యాంకు వద్ద విదేశీ మారకద్రవ్యం నిల్వలు 400 బిలియన్ డాలర్లకు చేరుతాయని తాజాగా మోర్గాన్ స్టానీ నివేదికలో వెల్లడించింది. దేశంలోకి విదేశీ పెట్టుబడులు వరదలా రావడంతో పాటు బ్యాంకు రుణాలకు డిమాండ్ తగ్గడంతో విదేశీమారకద్రవ్యం లేదా ఫారెక్స్ నిల్వలు పెరిగిపోయాయని తెలిపింది. 2015 తర్వాత నుంచి విదేశీ మారకద్రవ్యం నిల్వలు జోరందకున్నాయని పేర్కొంది. ఆగస్టు 4న రికార్డు స్థాయిలో విదేశీ మారకద్రవ్యం నిల్వలు 393 బిలియన్ డాలర్లకు చేరాయి. గత నాలుగు వారాల నుంచి కొనసాగుతున్న జోరు ఇలానే కొనసాగితే సెప్టెంబర్ 8, 2017 నాటికి 400 బిలియన్ డాలర్లకు చేరుతాయని మోర్గాన్ స్టాన్లీ నివేదికలో వివరించింది. ఆసియా, ఎక్స్ జపాన్‌తో పోల్చుకుంటే భారత్‌లోనే విదేశీ మారకద్రవ్యం ఎక్కువగా వచ్చిందని... గత 12 నెలల నుంచి చూస్తే ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకద్రవ్యం నిల్వలు ఇబ్బడి మబ్బడిగా పెరిగిపోతున్నాయని తెలిపింది.





విస్తరణ బాటలో ట్రూజెట్

• కొత్తగా 18 రూట్లు • ఏడాది చివరికి 50 విమానాల స్థాయికి

ముంబై : హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ప్రాంతీయ ఎయిర్‌లైన్ ట్రూజెట్ విస్తరణ బాట పట్టింది. కేంద్ర ప్రభుత్వం తాజా స్కీం ఉడాన్ కింద 18 రూట్లను తన ఖాతాలో వేసుకుంది. దీంతో పాటు వచ్చేఏడాది మార్చి నాటికి విమానాల సంఖ్య క ూడా ఎనిమిదికి పెంచుకోవాలనుకుంటోంది. దీంతో ఈ ఏడాది చివరి నాటికి రోజుకు 50 విమానాలు నడిపే స్థాయికి చేరుకుంటుందని కంపెనీకి చెందిన ఉన్నతాధికారి తెలియజేశారు. ప్రస్తుతం రోజుకు 31 విమానాలను నడుపుతోంది. వాటిలో నాలుగు ఉడే దేశ్ కా ఆమ్ నగరిక్ (ఉడాన్) స్కీం కింది నాలుగు విమానాలను నడుపుతోంది. ఎనిమిది రూట్లలో ఐదు ఎటీఆర్ విమానాలను నుడుపుతోందని టర్బోమేగా ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వి ఉమేశ్ తెలిపారు. కేంద్రప్రభుత్వం సామాన్యుడు కూడా విమానాల్లో ప్రయాణించాలనే ఉద్దేశంలో ఉడాన్ స్కీంను తీసుకొచ్చింది. ప్రాంత్రీయ కనెక్టివిటితో పాటు టిక్కెట్ రేటును కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ట్రూజెట్ వద్ద ప్రస్తుతం ఐదు ఎటిఆర్ విమానాలనున్నాయి. వాటిలో నాలుగు విమానాలను మాత్రమే నడుపుతున్నామని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మరో 7-8 విమానాలను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. డిసెంబర్ చివరి నాటికి మొత్తం 50 విమానాలను నడపాలనుకుంటున్నామన్నారు. వచ్చే నెలాఖరునాటికి మొత్తం 18 రూట్లలో ప్రాంతీయ కనెక్టివిటిలో విమానాలు నడుపుతామని ఆయన వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ - కడప, హైదరాబాద్ - నాందేడ్, నాందేడ్- ముంబై రూట్లలో ఉడాన్ స్కీం కింద విమానాలను నడుపుతున్నట్లు ఆయన తెలియజేశారు.

రాబోయే శీతాకాలంలో కొత్త రూట్లతో పాటు కొత్త విమానాలను నడపమని ఆయన స్పష్టం చేశారు. కాగా దేశంలో శీతాకాలం షెడ్యూలు అక్టోబర్ నుంచి మార్చి చివరి వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఆర్‌సీఎస్ మొదటి రౌండ్ బిడ్డింగ్ ట్రూజెట్ మొత్తం 128 రూట్లను కైవసం చేసుకుందని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కంపెనీ బ్రేక్‌ఈవెన్ అవుతుందన్నారు. ప్రస్తుతం కంపెనీ నిర్వహణా లాభం స్థాయికి వచ్చామన్నారు.

లడఖ్‌లో ఇలా కొట్టుకున్నారు!

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. చైనా ప్రయత్నాన్ని భారత సైన్యం తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలోనే ఇరువురి మధ్య రాళ్ల దాడి జరిగింది. దీనిపై ఇరు దేశ సైన్యాధికారులు మరుసటి రోజు సమావేశమై చర్చలు కూడా జరిపినట్లు సమాచారం. ఈ వీడియో గురించి ప్రస్తావించగా, రెండు దేశాలు శాంతిని కొనసాగిస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్‌కుమార్ చెప్పారు. అక్కడ చిన్నపాటి ఘర్షణ జరిగిందన్న రవీశ్, దాడిలో రాళ్లు, ఇనుప కడ్డీలు ఉపయోగించిన విషయంపై స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికే డోక్లామ్ సరిహద్దు విషయంలో రెండున్నర నెలలకు పైగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే.

సీఎం కేసీఆర్‌పై సినిమా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పూర్తి నిడివి గల సినిమా రూపొందుతోంది. సీఎం కేసీఆర్ పాత్రకు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీని ఎంపిక చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణ రాష్ట్ర సాధనకు సీఎం కేసీఆర్ చేపట్టిన ఉద్యమం మొద లుకుని ముఖ్యమంత్రి అయ్యాక ఈ మూడేళ్ల పాలనలో సాధించిన ప్రగతి, చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలను ఈ సినిమాలో పొందుపరుస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, తెలంగాణ సాధనకు కేసీఆర్ వివిధ దశలలో చేపట్టిన ఉద్యమం ఆ ఉద్యమాన్ని ఎలా తీవ్రతరం చేసింది.. పార్లమెంటులో బిల్లు ఎలా ప్రవేశపెట్టింది.. విపక్షాలు ఎలా అడ్డుకున్నది.. రాష్ట్రం సిద్ధించాక జరిగిన పరిణామాలన్నింటినీ ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు తెలియజేయాలని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న వరంగల్‌కు చెంది న మధుర శ్రీధర్‌రెడ్డి నిర్ణయించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉండి అనంతరం ఆ వృత్తికి గుడ్‌బై చెప్పి దర్శకుడిగా అనేక సినిమాలను రూపొందించిన శ్రీధర్‌రెడ్డి కేసీఆర్‌పై చిత్రం నిర్మించాలని గత ఏడాదిన్నర కాలంగా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కేసీఆర్ సినిమాను డాక్యుమెంటరీ చిత్రంగా కాకుండా.. పూర్తి నిడివి గల సినిమాను రూపొందించాలన్నది శ్రీధర్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. దర్శ కుడు శ్రీధర్‌రెడ్డి 2001 నుంచి 2014 వరకు ఉద్యమ సందర్భంలో చోటు చేసు కున్న అనేక పరిణామాలను, సంఘటనలను, వ్యక్తులను, రాజకీయ నాయకులను, ఉద్య మకారులను, విద్యార్థి, ఉద్యోగ సంఘ నేతలను కలుసుకుని వారి నుంచి ఎంతో సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తోంది. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమ చరిత్ర.. ఈ ఉద్యమంలో అసువులు బాసిన వారి వివరాలను కూడా ఈ చిత్రంలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెళ్లిచూపులు సిని మా నిర్మాత రాజ్ కందుకూరి ధర్మపద క్రియేషన్ బ్యానర్‌పై కేసీఆర్ చిత్రాన్ని నిర్మి స్తున్నారు.

ముగిసిన న్యాక్ పర్యటన

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఉస్మానియా యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు ఇవ్వడం కోసం న్యాక్ బృందం పర్యటన మూడు రోజులపాటు కొనసాగింది. యూనివర్సిటీతోపాటు పలు కాలేజీల్లోనూ బృందం పర్యటించింది. 17 నుంచి 19 వరకు బృందం పర్యటించింది. గత రెండు నెలలుగా యూనివర్సిటీ అధికారులు న్యాక్ గుర్తింపు కోసం అహర్నిశలు శ్రమించారు. యూనివర్సిటీకి మంచి గ్రేడు వస్తుందని ఆశిస్తున్నట్టు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్ రామచంద్రం తెలిపారు. న్యాక్ బృందం పర్యటన కోసం శ్రమించిన అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. న్యాక్‌బృందం తన నివేదికను త్వరలోనే సమర్పించనుంది. నివేదిక ఆధారంగా యూనివర్సిటీకి గ్రేడింగ్ ఇవ్వనున్నారు.

సినిమాకు వద్దంటే..కాలవలో దూకింది

అమరావతి, ఆంధ్రప్రభ : భర్త సినిమాకు తీసుకువెళ్లలేదని ఓ భార్య కాలువలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన విజయవాడలో చోటుచేసుకుంది. విజయవాడ నగరంలోని వాంబేకాలనీలో నివాసం ఉండే కొలుపూరు రాజారెడ్డి, తిరుపతమ్మలకు నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. ఈ క్రమంలో ఆదివారం తిరుపతమ్మ, రాజారెడ్డి విజయవాడలోని అలంకార్ సెంటర్‌కు పని నిమిత్తం వచ్చారు. అయితే ఈ సందర్భంలో తిరుపతమ్మ సినిమాకు తీసుకువెళ్లమని తన భర్త రాజారెడ్డిని అడిగింది. దీనికి తరువాత వెళదామని రాజారెడ్డి సమాధానం ఇవ్వటంతో అలిగిన తిరుపతమ్మ పక్కనే ఉన్న రైవస్‌కాలువలో దూకింది. దీంతో ఒక్కసారిగా నిర్ఘాంతపోయిన రాజారెడ్డి వెంటనే తేరుకుని భార్యను రక్షించేందుకు కాలువలోకి దూకాడు. అయితే భార్యను కాపాడాలన్న తొందరలో రాజారెడ్డి తనకు ఈత రాదన్న విషయాన్ని మరచిపోయాడు. దీనికి తోడు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఇరువురూ కాలువలో కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ శ్రీనివాసరావు గుర్తించి వెంటనే కాలువలో దూకి మునిగిపోతున్న భార్యా భర్తలు ఇద్దరినీ కాపాడి ఒడ్డుకు చేర్చాడు. అనంతరం పోలీసులు వీరు ఇరువురిని విజయవాడ జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి. రమణకుమార్ ముందు హాజరు పరిచారు

ఏపీలో సంక్షేమం ఇక పారదర్శకం


అమరావతి, ఆంధ్రప్రభ : **ఆన్‌లైన్‌లో లబ్దిదారుల వివరాలు..** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్గాల ప్ర జలసంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ. 10వేల ఆదాయం వచ్చేలా రుణాలు మంజూరు చేసి చేయూతనందించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇందులో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిజమైన లబ్దిదారులకు ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో ఆన్‌లైన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రుణానికి దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి యూనిట్ గ్రౌండ్ అయ్యే వరకు అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయనుంది. ఇప్పటికే ఎస్సి, ఎస్టీ, బిసి , మైనార్టీ , కాపు వర్గాలకు చెందిన పేదలకు రుణాలు మంజూరు చేయడంతో పాటు వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచింది. అంతేకాకుండా లబ్దిదారులు ఒక యూనిట్‌ను నెలకొల్పే వరకు అవసరమైన చర్యలు తీసుకుంటుంది. ఆన్‌లైన్ బెన్ఫిషరీ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.

ఉనికే లేనిచోట గెలుపే లక్ష్యంగా

"ఆపరేషన్ దక్షిణ్ భారత్"

విస్తృత వ్యూహాలతో బీజేపీ ముందడుగు

- టార్గెట్ 350 ప్లస్‌తో ప్రచారం
- బలం లేని చోట బలోపేతమే లక్ష్యం
- కర్ణాటకలో అధికారం కోసం ఎత్తులు
- తెలంగాణలో పుంజుకునేందుకు చర్యలు
- నెలాఖరున ఏపీకి బీజేపీ చీఫ్



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : 2019 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ దక్షిణ్ భారత్ ప్రారంభించింది. అసలు పట్టు లేని రాష్ట్రాల్లో ఖాతా తెరవడమే కష్టమనుకునే పరిస్థితుల్లో బీజేపీ భారీ లక్ష్యాన్ని నిర్దే శించుకుంది. ఆ దిశగా పార్టీ శ్రేణుల్ని పరుగులు తీయి స్తోంది. 'టార్గెట్ 350 ప్లస్' పేరుతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ఇంత వరకు పార్టీకి పెద్దగా బలం లేని రాష్ట్రాల్లోనూ గెలవాలి. అప్పుడే పార్టీ బలంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కారణంగా సీట్లు తగ్గినా, ఆ మొత్తం సీట్ల ను పట్టు లేని రాష్ట్రాల నుంచి భర్తీ చేసే అవకాశం ఉంటుంది. బహుముఖ వ్యూహం, విస్తృత ప్రణాళికలతో ముందుకెళ్తున్న బీజేపీ ఈ క్రమంలో బీజేపీకి పట్టు లేని దక్షిణాది రాష్ట్రాలపై ప్రధా నంగా కన్నేసింది.

2014 ఎన్నికల ఫలితాలను పరిశీలించినప్పుడు బీజేపీ ఓడిపోయిన దాదాపు 130 స్థానాల్లో రెండో స్థానంలో ఉంది. ఈ నియోజకవర్గాలపై దృష్టి కేంద్రీకరించి 2019లో గెలు పొందడమే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణుల్ని ఉత్తేజపరిచింది. పార్టీ అధినేత అమిత్ షా స్వయంగా ఈ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. కేవలం ఢిల్లీ స్థాయి వ్యూహాలతోనే సరిపెట్టకుండా క్షేత్రంలో బూత్ స్థాయి వరకు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహరచన చేస్తున్నారు. ఈ తరహా మైక్రోలెవెల్ ప్లానింగ్ వల్ల అనుకున్న ఫలితాలు సాధించవచ్చని అధినేత భావిస్తున్నారు. పైపెచ్చు పార్టీలో ప్రతి ఒక్కరికి బాధ్యతలు అప్పగించడం వారిలో నూత నోత్తే జాన్ని నింపుతుంది. ఓడిపోయి రెండో స్థానంలో నిలిచిన సీట్లలో కనీసం సగమైనా గెలుచుకుంటే చాలా పెద్ద విజయం సాధించినట్టేనని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

ద్వితీయస్థానంలో నిలిచిన స్థానాల్లో అమలు చేసే వ్యూహాలు ఒకెత్తయితే, అసలేమాత్రం ఉనికి లేని చోట గెలు పొందడం అత్యంత సవాళ్లతో కూడిన లక్ష్యం. ఈ దిశగానూ అమిత్ షా పార్టీ శ్రేణుల్ని సమయాత్తపరుస్తున్నారు. బీజేపీకి బలం లేని రాష్ట్రాల జాబితాను ఓసారి పరిశీలిస్తే, ఒక్క కర్ణాటక మినహాయించి మొత్తం దక్షిణాది రాష్ట్రాలు అని చెప్పుకోవచ్చు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఆ పార్టీకి అసలు ఉనికే లేదు. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీ య పార్టీలతో కలిసి పోటీ చేసి ఒకట్రెండు సీట్లు సాధిం చినా అవి ఆ పార్టీ ఉనికి చాటడానికి తప్ప బలం చాటడానికి మాత్రం కాదు. దక్షిణాదితో పాటు తూర్పు తీర రాష్ట్రాల్లోనూ బీజేపీకి పెద్దగా బలం లేదు. ఒడిషా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఇన్నాళ్లూ ద్వితీయ స్థానంలో ఉన్న రాజకీయ పార్టీలను పక్కకునెట్టి ఆ స్థానాన్ని ఆక్రమించుకుంటోంది. 2019 నాటికి స్థానిక ప్రభుత్వాల మీద ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకతను కలుపుకుని ఇక్కడ గతం కంటే వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించడంపై బీజేపీ కన్నేసింది. దక్షిణాదిలో కేరళ రాష్ట్రంలో పార్టీ గ్రామస్థాయి వరకు విస్తరించుకుంటూ వెళ్తోంది. హత్యా రాజకీయాలకు భయపడకుండా తమ శ్రేణులు పనిచేస్తున్నాయని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు వ్యాఖ్యానించారు. ''కమ్యూనిస్టులు ఉన్న ప్రతిచోటా హత్యా రాజకీయాలున్నాయి. ఆహింసే వారిని ప్రజలకు దూరం చేసిం ది. భవి ష్యత్తులోనూ దూరం చేస్తుంది. బెంగాల్ అయినా, మరెక్కడైనా సరే.. ఇదే రకం ఫలితాలను వారు చవిచూడాల్సి వస్తుంది" అని ఆయన అన్నారు. ఆర్ ఎస్ఎస్ సైతం అదే తరహాలో హింసకు పాల్పడుతుందన్న కథనాలపై స్పందిస్తూ.. ''ఆర్ఎస్ఎస్ కేవలం కేరళలోనే కాదు, దేశంలో ప్రతి చోటా ఉంది. ఎక్కడా కనిపించదని హింస అక్కడే కనిపిస్తుందా? ఇది కేవలం ప్రోపగండా మాత్రమే" అని బదులిచ్చారు.

తమిళనాట సవాళ్లతో కూడిన అవకాశాలున్నాయి

తమిళనాడు విష యాని కొస్తే.. ప్రస్తుతం అన్నా డీఎంకే విలీనంపై బీజేపీ దృష్టి పెట్టింది. దాదాపు మరో నాలుగేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించాల్సిన చోట బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ద్రవిడ రాజకీయ పార్టీలు తప్ప జాతీయ పార్టీలకు ఏ మాత్రం చోటు కల్పించని తమిళనాట, అక్కడి ప్రజల మనసు గెలుచు కునేందుకు ఏది చేయడానికైనా సిద్ధంగా ఉంది. పైపెచ్చు అన్నా డీఎంకేకి పోటీగా డీఎంకే నిలబడే పరిస్థితి లేదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. స్టాలిన్ నేతృత్వంలో పార్టీ ఒక్కసారి కూడా ఎన్నికలకు వెళ్లకపోవడమే ఇందుకు నిదర్శమని, స్టాలిన్ కూడా తనను తాను నిరూ పించు కునే ప్రయ త్నమేదీ ఇప్పటి వరకు చేయలే దని వారు వ్యాఖ్యానిస్తున్నారు. తద్వారా అక్కడ రాజీయ శూన్యత ఏర్పడిందని, అ ది తమకు సవాళ్లతో కూడిన అవకాశాలు కల్పిస్తుందని వారు వివరిస్తున్నారు.

నెలాఖరున ఏపీకి అమిత్ షా

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతకాలం పార్టీని విస్తరిం చడానికి ఉన్న 'అడ్డంకులు' తొలగి పోయాయని ఆ పార్టీలో సీని యర్ నేతలు భావిస్తున్నారు. ఇకపై పరు గులు తీయిం చడమే మిగిలిందని అంటు న్నారు. పొత్తుల విషయం ఎన్నికల సమ యంలోనే తప్ప పార్టీ కార్యక్రమాలకు పొత్తులకు సంబంధం లేదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తుంటే ఏపీలో బీజేపీ స్వయంగా ఎదగాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఈ దిశగా కార్యకర్తల్ని, పార్టీ శ్రేణుల్ని ఉత్తేజపరిచేందుకు ఈనెలా ఖరున పార్టీ అధినేత అమిత్ షా ఆంధ్రప్రదేశ్‌లో 3 రోజుల పాటు పర్యటిం చేందు కు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో జరిగే పర్యటనలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుణ్ణి ప్రకటిస్తారని తెలుస్తోంది. కన్నా లక్ష్మీ నారాయణ, సోము వీర్రాజుతో పాటు ఒకరిద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ప్రస్తు త పార్టీ అధ్యక్షుడు కంభంపాటి హరి బాబును కేంద్ర సహాయ మంత్రిగా తీసుకుంటారు.

అప్పుడలా .. ఇప్పుడిలా..

ఇదిలా ఉంటే బీజేపీ ఇంతకు ముందు వేరు, ఇప్పుడు వేరు అంటున్నారు ఆ పార్టీలో కొందరు సీనియర్ నేతలు. కారణం ఇప్పుడు మోడీ - అమిత్‌షా ద్వయమే అంటున్నారు. వీరిద్దరి స్వభావం గత నాయకులకు పూర్తి భిన్నమని, పార్టీ కోసం ఎంత రిస్కు తీసుకోడానికైనా వెనుకాడరని అంటున్నారు. వారి స్వభావానికి తగ్గట్టే మిగతా నాయకులు కూడా పరుగులు తీయాల్సిన పరిస్థితులున్నాయని చెబున్నారు. ''రాజకీయ పార్టీ రాజకీయాలే చేస్తుంది. ఆ రాజకీయాలే పార్టీ గెలుపోటములను నిర్ణయిస్తాయి. ఈ క్రమంలో ఇతర పార్టీల్లోని గెలుపు గుర్రాలక ు స్థానం లేదన్న గత సాంప్రదాయాలకు ఇప్పుడు చోటు లేదు. ఎవరైనా సరే బీజేపీలో చేరవచ్చు. చేరినవారిని మా సిద్ధాంతాలకు అనుగుణంగా మలచుకుంటాం, అదేమంత పెద్ద సమస్య కాదు" అని జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి కొత్త నేతలపై ఆకర్ష్ మంత్రం జపించడంలో ఏమాత్రం వెనుకాడబోమని చెబుతున్నారు. ఇది కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం చేయలేదు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన అనేక మంది నేతలను బీజేపీలో చేర్చుకున్న విషయం గమనార్హం. తద్వారా ఆయా నాయకులకు వ్యక్తిగతంగా ఉన్న ఇమేజి పార్టీని విస్తరించడంలో ఉపయోగపడుతుందని బీజేపీ భావిస్తోంది.

దక్షిణాదిలో బీజేపీ ఎక్కువగా ఆశలు పెట్టుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. అందుక్కారణం ఇక్కడ బీజేపీకి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. 4 శతాబ్దాలుగా నైజాం పాలనలో ఉన్న తెలంగాణలో రజాకార్ల అరాచకాలు, ఆ గాయాలు ఇప్పటికీ ఉన్నాయని బీజేపీ భావిస్తోంది. రజాకార్ల అకృత్యాల నుంచి విముక్తి లభించిన తేదీ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా బీజేపీ ప్రతియేటా నిర్వహిస్తోంది. అయితే అధికార పార్టీ మైనారిటీ ఓట్ల వేటలో విమోచన దినం నిర్వహించకపోవడం తమకే లాభిస్తుందని బీజేపీ అంచనా వేస్తోంది. అమిత్ షా తెలంగాణ రాష్ట్ర పర్యటనలో రజాకార్లకు సంబంధించిన అంశాలపైనే ఎక్కువగా ఫోకస్ చేయడం

రజాకార్లే ప్రచారాస్త్రం .. 7 సీట్లు గెలుపే లక్ష్యం

ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ అంశంతో ఓటర్ల భావోద్వేగాలు రెచ్చగొట్టడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ వ్యూహాలకు చెక్ పెట్టాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.రజాకార్ల అంశంతో పాటు ఎన్నికల సమయంలో అవినీతి, అక్రమాలు కీలకాంశాలుగా మారతాయని బీజేపీ భావిస్తోంది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేసే వేల కోట్ల రూపాయల ఖర్చులో అనేక అక్రమాలు, భారీ అవినీతి చోటుచేసుకుంటుందని బీజేపీ నేతలు చెబు తున్నారు. ఎన్నికల సమయంలో వీటిని ప్రచారాస్త్రాలుగా ఉప యోగించుకుంటామని చెబుతున్నారు.

ఉగ్రవాదం అంతమే లక్ష్యం

వీహెచ్‌పీ అగ్ర నేత ప్రవీణ్ తొగాడియా



హైదరాబాద్,ఆంధ్రప్రభ : 'ప్రపంచంలో ఉగ్రవాదులను, జీహాదీలను అంతం చేయడమే హిందవుల లక్ష్యం. ఆయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగే వరకు విశ్రమించం. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం ' అని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా తెలిపారు. రామజన్మభూమి కోసమే పోరాటం చేస్తున్నామని, కేవలం రామ మందిరం కోసం కాదని ఆయన పేర్కొన్నారు. కశ్మీర్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. భారత సైనికులపై ముస్లింలు రోజు దాడులు చేస్తున్నా ఏం చేయలేకపోతున్నారని ప్రవీణ్ తొగాడియా ఆందోళన వ్యక్తం చేశారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలో జరుగుతున్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. ఈ సమావేశాల్లో విహెచ్‌పీ అంతర్జాతీయ అధ్యక్షుడు రాఘవరెడ్డితోయ పాటు పలువురు నేతలు హాజరై మాట్లాడారు. దేశంలో 19 కోట్ల మంది హిందువుల ఆకలితో అలమటిస్తున్నారని ఈ సందర్భంగా తొగాడియా తెలిపారు. 10 కోట్ల హిందూ యువతకి ప్రత్యేక ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేవలం ముస్లింలకు ఉపాధి అకాశాలు కల్పిచడం సరికాదన్నారు. ముస్లింలకు ఏర్పాటు చేసినట్లే హిందూ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, మంచి విద్యను అందించాలన్నారు. దేశంలో గోహత్యలు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఎక్కువగానే జరిగినా ఇక్కడి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. గో హత్య చేసే ముస్లింలను ప్రభుత్వాలు ఏమనవని, వాటిని నిరోధించాలని ఆందోళన చేపట్టే భజరంగ్‌దళ్ కార్యకర్తలపై మాత్రం కేసులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మైనార్టీ రిజర్వేషన్లు తెలంగాణలోనే అమలవుతున్నాయని వీహెచ్‌పీ అంతర్జాతీయ అధ్యక్షుడు రాఘవరెడ్డి అన్నారు. ఇక్కడ అడ్డుకుంటే దేశ వ్యాప్తంగా అడ్డుకోవచ్చన్నారు. శివరాత్రి పండుగ రోజున అన్ని సినిమా థియేటర్లలో భక్తి సినిమాలే ప్రదర్శించాలని ఆయన సూచించారు. భజరంగ్‌దళ్ అఖిలభారత అధ్యక్షుడు మనోజ్ వర్మ మాట్లాడుతూ ఆయోధ్య కవరసేవ జరిగిన 25 వేళ్ల తర్వాత ఇప్పుడు ఫలితం చూడబోతున్నామని పేర్కొన్నారు. హిందువుల ధర్మరక్షణ, గో సంరక్షణలో ఇబ్బందులు ఎదురవుతాయని, ఐనా పట్టువదల కుండా ధర్మం కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ రాజ్యం ఏర్పడే వరకు భజరంగ్‌దళ్ పోరాడుతుందన్నారు. సింగపూర్, మలేషియా దేశాలు హిందూ ధర్మాన్ని కాపాడుతున్నందునే అక్కడి పాలకులు ఉగ్రవాదాన్ని అణిచివేస్తున్నారని వివరించారు.

ఏపీ రాజధానిలో 8 స్టార్ హోటళ్లు

అమరావతి, ఆంధ్రప్రభ : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పలు ప్రపంచ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే విట్, ఎస్సారెమ్, అమృతమయిలు తమ సంస్థలను స్థాపించగా మెడ్ సిటీ, కింగ్స్‌హాస్పిటళ్లకు శంకుస్థాపనలు జరిగాయి. పలు అంతర్జాతీయ సంస్థలు కూడా త్వరలో శంకుస్థాపన చేసుకోబోతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా రాజధాని ప్రాంతంలో స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈనేపథ్యంలోనే అమరావతి రాజదానిలో తొలి దశలో ఎనిమిది స్టార్ హోటళ్లు నిర్మించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్‌డీఏ) రాజధానిలో స్టార్ హోటళ్ల నిర్మాణానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తూ టెండర్ ప్రకటన విడుదల చేసింది. దీనిలో రెండు 5స్టార్, రెండు 4స్టార్, నాలుగు 3స్టార్ హోటళ్ల ఏర్పాటుకి సీఆర్‌డీఏ టెండర్లు ఆహ్వానించింది. 5స్టార్ హోటళ్ కి 4ఎకరాలు, 4స్టార్ హోటళ్ కి రెండు ఎకరాలు, 3స్టార్ హోటళ్ కి ఎకరం భూమి చొప్పున కేటాయిస్తామని సీఆర్‌డీఏ పేర్కొంది. అదేవిధంగా వీటికి ఇచ్చే ఎకరం ధరను రూ.3కోట్లుగా సీఆర్‌డీఏ నిర్ణయించింది. గతంలో రాజధానిలోని స్టార్ హోటళ్లకి సీఆర్‌డీఏ టెండర్లు పిలిచినప్పటికీ భూమి ధర ముందే నిర్ణయించకుండా ఎవరు ఎక్కువ కోడ్ చేస్తే వారికి భూమి కేటాయించే ప్రాతిపదిక ఆహ్వానించింది. దానికి పెద్దగా స్పందన రాకపోవటంతో స్టార్ హోటళ్ల భూమి కేటాయింపు విధానంలో మార్పులు చేసి భూమి ధర ముందుగానే నిర్ణయించి టెండర్లు ఆహ్వానించింది. భూమీ కేటాయింపుపై పలు అంశాలను పరిగణలోకి తీసుకోనుంది. ముఖ్యంగా గతంలో ఇలాంటి ప్రాజెక్ట్ లు అభివృద్ధి చేయటంపై నిర్వహణల పరంగా ఆయా సంస్థలకున్న అనుభవం, ఏయే సంస్థలతో వారికి అవగాహన, బ్రాండింగ్ వంటి అంశాలను అర్హతలుగా నిర్ణయించింది. టెండర్లు దరఖాస్తు చేసిన సంస్థలకు ఈమూడు ఆంశాల వారిగా మార్కులు వేసి ఎక్కువ మార్కులు వచ్చిన సంస్థలకు స్థలాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టెండర్లు పిలిచిన ఎనిమిది స్టార్ హోటళ్లలో మూడింటిని పరిపాలన నగరంలో నిర్మించాలని, మిగితా వాటిని ప్రతి కేటగిరీలో ఒకటి చొప్పున స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన ఐదు స్టార్ హోటళ్లకు రాజధానిలో వేర్వేరు ప్రాంతాలలో స్థలాలు కేటాయిస్తారు.

టీడీపీ నేతలపై గులాబీ గురి


పట్టున్న నేతల కోసం మరోవిడత ఆకర్ష్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆపరేషన్ ఆకర్ష్‌తో తెలంగాణ టిడిపి అగ్రనాయక త్వాన్ని తన వైపుకు తిప్పుకున్న టిఆర్ఎస్ ఇపుడు.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాల్లో అక్కడక్కడా బలం ప్రోదిచేసుకున్న, నియోజకవర్గాల్లో పట్టున్న నేతలపై గురిపెట్టింది. ఇందుకోసం మరో విడత ఆకర్ష్‌కు రంగం సిద్దం చేస్తోంది. టిఆర్ఎస్ ఆక ర్ష్ మంత్రానికి ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలోని జడ్పీచైర్‌పర్సన్, డిసిసిబి చైర్మన్ సహా జిల్లాలోని మెజారిటీ నాయకత్వాన్ని తీసుకుని రాగా, మొత్తం టిడిపికి చెందిన 12మంది ఎమ్మెల్యేలు వివిధ సందర్భాల్లో కెసిఆర్ ఇచ్చిన పునరేకీకరణ పిలుపుకు స్పందించి కారెక్కారు. సనత్‌నగర్ నుండి టిడిపి అభ్యర్థిగా గెలిచిన తలసాని శ్రీనివాసయాదవ్ ప్రస్తుతం రాష్ట్రకేబినెట్‌లో సినిమాటోగ్రఫీ, పశుసంవర్ధక శాఖా మంత్రిగా ఉన్నారు. తొలుత ఎమ్మెల్సీగా.. తర్వాత పాలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావు రోడ్లుభవనాల శాఖా మంత్రిగా ఉన్నారు. ఇక టిడిపి శాసనసభాపక్ష నేతగా ఉండి కారెక్కిన పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంత్రి పదవి వస్తుందని ప్రచారం జరిగినా, అది జరగలేదు. టిడిపికి చెందిన 12మంది ఎమ్మెల్యేలు కారెక్కగా.. ప్రస్తుతం ఆ పార్టీకి ముగ్గురు సభ్యులు ఉన్నారు. తొలివిడత ఆకర్ష్‌లో ఎమ్మెల్యేలు, జడ్పీచైర్మన్‌లు, డిసిసిబి చైర్మన్‌లు, మునిసిపల్ చైర్మన్లపై గురిపెట్టిన టిఆర్ఎస్.. ఇపుడు రెండోవిడత ఆకర్ష్ కోసం నియోజకవర్గాల్లో బలమైన పట్టున్న నాయకులపై కన్నేసింది. తొలివిడత ఆకర్ష్ పూర్తయ్యాక.. కొన్ని నియోజకవర్గాల్లో ఆక ర్షణీయ కొత్త నాయకత్వం పుట్టుకురాగా, మరికొన్ని చోట్ల ప్రజల్లో పరపతి ఉన్న మాజీ ఎమ్మెల్యేలు క్రియాశీలం అయ్యారు. ఇలాంటి నేతలను రెండోవిడత ఆకర్ష్ కోసం టిఆర్ఎస్ గురిపెట్టింది. ఇటీవల ఆదిలాబాద్‌కు చెందిన మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను టిఆర్ఎస్ గూటికి లాక్కుని షాక్ ఇచ్చింది. ఇదే తరహాలో ములుగుకు చెందిన సీతక్కతో పాటు ప్రజల మధ్యే ఉంటూ పట్టుపెంచుకున్న నేతలపై టిఆర్ఎస్ దృష్టి సారించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ములుగు ఎమ్మెల్యేగా ప్రస్తుత రాష్ట్రమంత్రి అజ్మీరా చందూలాల్ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆయనపై పలు ఆరోపణలు , ఫిర్యాదులు సిఎంకు చేరాయి. ఆరోగ్యసమస్యలను కూడా అధిష్టానం పరిశీలిస్తోంది. ఈ నేపథ్యంలో సీతక్కను టిఆర్ఎస్‌లోకి తీసుకొస్తే ప్రయోజనం ఉంటుదన్న కోణంలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పెద్దప ల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఆ నియోజకవర్గంలో ఉన్న పరిచయాల దృష్ట్యా పార్టీకి ఉపయోగం జరుగుతుందని టిఆర్ఎస్ ముఖ్యులు భావిస్తున్నట్లు సమాచారం. వీరితో పాటు భూపాలపల్లి టిడిపి నేత గండ్రసత్యనారాయణ పై కూడా టిఆర్ఎస్ దృష్టిపెట్టినట్లు సమాచారం. నేతలతో సంప్రదింపుల పర్వానికి కొందరిని ఎంపికచేసినట్లు ప్రచారం జరుగుతోంది. టిడిపి నేతలతో మంచి పరిచయాలు, ముఖ్యమంత్రితో సాన్నిహిత్యం ఉన్న తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాజకీయ వ్యవహారాల్లో ఆరితేరిన మంత్రి హరీష్‌రావు రెండో విడత ఆపరేషన్ ఆకర్ష్‌పై దృష్టి పెట్టినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

విమోచన సభకు సిద్ధం కావాలి

- సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు జిల్లా కేంద్రాల్లో సభలు
- బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్,ఆంధ్రప్రభ : సెప్టెంబర్ 17న నిర్వహంచే తెలంగాణ విమోచన సభను విజయవంతాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని బీజేపీ పదాధికారులు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈసభకు కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతున్నందున.. పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, తద్వారా నిజాం ప్రభుత్వంలోని అరాచకాలను ప్రజలకు వివరించే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి దత్తాత్రేయ, పార్టీ ఎల్పీ నేత కిషన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, పార్టీకి చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానంగా తెలంగాణ విమోచన దినోత్సవంపై చర్చించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సీఎం చంద్రశేఖర్‌రావు చేసిన ప్రసంగాలు, ఇచ్చిన హామీలపై చర్చించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన మాటలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఆ హామీలు ఎందుకు విస్మరిస్తున్నారనే అంశాన్ని ప్రజలకు వివరించాలని నిర్ణయానికి వచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు పాత 10 జిల్లాల కేంద్రాల్లో ముందుగా సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ తర్వాత నగరంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని నిర్ణయించారు. జిల్లాల సభలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌తో పాటు కేంద్ర మంత్రులు నితీన్‌గడ్కరి, బండారు దత్తాత్రేయ, హన్స్‌రాజ్ గంగారామ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు రాంమాధవ్, మురళీధవర్‌రావులు హాజరవ్వడం వల్ల పార్టీ కేడర్‌తో పాటు ప్రజల్లో మరింత ఉత్సాహం వస్తుందని అభిప్రాయానికి వచ్చారు. పార్టీ పోలింగ్ బూత్ కమిటీలను త్వరగా భర్తీ చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీ మెప్పు కోసమే సెప్టెంబర్ 17ను సీఎం కేసీఆర్ పక్కన పెట్టారని విమర్శించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర సమరయోధులను గుర్తించడంలో విఫలమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే వరకు పోరాటం చేస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక అధికారికంగా నిర్వహిస్తామని ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పర్యటనలోపు పార్టీ పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు.

దశల వారీగా పోరాటాలు

లోక్‌సత్తా అధ్యక్షుడు రవీందర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రం పరిధిలో అక్టోబర్ రెండు నుంచి లోక్‌సత్తా పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నందిపేట రవీందర్ వెల్లడిం చారు. ఆదివా రం లోక్‌సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికను నిర్ణయించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ జిల్లాల వారీగా పర్యటనలు చేయాలని , జిల్లాల్లో సమస్యలు గుర్తిచి వాటిపై పోరాటాలు చేయాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా కమిటీల ఏర్పాటు, అక్టోబర్2నుచి సభ్యత్వ నమోదు, అక్టోబర్ నెలలో నిర్వహించబోయే పార్టీ వార్షికోత్సవ సభ ఏర్పాట్లు, జేపీ నిర్వహించబోయే జనచైతన్యయాత్రకు సంబంధించి ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను ఈ సమావేశంలో నిర్ణయిం చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌తో పాటు అల్లేని నిఖిల్, జన్నేపల్లి శ్రీనివాసరెడ్డి, బాలస్వామి నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శరవేగంగా భగీరథ

రెండు నెలల్లో పూర్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్టు తుది దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీంట్లో భాగంగానే నీటిని పంపింగ్ చేసేందుకు మోటారు పంపుల గ్రౌండింగు ప్రక్రియ వడివడిగా సాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెగ్మెంట్లల్లో అధిక హార్స్ పవర్ సామర్థ్యం ఉన్న మోటార్లు అవసరమని గ్రామీణ తాగునీటి సరఫరాశాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజనీరింగు అధికారులు అంచనా వేశారు. ఈ మోటారు పంపులను తయారు చేసే పనులను దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కిర్లోస్కర్, ఫ్లోమోరు, మటిరాఫ్లేట్, విల్లో కంపెనీలకు ఆర్‌డబ్ల్యూఎస్ అప్పగించిన విషయం తెలిసిందే. దీంట్లో అయా కంపెనీలు నాల్గు ప్యాకేజీలకు సంబంధించిన మోటారు పంపులను ఇప్పటికే సరఫరా చేసినట్టు సమాచారం. వీటిని సెప్టెంబర్ నెలాఖరులోగా గ్రౌండ్ చేసే విధంగా ఇంజనీర్లు కసరత్తు చేస్తున్నారు. సెప్టెంబర్‌లో గ్రౌండింగు పూర్తయితేనే డిసెంబర్‌లోగా తాగునీటిని సరఫరా చేసేందుకు వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. మోటారు పంపులు తయారు చేసే యూనిట్లను ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఇప్పటికే



సందర్శించినట్లు తెలిసింది. .రాష్ట్రవ్యాప్తంగా పంపుసెట్ల సామర్థ్యాన్ని బట్టి నాల్గు ప్యాకేజీలుగా విభజించినట్లు తెలిసింది. మహబూబ్‌నగర్ ఒక ప్యాకేజీ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలు కలిపి రెండో ప్యాకేజీ, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలు కలిపి మూడో ప్యాకేజీ, మెదక్, నల్గొండ జిల్లాలు కలిపి నాల్గో ప్యాకేజీగా ఇంజనీర్లు విభజించారు. నాల్గు ప్యాకేజీలను కూడా అయా వర్క్ ఏజెన్సీలకు ప్రభుత్వం అప్పగించింది. దీంతో పనుల్లో జాప్యం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. 4ప్యాకేజీల్లో సూమారు 2052 మోటారు పంపులు అవసరమని ఇంజనీరింగు అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఈ పంపుసెట్లకు రూ.600కోట్లు ఖర్చు కాగలదని తెలుస్తోంది. దీన్నిబట్టి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రకటించినట్లు డిసెంబర్‌లోగా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

నాణ్యతమైన పంపుసెట్లకే ప్రాధాన్యత: సీఈ

మిషన్ భగీరథ ప్రాజెక్టుకు నాణ్యమైన మోటారు పంపుసెట్లను బిగించేందుకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పంపుసెట్ల తయారీ యూనిట్ల వద్దకు వెళ్లి ఇప్పటికే తాము మోటార్ల తయారీని పర్యవేక్షించామని తెలిపారు. మరోసారి ఈనె 24న కిర్లోస్కర్ కంపెనీ వాడీ యూనిట్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత అమ్మదాబాద్ యూనిట్‌లో తయారవుతున్న పంపుసెట్లను కూడా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పంపుసెట్ల ప్రక్రియను రెండునెలల్లోగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.

త్వరలో కార్మిక చట్టాల సంస్కరణలు

కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ



హైదరాబాద్,ఆంధ్రప్రభ : సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేంద్ర కార్మిక ఉపాధిశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ హామీఇచ్చారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కార్మిక చట్టాల సంస్కరణలు తీసుకొస్తామని దత్తాత్రేయ చెప్పారు. ఎన్టీపీసీ కార్మికుల సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో మంత్రి దత్తాత్రేయను బీఎంఎస్, ఏఐటీయూసీ, ఇఫ్టూ, సీఐటీయూ, నాయకులు పులి రాజారెడ్డి, పెద్దపల్లి గట్టయ్య, సత్యనారాయణ, వెంకన్న, శంకర్, యూకుబ్‌అలీ తదితరులు కలిసి సన్మానించారు. అంతకు ముందు బీజేపీ అనుబంధ సంఘమైన బీఎంఎస్ సమావేశంలో కూడా కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. కార్మికులకు పనికి సమాన వేతనం అందడం లేదని గత ప్రభుత్వాల హయాంలో ఫిర్యాదులు వచ్చాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఎన్టీపీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సింగరేణిలోకి 15 వేల మంది కార్మికులకు కనీసం వేతనం అమలుకు కేంద్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసినందుకు మంత్రి దత్తాత్రేయకు కార్మిక సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈఎస్ఐ, బోనస్, జాతీయ సెలవులు, పని దినాలు, పని గంటలు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు అమలు చేయాలని కార్మిక సంఘాల నేతలు మంత్రిని కోరారు.

రాజీవ్ ఆశయ సాధనే లక్ష్యం

టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్,ఆంధ్రప్రభ : దేశంలో లౌకిక వాదానికి ప్రమా దం ఏర్పడిందని టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గా బతికే దేశ ప్రజల మధ్య కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రకాలుగా చిచ్చు పెడుతోం దని ఆయన మండిపడ్డారు. దేశం కోసం గాంధీ కుటుంబ త్యాగాలు చేసిందని, రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోపం ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజీవ్ దేశం కోసమే కాకుండా ప్రపంచ శాంతి కోసం పని చేశారని, శ్రీలంక టెర్రరిస్టుల చేతిలో రాజీవ్ ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో రాజీవ్‌గాంధీ 73వ జయంతి ని నిర్వహించారు. అంతకుముందు, సోమాజిగూడలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ దేశ ప్రజలను విభజించి పాలించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. గాంధీ కుటుంబం ప్రాధాన్యతను తగ్గించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి సేవాదళ్ చైర్మన్ కనుకుల జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించగా మండలిలో విపక్షనేత షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీలు హను మంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, మాజీ మంత్రి దానం నాగేం దర్, టీ పీసీసీ ఉపాధ్యక్షుడు కుమార్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, పార్టీ నేతలు నిరంజన్, అనిల్‌కుమార్‌యాదవ్ హాజరై మాట్లాడారు.

కేసీఆర్‌కు అవార్డు

మిలీనియం జోక్




హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు 'వ్యవసాయ లీడర్ అవార్డు ' ఇవ్వడం మిలీనియం జోక్ అని టీ పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి దాసోజ్ శ్రవణ్‌కుమార్ విమర్శించా రు. అవార్డు ఇచ్చినోడికి లేకున్నా.. తీసుకునే వారికి ఉండాలి అంటూ ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఆయన గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌తో కలిసి దాసోజ్ శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయాన్ని కుదేలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందని ఆయన ఆరోపించారు. ఈ అవార్డును ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఒక ప్రైవేట్ ఇచ్చిందని దీనికి గవర్నర్ శుభాకాంక్షలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏక కాలంలో రైతు రుణాలు మాఫీ చేశారని అవార్డు తీసుకుంటున్నారా..? రాష్ట్రాన్ని సీల్‌బోల్డ్‌గా మారుస్తానని చెప్పి.. నకిలీ విత్తనాల బోల్డ్‌గా మార్చారని ఆయన విమర్శించా రు. ప్రాజెక్టుల రీ డిజైనింగ్ పేరుతో ప్రజా ధనాన్నిదుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

కేసీఆర్‌కు అవార్డు సిగ్గుచేటు

నన్నూరి నర్సిరెడ్డి

భారత వ్యవసాయ మండలి కేసీఆర్‌కు వ్యవ సాయ పుర స్కారాన్ని ప్రకటించ డం సిగ్గుచేటని, ఇది కేసీఆర్ భజనమండలా... వ్యవసాయ మండలా..? అని టిడిపి అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అందించిన రైతు సంక్షేమానికి అబ్బుర పడి, ఆయన కృషికి అవార్డు ప్రకటిస్తున్నామని వ్యవసాయ మండలి చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఎకరాకు రూ. 8వేలు ఇస్తానని చెబుతున్నా గతంలో రైతులకిచ్చిన హామీలను విస్మరించిన విషయం వ్యవసాయ మండలికి గుర్తు రావడంలేదా అని ప్రశ్నించారు. రైతులకు, వ్యవసా య రంగానికి ఆయన చేసిన ద్రోహం వ్యవసాయ మండలికి కనిపించడం లేదా అని నిలదీశారు.

నేడే వెంకయ్యకు పౌర సన్మానం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు సోమవారం ఉదయం హైదరాబాద్ కు రానున్నారు. రాజ్‌భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఆయన సన్మాన కార్యక్రమం జరుగుతుంది. అధికారులు తెలిపిన సమాచారం మేరకు ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి బయలుదేరనున్న వెంకయ్య ఉదయం 10.40 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడే గవర్నర్, సీఎం, మంత్రులు ఆయనకు ఘనస్వాగతం పలుకుతారు. అనంతరం తెలంగాణ పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అక్కడి నుంచి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 11.30 గంటలకు పౌర సన్మన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. రాత్రికి ఇక్కడే ఉండి మంగళవారం ఢిల్లీకి బయలుదేరి వెళతారు.



యూపీలోని సిద్ధార్థనగర్ జిల్లాలో అకాల వర్షం కారణంగా నిరాశ్రయులైన స్థానికులు ఆహార పొట్లాల కోసం ఎదురు చూస్తున్న దృశ్యం

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర

టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేం దుకు కాంగ్రెస్ కాలనాగులా మారిందని, సాగునీటి ప్రాజెక్టులకు అడ్డంపడుతున్న కాంగ్రెస్ నాయకులపై ప్రజలే తిరగబడాలని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనాగు లా కాటేసేందుకు కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రల మీద కుట్రలు చేస్తున్నద న్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ కాలుష్యంపై ప్రభుత్వం నిర్వహిం చ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వాయిదా వేయాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ నారాయణ్‌కు కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఫిర్యాదుచేయడం అత్యంత దుర్మార్గమన్నారు. 60ఏండ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను రీడిజైన్ చేసి కోటి ఎకరాలకు సాగునీరు ఇవ్వడంద్వారా కరువుభూతాన్ని శాశ్వతంగా తరిమికొట్టాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వంపై విషం కక్కుతు న్నారన్నారు. కానీ ఆ ప్రాంతాలు అనువుగా లేవని, హైదరాబాద్‌లో ఎందుకు ప్రజాభిప్రాయసేకరణ చేయరని వితండవాదం చేస్తూ శశిధర్ రెడ్డి ఫిర్యాదుచేయడం విడ్డూరమన్నారు.

ప్రాజెక్టులను కాదు దోపిడీకి అడ్డు

రైతు కార్యాచరణ కమిటీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములు లాక్కుంటూ కమీషన్లు దండుకోవటాన్నే తాము అడ్డుకోవాలనుకుంటు న్నామని తెలంగాణ రాష్ట్ర రైతు కార్యాచరణ కమిటీ వెల్లడించింది. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ నేతలు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్నారు. ఈ నెల 22నుంచి 26 వరకూ జరప తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలన్నారు. బహిరంగ విచారణకు ముందు విస్తృత స్థాయిలో ప్రచారం చేయలన్నారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులకు అనుమతులు లేకుండా, పర్యావరణ అనుమతుల ప్రక్రియ మొదలు కాకుండా పనులు ప్రారంభించటం సరైన పద్దతి కాదన్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న అత్యధికుల్లో ఒకటి, రెండు ఎకరాలలోపు ఉన్న సన్న చిన్నకారు రైతులే ఉన్నారన్నారు. ఉన్న భూమి కోల్పోయి వీధిన పడకుండా రైతులకు తగిన పరిహారం ఇచ్చి వారి కుటుంబాలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఐదు కుటుంబాలదే హవా..



- తెదేపా పక్షాన భూమా, ఎస్పీవై, గంగుల, ఫరూక్ వర్గాలు
- వైకాపాకు మిగిలింది శిల్పావర్గమే విజయం మాదేనంటున్న తెదేపా
- దృష్టంతా మెజార్టీపైనే...
- నంద్యాల తిరిగి నిలబెట్టుకుంటామన్న వైకాపా
- జగన్ హోరు ప్రచారం లాభిస్తుందన్న ఆశ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కర్నూలు జిల్లా నంద్యాల రాజకీయాల్లో ఆది నుంచి ఐదు కుటుంబాలు తమదైన శైలిలో సత్తా చాటుతున్నాయి. ఈ నెల 23న జరగనున్న ఉప ఎన్నికల్లో నాలుగు కుటుంబాలు అధికార పార్టీ తెలుగుదేశం పక్షాన నిలువగా.. ఏకైక కుటుంబం శిల్పా వర్గీయులు మాత్రం ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతునివ్వడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. తెదేపా తరపున గత సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పాలైన శిల్పా మోహన్‌రెడ్డి చివరి క్షణంలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైకాపా తరపున ఈ ఎన్నికల్లో బరిలోకి దిగారు. గత 50 సంవత్సరాలుగా నంద్యాల రాజకీయాల్లో భూమా నాగిరెడ్డి, ఎస్పీ వై రెడ్డి, గంగుల ప్రతాపరెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, శిల్పా కుటుంబాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా భూమా నాగిరెడ్డి ఎంపీగా ఆయన సతీమణి భూమా శోభా ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా, తెదేపా ప్రధాన కార్యదర్శిగా ఆమె పనిచేశారు. అనంతరం నటుడు చిరంజీవి ఏర్పాటు చేసిన ప్రజారాజ్యంలో చేరి విజయం సాధించారు. మాజీ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ సైతం రెండు దఫాలు నంద్యాల నుంచి గెలుపొంది మంత్రిగా కొనసాగారు. ప్రస్తుత నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలక భూమిక పోషించారు. వైయస్ హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసి న శిల్పా మోహన్‌రెడ్డి అనంతర పరిణామాల్లో తెదేపాలో చేరి గత ఎన్నికల్లో నంద్యాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి భూమా నాగిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించారు. ఇటీవలే తెదేపాలో చేరిన గంగుల ప్రతాపరెడ్డి గతంలో ఎమ్మెల్యేగా, నంద్యాల ఎంపీగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ ఉప ఎన్నికల్లో అనూహ్యంగా కర్నూలు జిల్లాలో కీలకంగా వ్యవహరించిన భూమా, ఎస్పీవై, గంగుల, ఫరూక్ వర్గాలు తెదేపా పక్షాన నిలబడటం శిల్పా వర్గం మాత్రం వైకాపా తరపున ఉండటంతో ఫలితాలు తెదేపాకు అనుకూలంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఐదు వర్గాలలో బలమైన నాలుగు వర్గాలు తెదేపా చెంత ఉండటంతో తమదే విజయమన్న దీమాను ఆయా వర్గాల నేతలు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో తామే బలంగా ఉన్నామని, ఉప ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని శిల్పా వర్గం దీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల బరిలో దిగిన శిల్పా మోహన్‌రెడ్డి స్థానికుడు కాదని, కడప జిల్లా నుంచి వచ్చి నంద్యాలలో స్థిరపడ్డాడని, అటువంటి నాయకుడికి ఓటు వేస్తే ఆయన నంద్యాలను ఎందుకు పట్టించుకుంటాడన్న అంశాన్ని ప్రధానంగా తెదేపా ప్రజల్లోకి తీసుకువెళుతోంది. దీంతో ఓటర్లు సైతం ఈ అంశాన్ని చర్చిస్తున్నారని, ఇప్పటికే చాలా మంది ఓటర్లు తమ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారని, విజయం ఖాయమే అయినా మెజార్టీపైనే తాము ముఖ్యంగా దృష్టి సారించామని తెదేపా నేతలు పేర్కొంటున్నారు. నంద్యాల నియోజకవర్గంలో ముస్లిం, మైనార్టీ ఓటర్లు కీలకం అయ్యారు. ఈ సామాజిక వర్గంతో పాటు వైశ్య, బలిజ, బోయ ఇతర బీసీ వర్గాల ఓటర్లు ఈ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారు. మైనార్టీలు ఆది నుంచి తెదేపా, కాంగ్రెస్ పక్షాన ఉండటంతో ఈ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం ఓట్లు చీలిపోయే అవకాశమేర్పడింది. మాజీ మంత్రి ఫరూక్‌కు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టడం, నంద్యాలలో ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో ఈ సామాజిక వర్గం ఓట్లు తమకే వస్తాయన్న దీమా తెదేపాలో నెలకొని ఉంది. కాంగ్రెస్ పార్టీ తరపున ముస్లిం మైనార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టడంతో కొన్ని ఓట్లు ఆ పార్టీకి పడతాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాపులను బీసీల్లో చేర్చడంతో పాటు ఉద్యోగ, పదోన్నతులలో రిజర్వేషన్ కల్పిస్తామని చంద్రబాబు హామీనివ్వడం కాపు కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున రుణాలను అందజేసి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయడంతో ఈ సామాజికవర్గం ఓటర్లు అత్యధికంగా తమవైపే మొగ్గుచూపుతారన్న ఆశ తెదేపాలో ఉంది. రెడ్డి సామాజిక వర్గం ఓట్లు చీలిపోయి ఎక్కువ శాతం తమవైపు ఉంటారన్న దీమా తెదేపాలో ఉన్నప్పటికీ.. వైకాపా కూడా ఆ సామాజిక వర్గం ఓట్లపై గంపెడాశలు పెట్టుకుంది. ఇటీవల తెదేపాలో చేరిన గంగుల ప్రతాపరెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గోస్పాడు మండలంలో ప్రజా తీర్పు ఏకపక్షంగా ఉంటుందని ఆయన రాకతో తెదేపాలో జోష్ పెరిగిందన్న ప్రచారం ప్రజల్లో చర్చనీయాంశమైంది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన మంత్రులు ఆదినారాయణరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిల ప్రియ, కాపు సామాజిక వర్గానికి చెందిన మంత్రి డాక్టర్ పి.నారాయణ, కాపు కార్పొ రేషన్ ఛైర్మన్ రామానుజయ, బీసీ వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మంత్రులు కాల్వ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర, ముస్లిం మైనార్టీ వర్గం తరపున ఎన్ఎండీ ఫరూక్ ఇతర రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు శని, ఆదివారాలు నంద్యాల, ఇతర మండలాల్లో రోడ్‌షోలు నిర్వహించడంతో పాటు ముస్లిం, బలిజ, డ్వాక్రా మహిళా సంఘాలతో విడివిడిగా సమావేశమై వారితో మమేకమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కర్నూలు జిల్లాకు చెందిన మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీ జేడీ శీలం ఇతర రాష్ట్ర నాయకులు ఆ పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. తెదేపా, వైకాపా అభ్యర్థుల తరపున పోటాపో టీ ప్రచారం నిర్వహిం చినా అంతిమ విజయం తమదంటే తమదని ఇరుపార్టీల నేతలు ప్రకటిస్తున్నారు. విజయ సంకేతాలు ఎప్పుడో వెలువడ్డాయని.. భారీ మెజార్టీ కోసమే తమ ప్రయత్నమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డితో పాటు ఇతర నేతలు చెబుతున్నారు. ఎన్నికల ప్రచార సభలో వైఎస్ జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యే రోజా ప్రయోగించిన భాష, మాట్లాడిన తీరు తమకు ఎంతో లాభిస్తుందని జగన్ ప్రచార సభల్లో చేసిన మాటలపై నంద్యాల ఓటర్లు చర్చించుకుంటున్నా రని అంటున్నారు. ఈ అంశంపై తటస్థ ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చారని వారంతా తమవైపునే నిలబడతారన్న ధీమాను తెదేపా నేతలు వ్యక్తం చేస్తున్నారు.



అతిక్రమించారు.. చర్యలు తీసుకోండి

- వైకాపా హింసను ప్రేరేపిస్తోంది, తప్పుడు ప్రచారం చేస్తోంది
- ఈసీకి ఫిర్యాదు చేసిన తెదేపా ఎంపీలు కేశినేని, కొనకళ్ళ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : నంధ్యాల ఉప ఎన్నికల పోరులో ఎన్నికల నియమావళిని, నిబంధనలను అతిక్రమించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీలు కేశినేని నాని, కొనకళ్ళ నారాయణ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆదివారం సచివాలయంలో ఎన్నికల ప్రధాని ధికారి భన్వర్‌లాల్‌ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడు తూ, నేరుగా ముఖ్యమంత్రినే టార్గెట్ చేస్తూ నడి రోడ్డుపై కాల్చి పంచాలని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి బహిరంగంగా ప్రజలకు పిలునివ్వడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించా రు. వైకాపా నేతలు తమ పార్టీ నాయకులపై ఫిర్యాదు చేస్తే గంటలోపే స్పందించిన భన్వర్‌లాల్, తమ ఫిర్యాదును అంత తీవ్రంగా పరిగణించడం లేదన్నారు. తపప్ఉ చేయడం ఎంత నేరమో, తప్పుడు ఫిర్యాదు చేయడం కూడా అంతే నేరమని వారన్నా రు. ఎన్నికల కోసం డబ్బులు తరలిస్తున్నారని తప్పుడు ప్రచారం చేసిన వైకాపా నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సందర్భాల్లో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నంధ్యాలలో హింస ను రెచ్చగొట్టే విధంగా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించడం దారుణమన్నారు.

పక్షపాతం లేనేలేదు: భన్వల్‌లాల్

పార్టీ ఏదైనా, వ్యక్తులు ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్ అన్నారు. ఎవరిపై పక్షపాతం తనకు లేదన్నారు. తెదేపా నేతల ఫిర్యాదు అనంతరం తనను కలిసిన కొందరు మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. సర్వేల పేరుతో ఓటు ఎవరికి వేస్తారని అడగడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. సర్వేలు నిషేధించిన విషయం వాస్తవమేనని అంగీకరించారు. వైఎస్సార్ సీపీ ఇచ్చిన ఫిర్యాదుతో డీఎస్పీని బదిలీ చేయలేదని, మా విచారనలో ఆయన తప్పు చేసినట్లు తేలిందని వెల్లడించారు.

ఇంటికో కారు.. కేజీ బంగారం ఇస్తారేమో..

- గెలుపు కోసం అలవికాని వాగ్దానాలు
- చంద్రబాబు అనుచిత హామీలపై జగన్ విమర్శలు



నంద్యాల/ నంద్యాల క్రైం, కెఎన్ఎన్ : ఎన్నికల సమయంలో అధికారం కోసం వెంపర్లాడుతూ అలవికాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వాటి అమలును పూర్తిగా విస్మరించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నంద్యాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు హామీలను వినుకుంటూ పోతే రేపటి రోజున ప్రతి ఇంటికీ మారుతి కారు, కేజీ బంగారం ఇస్తామంటారని, మూడున్నరేళ్ళైనా నిరుద్యో గులకు జాబు రాలేదు సరి కదా భృతి కూడా లేదని విమర్శిం చారు. మోసపూరిత వ్యక్తులకు గుణ పాఠం చెప్పే సమయం ఆసన్నమైం దన్నారు. హామీలను నెరవేర్చనప్పుడు ప్రశ్నిస్తూ రాజకీయ వ్యవస్థను బాగు చేద్దామని పిలుపునిచ్చారు. మూడు న్నర ఏళ్ళలో 600లకు పైగా హామీలను ఇచ్చిన చంద్రబాబుకు బుద్ధి చెప్పే సమ యం ఇదేనన్నారు. బాబు మోసాలకు వ్యతిరేకంగా ఓటు వేద్దామని పిలుపుని చ్చారు. ఎన్నికల్లో ప్రతి పేదవాడికి సాగు భూమి ఇస్తానని హామీ ఇచ్చి ఒక ఎకరా భూమి కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. రేషన్ దుకాణాలు ఒక బియ్యానికే పరిమిత మయ్యాయన్నారు. మద్యం డోర్‌డెలవ రీగా మారిపోయిందన్నారు. నిరుద్యోగ భృతి క్రింద 38 నెలలకు గాను రూ. 76 ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి బాకీ పడ్డార న్నారు. బ్యాంకుల్లో బంగా రం ఇంటికి రావాలం టే బాబు రావాలని ప్రచారం చేశారని, మీ బ్యాంకుల్లోని బంగారం ఇంటికి వచ్చిందా అని ప్రజలను అడిగారు. ఎన్నికల్లో గెలుపు కోసం ఎవరిని వదలి పెట్టకుండా వాగ్దా నాలు ఇచ్చి అందరిని బాబు మోసం చేశారన్నారు.

నంద్యాలలో తెలంగాణ నేతలు ప్రచారం

- బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వినతి
- అభినందించిన చంద్రబాబు
- సీఎం విజన్ అద్భుతం
- వంటేరు ప్రతాప్‌రెడ్డి



నంద్యాల, ఆంధ్రప్రభ : నంద్యాల ఎన్నికల ప్రచారాల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు చురుకుగా పాల్గొంటున్నారు. తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆదివారం ఎన్నిక ల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు వంటేరు ప్రతాప్‌రెడ్డి రాష్ట్ర ఆర్గనైజిం గ్ కార్యదర్శి అమరనాథ్‌బాబు తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, టీడీపీకి ఓటు వేసి నంద్యాలలో పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని, చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లను కోరారు. ఇప్పటికే 28 ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు త్వరలో జాతికి అంకితం చేయబో తున్నారని ఇరిగేషన్, వ్యవసాయం, అభివృద్ధి సంక్షేమ రంగా లకు పెద్ద పీట వేస్తున్నారని ఆయన అన్నారు. 13 జిల్లాలను అపరభగీరథుడుగా అభివృద్ధి చేస్తున్నారని, సంస్కరణల పర్వంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను తలెత్తుకొని తిరిగేలా చేశా రని ఓటర్ల దృష్టికి తెచ్చారు. రాజధాని నిర్మాణం అద్భుత మైందని, 33 వేల ఎకరాలు ఇవ్వడం సీఎంపై విశ్వాసా నికి నిదర్శనమన్నారు. కనీసం మరో ఐదు సంవత్సరాల పాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే అన్ని రంగాల్లో తిరుగులేని అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

నియామకాలపై నేడు కడియం సమీక్ష




హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల భర్తీ కోసం వివిధ శాఖల్లో ఉన్న ఖాళీల నియామకాలపై ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి సోమవారం సచివాలయం లోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి, కార్యదర్శి వాణిప్రసాద్‌తోపాటు ఉన్నత విద్య శాఖ ప్రత్యేక ప్రధాన రంజీవ్ ఆర్ ఆచార్య, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శితో ఇప్పటికే ఒకసారి సమీక్షించిన ఉపముఖ్యమంత్రి సోమవారం మరోసారి సమీక్షనిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో జరిగిన సమీక్షలో వాస్తవంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను స్పష్టంగాసేకరించాలని కడియం అధికారులను ఆదేశించారు. అలాగే టిఎస్‌పిఎస్సీ ద్వారా వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయడానికి అవకాశం ఉన్న వాటి వివరాలను కూడా ఇవ్వాలని కోరారు. వీటితోపాటు ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

డిప్యూటీ సర్వేయర్ పరీక్షకు 78.37 శాతం హాజరు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సర్వే, సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డ్ శాఖలో డిప్యూటీ సర్వేయర్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షప్రశాంతంగా జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. పరీక్షకు 78.37 శాతం మంది హాజరయ్యారని కమిషన్ కార్యదర్శి ఏ వాణిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఆదివారం హైదరాబాద్‌లో 56 కేంద్రాల్లో నిర్వహించారు. 273 పోస్టులు ఉండగా వాటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 27,068 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 21,060 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు జూన్ 2న నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

రామప్పను సందర్శించిన అమెరికన్లు



వెంకటాపురం, కెఎన్ఎన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రఖ్యాతి కలిగిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం అమెరికా దేశస్తులు జాన్ మరియు ముగ్గురు సభ్యులు సందర్శించారు. ఆలయ పూజారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గైడ్‌లు విజయ్‌కుమార్, వెంకటేశ్‌లు ఆలయ విశిష్టతను వివరించగా వారు మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ శిల్పకళాసంపదను అమెరికా దేశస్తులు కొనియాడారు. అనంతరం సరస్సు వద్దకు చేరుకొని సరస్సు అందాలను వీక్షించారు.

కూలిన ప్రహరీ గోడ పరిశీలన

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండ లంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ తూర్పువైపున ఉన్న ప్రహరీ గోడ శనివారం సాయంత్రం కూలిపోగా పురావస్తుశాఖ అధికారి మల్లేష్ ఆదివారం పరిశీలించారు. గోడ కూలిపోవడానికి గల కారణాలను విశ్లేషించి వివరాలను సేక రించారు. దీనిపై పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించి ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలను తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది నాగరాజు, రాము తదితరులు ఉన్నారు.



కూలిపోయిన ప్రహరీగోడను పరిశీలిస్తున్న అధికారి

పాముకాటుకు ఇద్దరు చిన్నారుల మృతి



హరికృష్ణ, మహేష్ (ఫైల్‌ఫోటో)

మదనాపురం, కెఎన్ఎన్ : వనపర్తి జిల్లా, మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు పాముకాటుకు గురై మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోయ ఆశన్నకు ఇద్దరు కుమారులు. వారిని చదువు నిమిత్తం తన తల్లి దగ్గర ఉంచి ఆశన్న, అతడి భార్య కూలీ పని కోసం వలస వెళ్లారు. పిల్లలు వారి నాన్నమ్మ దగ్గర ఉంటు చదువుకుంటున్నారు. శనివారం పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చి భోజనం చేసి నిద్రపోయారు. నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి పాముకాటుకు గురైనట్లు బంధువులు గుర్తించారు. ఇద్దరిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా ఇద్దరిలో హరికృష్ణ మృతి చెందగా.. మహేష్‌ను వనపర్తి ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మహేష్ మృతిచెందాడు. ఇద్దరి మృతదేహాలను గ్రామానికి తరలించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి తహసీల్దార్‌ను గ్రామానికి పంపించి తక్షణ సహాయం కింద రూ.5 వేలు అందించారు.

ముఖ్యమంత్రి కష్టజీవి, ప్రతిపక్ష నేత అవినీతిపరుడు

● ఏపీ వికలాంగుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టజీవి అని, జగన్ అవినీతిపరుడని వికలాంగుల ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు విమర్శించారు. నంద్యాల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆయన సీఎంతో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీఎం సోమవారాన్ని పోలవరంగా మార్చుకుంటే జగన్ శుక్రవారాన్ని కోర్టు వారంగా మార్చుకున్నారని తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ముస్లింలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో సీఎంతో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంటే, ప్రతిపక్ష నేత జగన్ అవినీతి, అరాచకత్వమే లక్ష్యంగా రాష్ట్రంపై, ఐదు కోట్ల ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తుంటే, జగన్ అవినీతిని నమ్ముకుని దోచుకోవడానికి ప్రయత్నించారన్నారు. నంద్యాల అభివృద్ధే మమ్మల్ని గెలిపిస్తుందన్నారు. రాష్ట్రం మొత్తం జరుగుతున్న అభివృద్ధినే చూడలేని వారు, నంద్యాలలో జరిగిన దాన్నేం చూస్తారని గోనుగుంట్ల ప్రశ్నించారు.

భూ సర్వేకు కార్యాచరణ

రైతుకు సాయంపై సర్కార్ కసరత్తు

● 23న సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఉన్నతస్థాయి భేటీ ● విధి విధానాలు ఖరారు చేసే అవకాశం ● షెడ్యూల్ వెల్లడికి చర్యలు ● నెల రోజులపాటు సర్వే ● ఆన్‌లైన్‌లో పెట్టాకే కొత్త పాస్ పుస్తకాలు ● ఆ తర్వాతే రైతుకు సాయం ● కీలకం కానున్న రైతు సమాఖ్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించిన సమగ్ర కుటుంబ సర్వే తరహాలోనే ఈ దఫా తెలంగాణలో భూ సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైంది. 1932-36 మధ్య కాలంలో నిజాం ఏలుబడిలో జరిగిన జమాంబందీ, భూ సర్వేను తాజా పరిస్థితులకు అనుగుణంగా మరోసారి రీ సర్వే చేయనున్నారు. అప్పటి రికార్డులను సమీక్షించి సరళం చేయనున్నారు. నిజాం కాలపు పురాతన సర్వేను నేటి కాలానికి అనుగుణంగా రీ సర్వే చేయాలని ఎప్పటినుంచో యోచిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా దృష్టిసారించింది. దేశంలోనే భిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ఉన్న తెలంగాణలో ఈ సర్వేద్వారా తన ప్రత్యేకతను చాటి దేశానికి ఆదర్శంగా నిలవాలని సర్కార్ కసరత్తు చేస్తోంది. సమాయత్తక చర్యల్లో భాగంగా ఈ నెల 23న ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు.

భూ రికార్డులలోని లోపాలను సవరించి సమగ్ర రికార్డుల తయారీకి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. భూములపై యాజమాన్య హక్కులతోపాటు (టైటిలింగ్) వివిధ భూ వివాదాలకు చెక్ పెట్టేలా కార్యారణ చేస్తోంది. భూ రీ సర్వే ద్వారా 90 ఏళ్ల క్రితం బ్రిటీష్ వ్యవస్థలో రూపొందించిన భూముల రికార్డులను తిరిగి సర్వే చేసి రికార్డుల్లో వాస్తవికతను జోడించనున్నారు. సర్వేతో కాలానికి అనుగుణంగా మారిన భూముల వాస్తవ స్థితిగతులతోపాటు, ఏ భూమి ఎవరి ఆధీనంలో ఉందో తేల్చనున్నారు. ప్రస్తుతం రెవెన్యూ, వ్యవసాయ శాఖల వద్ద ఉన్న సమాచారం ఆధారంగా ఇది కొనసాగనుంది. ఇందుకు నెల రోజులపాటు అధికారులు గ్రామాల్లో మకాం వేసి 10,875 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే చేస్తారు. రైతుల సహకారంతో జరిగే సర్వేలో రికార్డులను ఆధునీకరించి అప్‌డేట్ చేస్తారు. వాటిని ఆన్‌లైన్ చేసిన తర్వాత వివాదాలు లేని భూములకు చెందిన పట్టాదార్ పాస్ పుస్తకాలను కొత్తగా అందిస్తారు. ఇందుకుగానూ పొరుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సర్వే కమిషనర్ నేతృత్వంలో కమిటీ అధ్యయనం చేసింది. ప్రధానంగా గుజరాత్, హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో అనుసరించిన సర్వే విధానం ఉపయుక్తంగా ఉందని ప్రభుత్వానికి ఈ కమిటీ నివేదిక ఇచ్చింది. జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ ప్రాజెక్టులో భాగంగా కేంద్రం రూ. 139 కోట్లను ఇప్పటికే కేటాయించింది. సుమారు 650 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం కీలక యజ్ఞానికి ముహూర్తం ఖరారు చేస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతంలో నిధులను ఖర్చు చేయాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. ఈ సర్వేకు 25 ఏజెన్సీలతోపాటు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా సహకారం కోరనున్నారు.

రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 8వేలు అందించే కార్యక్రమంతోపాటు, భూమి రికార్డులన్నీ పారదర్శకంగా నిర్వహించే విధానం అమలు చేసేందుకు రైతు సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. 'రైతులు ప్రభుత్వ సాయం పొందేందుకు, భూ రికార్డుల నిర్వహణకు ఎవరి వద్దకు వెళ్లొద్దు...ఎవరికీ రూపాయి ఇవ్వకుండా చూడాలి....వచ్చే నెలలో భూ రికార్డుల సక్రమ నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి' అని గతంలోనే సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ రెండు కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు నేడు ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు.

రైతు సంఘాల ఏర్పాటు, భూ రికార్డుల నిర్వహణ విధివిధానాలు...

● ప్రతీ గ్రామానికి ఒక రైతు సంఘం, రైతు సమగ్ర సర్వే ఆధారంగా వ్యవసాయ భూమిఉన్న ప్రతీ రైతు సభ్యుడుగా గుర్తింపు. వీరితో గ్రామ సంఘం ఏర్పాటు. 11మందితో గ్రామ రైతు సమన్వయ సమితిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

● రైతు సమన్వయ సమితిలో తప్ప కుండా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళా రైతులకు ప్రాతినిధ్యం, భూమి ఉండి వ్యవసాయం చేస్తున్న రైతులనే సమన్వయ సమితిలో సభ్యులుగా నియమిస్తారు. రైతు సంఘాలే రైతులకు అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

● గ్రామ రైతు సమన్వయ సమితిల సమాహారంగా మండల రైతు సమాఖ్య, తర్వాత జిల్లా రైతు సమాఖ్య,వీరితో రాష్ట్ర రైతు సమాఖ్య ఏర్పాటవుతుంది. ప్రతీ సమాఖ్యకు సమన్వయ సమితిని ప్రభుత్వం నియమిస్తుంది.

● రైతు సంఘాల ఏర్పాటు ప్రక్రియ అంతా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరగనుంది.

● స్పెషల్ డ్రైవ్‌కు 15వేల మంది నిరుద్యోగ యువతకు నెలకు రూ. 20వేల వేతనం ఇచ్చి పనిచేయించాలని సర్కార్ యోచిస్తోంది.

● గ్రామంలో అసలు ఎంత భూమి ఉంది. ఎవరి పేరు మీద ఎంత ఉంది...అనే విషయాలను కూలంకషంగా తేలుస్తారు. భూమి హక్కులకు సంబంధించి స్పష్టత ఇవ్వడంతో పాటు ఆ వివరాలను బహిర్గతం చేస్తారు. గ్రామంలోనే ముఖ్య కూడలి వద్ద ఆ వివరాలను ప్రదర్శిస్తారు.

● ఎలాంటి వివాదాలు లేని భూములకు సంబంధించి వివరాలను వెనువెంటనే వెల్లడిస్తారు. ఇలాంటివి దాదాపు 90 శాతం ఉంటాయని అంచనా. ఈ వివాదాలు, పొరపాట్లు ఉన్న 10శాతం భూముల విషయంలో క్షేత్రస్థాయిలో గ్రామ రైతు సంఘాల సమక్షంలో సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాల ఆధారంగా ఏ భూమి ఎవరిదో తేలుస్తారు.

● ఏ భూమి ఎవరిది అని లెక్క తేలిన తర్వాత కొత్తగా పాస్‌పుస్తకాలు ఇస్తారు. ప్రతీ పాస్ పుస్తకానికి యూనిక్ కోడ్ ఇస్తారు. ఆ వివరాలన్నీ కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడ భూమి కొన్నా, అమ్మినా, పేరు మార్పిడి జరిగినా, వారసులకు దక్కినా వెంటనే రికార్డుల్లో మారిపోతాయి.

● ఇకపై భూరికార్డులన్నీ క్లిష్టతరం లేకుండా అవుతాయి.

● సరిచేసిన వివరాల ఆధారంగానే ఎకరా నికి రూ.8వేల పథకం అమలవుతుంది. భూ రికార్డులను సరిచేసిన తర్వాతే జాబితాను ప్రభుత్వానికి పంపుతారు. రైతు వద్ద ఎంత భూమి ఉందో దాని ప్రకారమే బ్యాంకులో డబ్బు జమ చేస్తారు.

● గ్రామ రైతు సంఘాలు ప్రతీ రైతుతో బ్యాంకు ఖాతా తీయించాలి. దానిని వ్యవసాయ అధికారులకు ఇవ్వాలి.

● పంటకు ధర నిర్ణయించడంలో మండల రైతు సమాఖ్య ప్రధాన భూమిక నిర్వహిస్తుంది. గిట్టుబాటు ధర నిర్ణయం జరిగిన తర్వాతే మండల రైతు సమాఖ్య సూచనల మేరకు మార్కెట్‌కు సరుకును తీసుకుని వచ్చే విధానం అమలవుతుంది.

● గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర రైతు సంఘం పనిచేస్తుంది. గిట్టుబాటు ధర రాని పక్షంలో రాష్ట్ర రైతు సంఘం జోక్యం చేసుకుంటుంది. నేరుగా పంటను కొనుగోలు చేస్తుంది. ఇందుకోసం రాష్ట్ర రైతు సంఘానికి బడ్జెట్‌లోనే రూ. 500 కోట్ల మూల నిధిని కేటాయిస్తారు. ప్రభుత్వ గ్యారంటీతో రూ. 10వేల కోట్లను రాష్ట్ర రైతు సంఘం సమకూర్చుకుంటుంది. వీటితో రాష్ట్ర రైతు సంఘం పంటను కొను గోలు చేస్తుంది.

● రైతులనుంచి కొన్న పంటను ప్రాసెస్ చేయడానికి రాష్ట్ర రైతు సంఘానికి ప్రభుత్వం పర్మిట్ ఇస్తుంది. ధాన్యాన్ని బియ్యంగా, పెసర్లు, కందులను పప్పుగా, మిర్చిని కారంగా, పసుపు కొమ్ములను పసుపుగా మార్చి రాష్ట్ర రైతు సంఘమే విక్రయిస్తుంది.


● భూ రికార్డులను సరిచేసేందుకు గ్రామ రైతు సంఘాలే వేదిక. వారి సమక్షంలో భూమి వివరాల సేకరణ, రికార్డులలో నమోదు చేయడం నిర్వహిస్తారు. భూమి రికార్డులను సరిచేసేందుకు అధికారులే గ్రామాలకు వస్తారు.

● ఇకపై భూమి క్రయ విక్రయాలు జరిగే విషయంలో, తండ్రినుంచి వారసులకు బదలీ విషయంలో, పేరు మార్పిడి విషయంలో విధానాలన్నీ సరళంగా, పారదర్శకంగా చేస్తారు. ఎక్కడా అవినీతికి అవకాశం ఉండదు.

● నిర్ణీత సమయంలో రిజిస్టర్ కాగితాలు, పాస్ పుస్తకాలు రైతులకు నేరుగా వారింటికే కొరియర్‌లో పంపాలి. రైతులు ఏ అధికారిని నేరుగా కలవొద్దు. నిర్ణీత సమయంలో మ్యుటేషన్ చేయకున్నా పాస్ పుస్తకాలు ఇవ్వకున్నా సంబంధిత అధికారికి ఆలస్యం రుసుం విధిస్తారు.

జీఎస్టీపై న్యాయ పోరాటం

● 2018 నాటికి సాగునీరు, తాగునీరు అందిస్తాం ● తెలంగాణ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి తెరాస ప్రభుత్వం చేస్తున్న కృషికి బ్రహ్మాండమైన ప్రజాదరణ లభిస్తుందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. రాబోవు ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో తిరిగి తెరాస అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. జీఎస్టీ విషయంలో ఇప్పటికే కేంద్రంతో పోరాడుతున్నామని, అవసరమైతే న్యాయపోరాటం చేసేందుకు వెనుకాడబోమని తెలిపారు. జీఎస్టీ వల్ల పేదలు, ప్రభుత్వాలు ఇబ్బంది పడకూడదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణలో పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఆర్థిక వృద్ధి రేటులో ఘనమైన ప్రగతి సాధించామన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి తెరాస ప్రభుత్వ ఏకైక లక్ష్యం అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ నాయకత్వంలో బలమైన పునాది పడుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. ఆదివారం ఒక టీవీ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

తెరాస ప్రభుత్వం తొందరపడకుండా ఆచీతూచి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. సొంత వనరులను పెంచుకోవడం, సాగునీటి రంగంలో ఆశించిన ఫలితాలను రాబట్టడం, అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకంటే ముందంజలో ఉండటం వెనుక తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు దాగి ఉన్నాయని తెలిపారు. 2018 నాటికి మేడిగడ్డ - మిడ్ మానేరు - మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరిచ్చితీరుతామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. కేటీఆర్‌తో ఐక్యత, సమన్వయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్నామని వివరించారు.

ఆర్థిక శాఖలో పని చాలా తక్కువ ఇతర శాఖల మంత్రుల మాదిరిగా జిల్లాలు తిరగాల్సిన పనే ఉండదు, అందుకే జిల్లా అభివృద్ధిపై దృష్టిపెట్టగలుగుతున్నాను అని ఒక ప్రశ్నకు సమాధానంగా రాజేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివద్ధి పరుస్తున్నామన్నారు. మతసామరస్యతను పెంపొందించామని, శాంతికి నిలయంగా భాగ్యనగరాన్ని తీర్చిదిద్దామని, నేరాలను అరికట్టామని, మత్తును చిత్తు చేశామని, షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత మెరుగుపర్చామని, అందరికీ భద్రత - భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సంకల్ప బలంతో తీసుకున్న నిర్ణయాలన్నీ ఆచరణాత్మకంగా అమలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు. మిషన్ భగీరథ ద్వారా 2018 మార్చి నాటికి ఇంటింటికి మంచినీరు అందించబోతున్నామని తెలిపారు. మిషన్ కాకతీయతో చెరువులు కుంటలు పూడిక తీయడంతో మంచి ఫలితాలను రాబట్టామన్నారు. సాగునీటి ప్రాజెక్టులను రీ డిజైన్ చేయడం ద్వారా తెలంగాణకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కొన్ని ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రారంభించినప్పటికీ తెరాస ప్రభుత్వం వాటి నిర్మాణాలు సకాలంలో జరిగేందుకు చర్యలు తీసుకుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు కొరత రానివ్వలేదని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోని మరిన్ని వ్యాధులను చేర్చడంతో పాటుగా అందులో లేని జబ్బుల చికిత్సకు సీఎంఆర్ఎఫ్ నుండి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు జీఎస్టీ వర్తింప చేయడం వల్ల ఎంత భారం పడుతుందనే అంశంపైన వాణిజ్యపన్నుల అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారని తెలిపారు. సుమారు రూ. 2 లక్షల కోట్లకు పైగా వ్యయంతో వివిధ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వంలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి కనీస వేతన చట్టాన్ని వర్తింపచేయడంతో పాటుగా అందరి జీవితాలను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో చిరుద్యోగుల వేతనాలను భారీగా పెంచామని మంత్రి తెలిపారు. పౌరసరఫరాల శాఖలో అమలు జరిపిన సంస్కరణలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని, అక్రమాలను అరికట్టగలుగుతున్నామని, అవసరమైన వారే బియ్యం తీసుకొనే విధంగా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చామని, మిల్లర్లు, డీలర్లు గౌరవంగా బతికే విధంగా మార్చామని వివరించారు. డీలర్ల సమస్యలను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

కాల్పుల ఘటనపై విక్రమ్‌గౌడ్ నయా కహానీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బెయిల్‌పై బయటకు వచ్చిన విక్రమ్‌గౌడ్ తనపై కాల్పులు జరిపింది ఎవరో పోలీసులే నిర్ధారించాలంటూ కాల్పుల కథలో కొత్త వాదన ప్రారంభించారు. తనకు తెలంగాణలో వెపన్ లైసెన్స్ లేదని, ఒడిశాలో వెపన్ లైసెన్స్ తీసుకున్నానని చెబుతున్నారు. తనను తాను కాల్చుకునే దౌర్భాగ్యం లేదని విక్రమ్‌గౌడ్ అన్నారు. రూ.40 కోట్లు అప్పుల్లో ఉన్న తాను కిరాయి మూకలకు రూ.50 లక్షలు ఇచ్చి ఎలా కాల్పించుకుంటానని ఆయన ప్రశ్నించారు. కాల్పుల ఘటనలో నిందితుడైన నందు అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు తానే పోలీసులకు చెప్పానని తెలిపారు. కాల్పుల కేసును కోర్టులోనే ఎదుర్కొంటానని చెప్పారు. డ్రగ్స్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

సానుభూతి కోసం అన్నది అవాస్తవం

తాను సానుభూతి కోసమే కాల్పులు జరిపించుకున్నారనే ఆరోపణలు సరికావని విక్రమ్‌గౌడ్ అన్నారు. ఒక వ్యక్తి ఒక బుల్లెట్ కాల్చుకోగలుగుతాడేమో కానీ రెండో బుల్లెట్ ఎలా కాల్చుకుంటాడని ప్రశ్నించారు. ప్రాథమిక విచారణలో తనను తాను కాల్చుకున్నానని పోలీసులు మొదట చెప్పారని ఆ తర్వాత తన భార్య కాల్చిందని చెప్పారని, ఇంకోసారి విచారణలో ఎవరో వచ్చి కాల్చిన ఆధారాలు లేవని చెప్పారని విక్రమ్ గౌడ్ తెలిపారు. మరి ఇప్పుడు వారికి ఎవరో వచ్చి కాల్చిన ఆధారాలు ఎలా దొరికాయని ప్రశ్నించారు. తన తండ్రి ముఖేష్‌గౌడ్ ఇంకా రాజకీయాల్లో నుంచి రిటైర్ కాలేదని, అలాంటప్పుడు తాను రాజకీయ సానుభూతి కోసం ఎందుకు ప్రయత్నిస్తానన్నారు. తాను కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజలు తనకు చెప్పాల్సిన సమాధానం చెప్పారన్నారు. తన తండ్రి ముఖేష్‌గౌడ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని విక్రమ్‌గౌడ్ చెప్పారు. కొడుకు ఎంత చెడ్డవాడైనా తండ్రితో గ్యాప్ రాదన్నారు. తనకు తన తండ్రికి మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం విని ఆశ్చర్యపోయానని చెప్పారు. తాను తప్పు చేసి ఉంటే తనవెనుక ఇంతమంది అభిమానులు ఎలా ఉంటారని విక్రమ్‌గౌడ్ ప్రశ్నించారు. తనకు పబ్ బిజినెస్ లేదని విక్రమ్‌గౌడ్ చెప్పారు. ఎవరైనా పబ్‌లో పార్టనర్‌షిప్ ఇస్తే నిరభ్యంతరంగా తీసుకుంటానని విక్రమ్‌గౌడ్ తెలిపారు. ఆ పబ్‌లో డ్రగ్స్ బిజినెస్ చేస్తారా? అన్న ప్రశ్నకు.. డ్రగ్స్ అనేవి అంతటాఉన్నాయని సమాధానమివ్వడం గమనార్హం.కాగా, కాల్‌డేటాలో డ్రగ్స్‌కు సంబంధించిన అంశాలున్నాయని అంటున్నారు కదా అన్న ప్రశ్నకు తాను రాజకీయ నేతనని, సమాజంలో జరుగుతున్న ఘటనలపై ఆసక్తి కనబర్చడంలో తప్పేంటని ప్రశ్నించారు. కాగా కాల్పుల ఘటనపై విక్రమ్‌గౌడ్ భార్య షిపాలి కూడా స్పందించారు. తన భర్త రాత్రి ఇంటికి వచ్చారని అంటున్నారని.. గతంలో ఎన్నోసార్లు అభిమానులు ఫోన్ చేస్తే తమను వదిలి రాత్రిళ్లు వెళ్లేవారని అన్నారు. ఘటన జరిగిన రోజున రక్తపు మడుగులో పడి వున్న తన భర్తను కాపాడటానికి 108కు ఫోన్ చేశానని, అయితే స్పందన రాలేదని, దీంతో తన భర్తను కాపాడుకునేందుకు తానే కారులో తీసుకెళ్లానని ఆమె తెలిపారు. తాను కిందకు వచ్చే సమయానికి అక్కడ విక్రమ్‌గౌడ్ తప్ప ఎవరూ లేరన్నారు. ఇదే విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఇదంతా తమకు రాజకీయ అధికారం లేకపోవడం వల్లనే జరిగిందని తాను భావిస్తున్నానని పవర్ ఉంటే ఇలా జరిగేది కాదని ఆమె పేర్కొనడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు

మరో మూడు రోజులు వర్షసూచన

విశాఖపట్నం, కెఎన్ఎన్ : వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం ఉత్తర కోస్తా పరిసరాలలో కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలియజేశారు. ఒడిశా తీరం వైపు తొలుత అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడన ద్రోణి రాష్ట్రం మీదుగా కొనసాగుతుందన్నారు. దీని ప్రభావం వల్ల కోస్తాలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తాలోనే కాక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మరో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిమీ మేర గాలులు వీచే అవకాశం ఉందని, కాబట్టి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తేలికపాటి జల్లులతో పాటు భారీ వర్షాలు కురుస్తుండడంతో వ్యాపారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో అధికారులు ఇప్పటికే అప్రమత్తమయ్యారు.

ఆర్టీసీలో ఖాళీలు భర్తీచేయండి

● రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు, కార్మికుల డిమాండ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆర్టీసీలో సుమారు 2 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి అనుమతించాలని యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరింది. మూడు సంవత్సరాలుగా ఈ ప్రయత్నం కొనసాగుతుంది. రవాణా శాఖ మంత్రి పి. మహేందర్ రెడ్డి తన అంగీకారం తెలియచేస్తూ ఫైల్‌ను ముఖ్యమంత్రి ఆమోదానికి నివేదించారు. రెండేళ్లకు పైగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ సీఎంవో నుండి ఆ ఫైల్‌కు మోక్షం లభించడం లేదు. ముఖ్యమంత్రి ఆమోదం లభించిన వెంటనే ట్రాఫిక్ సూపర్ వైజర్, మెకానికల్ సూపర్ వైజర్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సెక్యూరిటీ పర్సనల్స్, శ్రామిక్ పోస్టులకు నేరుగా నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని సీనియర్ అధికారి ఒకరు తెలియచేశారు.

ఇటీవలి కాలంలో నియామకాలు జరగలేదని, 2015లో అప్పటికే కాంట్రాక్టు పద్ధతిన సంస్థలో పని చేస్తున్న సుమారు 3950 మంది డ్రైవర్, కండక్టర్ల సర్వీసులను క్రమబద్ధీకరించారు. 2014 తర్వాత ఇప్పటి వరకు ఆర్టీసీలో సుమారు 1879 మంది ఉద్యోగ విరమణ చేశారు. అప్పటికే మరో 1000 పోస్టులు భర్తీ చేయవలసి ఉంది. ఉద్యోగ విరమణలు పెరిగి, నియామకాలు నిలిచిపోవడంతో కార్మికులపై పని భారం పెరిగింది. మూడేళ్లుగా పదోన్నతులు నిలిచిపోయాయి. అనేక మంది పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా నియామకాలు జరపకుండా పదోన్నతులు కల్పించలేమని యాజమాన్యాం స్పష్టం చేస్తోంది. వివిధ కేటగిరీల్లో ఖాళీలు భర్తీ చేయడానికి యాజమాన్యం సుముఖంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి ఆమోదం లభించడం లేదు. తెరాస అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి నియామకాలు జరపలేదు. కాంట్రాక్టు వ్యవస్థను ఎత్తివేయాలని, నేరుగా నియామకాలు జరపాలని నిర్ణయించినప్పటికీ అమలులో తీవ్రమైన జాప్యం జరుగుతుంది. సిబ్బంది తగ్గడంతో పాటుగా ఆర్టీసీలో బస్సుల సంఖ్య కూడా తగ్గిపోయింది. 2014 నుండి 2017 వరకు ఆర్టీసీ సొంత బస్సులు 553 వరకు తగ్గాయి, అదే సమయంలో అద్దె బస్సులు 739 పెరిగాయి. ఆర్టీసీకి 1350 బస్‌లు సమకూర్చడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది, ఆర్టీసీకి అదనంగా వచ్చింది 146 బస్సుల మాత్రమే. రీ ప్లేస్ చేయాల్సిన 3500 బస్సుల స్థానంతో 780 బస్సులు మాత్రమే వచ్చాయని కార్మిక సంఘాలు వెల్లడించాయి. మూడేళ్లుగా సిబ్బంది సంఖ్య తగ్గిపోయింది. ఉద్యోగ విరమణలు జరుగుతున్నప్పటికీ నియామకాలు లేకపోవడంతో కార్మికులుపై పని భారం పడుతుంది. సిబ్బందిపై పని భారం తగ్గించడానికి కొన్ని డిపోల పరిధిలో బస్సు ట్రిప్పులను కుదిస్తున్నారు. హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు బస్సులు తిరిగేవి. ఇటీవలి కాలంలో రాత్రి 9 గంటలు దాటిన తర్వాత రోడ్లపై ఆర్టీసీ బస్సులు అతి తక్కువగానే దర్శనమిస్తున్నాయి. నెల వారి బస్ పాస్ ఉన్న వారు కూడా ప్రైవేటు ఆటోల్లో గమ్యం చేరే పరిస్థితి ఏర్పడింది. జిల్లాల్లో కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. బస్సుల సంఖ్య తగ్గిపోవడం, సిబ్బంది నియామకాలు జరగక పోవడం, ఉద్యోగుల విరమణలు కొనసాగడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.



చికాగో : మిచిగాన్ సరస్సు మీదుగా అమెరికా నేవీ బ్లూ ఎంజెల్స్ సైనిక విన్యాసాలు




కీర్తిసురేష్

ఏ హీరోతో నటించాలన్నది ముఖ్యం కాదు!

ఏ హీరోతో నటించాలన్న అంశం నాకు ముఖ్యం కాదు. అవకాశం దానంతత అదే వస్తే ఏ హీరో సరసన అయినా నటించేందుకు సిద్ధంగా ఉన్నా. నా మటుకు నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి నటిగా ప్రేక్షకుల హృదయాలలో నిలిచిపోవాలని మాత్రం కోరుకుంటుంటా అని అందాల భామ కీర్తిసురేష్ చిలకపలుకులు పలుకుతోంది. అలనాటి కథానాయిక మేనక కుమార్తె అయిన కీర్తి నేను శైలజ, నేను లోకల్ వంటి విజయవంతమైన చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఓ వైపు తన మాతృభాష అయిన మలయాళ చిత్రాలతో పాటు తమిళ, తెలుగు చిత్రాలు సైతం చేస్తూ బిజీబిజీగా ఉంది. ఈ నేపథ్యంలో ఇంకా ఏ ఏ హీరోలతో కలిసి నటించాలని కోరుకుంటున్నారు? అని అంటే...ఫలానా హీరోలతో కలిసి నటించాలని ఎలాంటి లక్ష్యం పెట్టుకోను. మంచి అవకాశాలు ఏ హీరో చిత్రంలో వచ్చినా నటిస్తాను. అందుకోసం నా అంతట నేను ఎలాంటి ప్రయత్నం చేయను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ పవన్‌కల్యాణ్, దర్శకుడు త్రివిక్రమ్‌ల కలయికలో తెరకెక్కుతున్న చిత్రంలోనూ, సావిత్రి జీవిత చరిత్ర ఆధారంగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న మహానటి చిత్రంలోను, అలాగే ఇంకొన్ని చిత్రాల్లోనూ నటిస్తూ ప్రేక్షకుల దృష్టిని, పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదిలావుండగా, మహానటి చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులోని సావిత్రి పాత్రలో కీర్తి, కథలో కీలకమైన జర్నలిస్ట్ పాత్రలో సమంత, ఇతర ప్రధాన పాత్రల్లో దుల్కర్ సల్మాన్, ప్రకాష్‌రాజ్ నటిస్తున్నారు. ఆదివారం నుంచి ఈ చిత్రం షూటింగ్‌లో ప్రకాష్‌రాజ్ పాల్గొంటున్నట్లు తెలిసింది.

అక్షయ్ సినిమాలకు కనకవర్షం



బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్‌కు మంచి పేరుంది. లోగడ పలు చిత్రాలు ఆయనకు విజయాలను అందించినప్పటికీ, ఇప్పుడు వరుస విజయాలతో ఆయన దూసుకుపోతున్నారు. కేవలం 20 నుంచి 30 కోట్ల పెట్టుబడితో ఆయనతో నిర్మించిన చిత్రాలు బాక్సాఫీసు వద్ద కనకవర్షం కురిపిస్తూ వంద కోట్ల నుంచి రెండు వందల కోట్ల క్లబ్‌లో చాలా సులువుగా చేరిపోతున్నాయి. తాను ఎంత హిట్‌లో ఉన్నా తన చిత్రాల బడ్జెట్‌ను అనవసరంగా పెంచేయడం, అలాగే తన పారితోషికాన్ని మాటి మాటికీ పెంచేయడం అక్షయ్‌కు ఎంతమాత్రం ఇష్టం ఉండదట. నటుడిగా తన పాత్రక ు న్యాయం చేయడంతో పాటు, నిర్మాత శ్రేయస్సును ఆయనెప్పుడూ దృష్టిలో ఉంచుకుంటారని, అందుకే అక్షయ్‌తో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ఆసక్తిని కనబరుస్తుంటారని అంటారు. ఏర్‌లిఫ్ట్ చిత్రాన్ని దాదాపు 30 కోట్లతో నిర్మిస్తే, అది బాక్సీఫీసు వద్ద రెండు వందల కోట్ల రూపాయల వసూళ్లను అధిగమించింది. ఓఎంజి...ఓ మై గాడ్ 20 కోట్లతో నిర్మిస్తే అది దాదాపు 180 కోట్లను వసూలు చేసింది. ఇక రుస్తుం చిత్రాన్ని 65 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తే అది రెండు వందల కోట్ల పైగా వసూళ్లను సాధించింది. తాజాగా అక్షయ్ నటించిన టాయ్‌లెట్...ఏక్ ప్రేమకథ చిత్రాన్ని కేవలం 18 కోట్లతో నిర్మిస్తే అది ఎనిమిది రోజుల్లో వందకోట్ల రూపాయలను బాక్సాఫీసు వద్ద వసూలు చేసింది. వాస్తవానికి ఈ చిత్రం విడుదలైన తర్వాత రివ్యూలు మిశ్రమంగా వచ్చినప్పటికీ కలెక్షన్లు మాత్రం తగ్గలేదు. ఈ నెల 11న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా థియేటర్లలో నిలకడగా ఆడుతూ అక్షయ్‌కు ఇంకో హిట్‌ను అందించింది. అక్షయ్ సరసన భూమిపడ్నేకర్ నటించిన ఈ చిత్రానికి నారాయణసింగ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి విడుదలైన తొలిరోజు 13.10 కోట్లు, రెండో రోజు 17,10 కోట్లు, మూడో రోజు21.25 కోట్లు, నాలుగో రోజు 12 కోట్ల, ఐదోరోజు 20 కోట్ల, ఆరవ రోజు 6.50 కోట్లు, ఏడో రోజు 6.10 కోట్లు, ఎనిమిదో రోజు 4 కోట్ల రూపాయలను వసూలు చేసినట్లు సమాచారం.

మా నమ్మకం నిజమైంది



కొంత విరామం తర్వాత తాప్సీ నటించిన తెలుగు సినిమా 'ఆనందో బ్రహ్మ'. హారర్ కామెడీ తరహాతో దర్శకుడు మహి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించింది. గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన 'ఆనందో బ్రహ్మ' అంచనాలను మించిన విజయం సాధించిందని చెబుతున్నారు చిత్ర యూనిట్. సినిమాకు ప్రేక్షకాదరణ పెరుగుతున్న నేపథ్యంలో సక్సెస్ మీట్ నిర్వహించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పంపిణీదారులు దిల్‌రాజు, నిర్మాత విజయ్, నాయిక తాప్సీ, నటులు రాజీవ్ కనకాల, దర్శకులు మహి.వి. రాఘవ్ పాల్గొన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ...'మల్టీప్లెక్సుల్లో నిన్నటి కంటే వసూళ్లు పెరిగాయి. థియేటర్లలో 90 శాతం నిండుతున్నారు. వారంలో మరింత ఆదరణ దక్కేలా కనిపిస్తోంది. చిత్ర యూనిట్‌కు అభినందనలు.' అన్నారు. నిర్మాత విజయ్ మాట్లాడుతూ...'సినిమాపై నమ్మకంతో ఎక్కువ థియేటర్లలో విడుదల చేశాం. అమెరికాలో ఎనభై స్క్రీన్స్ తీసుకున్నాం. చాలా మంది ఎందుకు అన్న థియేటర్లు వేస్తున్నారు అన్నారు. తొలి రోజు నుంచే మొత్తం స్క్రీన్స్ విజయవంతంగా ప్రదర్శితం అవుతున్నాయి. ముందు వద్దన్న వాళ్లే...మీరు మంచి నిర్ణయం తీసుకున్నారు అంటున్నారు. చిత్ర ద్వితీయార్థంలో ప్రేక్షకులు బాగా నవ్వుతున్నారు.' అని చెప్పారు. నాయిక తాప్సీ మాట్లాడుతూ..'చిత్రం మిమ్మల్ని ఆకట్టుకునేలా ఉంటుందని చెప్పాను. అప్పుడు నమ్మని వాళ్లు ఇప్పుడు చిత్ర విజయాన్ని చూసి నమ్ముతున్నారు. మాకున్న విశ్వాసాన్ని 'ఆనందో బ్రహ్మ' నిజం చేసింది' అంది. చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు దర్శకుడు మహి కృతజ్ఞతలు తెలిపారు.

నదియా పోలీస్ పాత్రలో



సెకండ్ ఇన్నింగ్స్‌లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రల ద్వారా నదియా ఆకట్టుకుంటోంది. దృశ్యం చిత్రంలో పోలీస్ పాత్రలో ఆమె కనబరిచిన అభినయం ప్రేక్షకులను ఎంతగానో హత్తుకుంది. ఇప్పుడు పోలీస్ పాత్రలో మరోసారి తన నట కౌశలాన్ని ఆమె ప్రదర్శించిందట. తమిళంలో రూపొందిన తిరుక్కువరాధకాది చిత్రం విజయం సాధించడంతో దానిని తెలుగులో దేవి పేరుతో అనువదిస్తున్నారు. డి.తులసీదాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నదియా పోలీస్ పాత్రలో నటించింది. వైనవి సమర్పణలో సువర్ణ పిక్చర్స్ పతాకంపై సువర్ణ తెలుగు ప్రేక్షకులకు అందించబోతున్న ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సన్నద్ధమవుతోంది. పగ, ప్రతీకారాల నేపథ్యంలో హారర్ కథాంశంతో రూపొందిన ఈ చిత్రం తెలుగులో కూడా విజయవంతమవుతుందన్న నమ్మకాన్ని నిర్మాత వ్యక్తంచేస్తూ, నదియా పాత్రను మలిచిన విధానం చాలా బావుంటుందని అన్నారు. ఈ చిత్రంలోని ఇతర పాత్రల్లో కోవై సరళ, ఇనియా, ఆర్తి, సంగీత, అర్చన తదితరులు తారాగణం. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సంజీవ్ శంకర్, సంగీతం: ఎం.జి.శ్రీకుమార్.

సాయిపల్లవి, దుల్కర్ హేయ్... పిల్లగాడ

ఫిదా ఫేమ్ సాయిపల్లవి, ఓకే బంగారం ఫేమ్ దుల్కర్ సల్మాన్ జంటగా నటించిన కలిసి నటించిన మళయాల సినిమా కలి. ఈ చిత్రం తెలుగులో లక్ష్మీ చెన్నకేశవ ఫిలింస్ పతాకంపై పంపిణీదారు డి.వి.కృష్ణస్వామి అనువదిస్తున్నారు. తెలుగులో హేయ్.. పిల్లగాడ అని టైటిల్ నిర్ణయించారు.

ఈ చిత్రం లోగోను ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలి చిత్రం మళయాలం, తమిళంలో పెద్ద విజయం సాధించింది. తెలుగులో కూడా ఆ స్థాయి హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

రచయిత భాషశ్రీ మాట్లాడుతూ హేయ్.. పిల్లగాడ అనువాద కార్యక్రమాలు పూర్తయ్యాయి. అందరినీ ఆకట్టుకునే చిత్రమిది. ఇందులో నేను భాగస్వామి అయినందుకు ఆనందంగా ఉంది అన్నారు.

నిర్మాత డి.వి.కృష్ణస్వామి మాట్లాడుతూ దుల్కర్ సల్మాన్, సాయి పల్లవి జంటగా నటించిన హేయ్.. .పిల్లగాడ టిపికల్ లవ్‌స్టోరీ. సెప్టెంబర్ 8న విడుదల చేస్తున్నాం. ఈ సినిమాను ఫిదాలాగనే హిట్ చేస్తారనే నమ్మకం ఉంది అన్నారు. ఈ చిత్రానికి మాటలు బాషాశ్రీ, సాహిత్యం సురేంద్ర కృష్ణ సంగీతం గోపీసుందర్, ఛాయాగ్రహణం గిరీష్ గంగాధరన్, దర్శకత్వం సమీర్ తాహిర్.



సాయిపల్లవి, దుల్కర్ సల్మాన్

ఎవరికి ఎంత ఇస్తారో తెలుసు...!



రాధికా ఆప్టే

బాలీవుడ్‌లో బోల్డ్ బ్యూటీగా రాధికా ఆప్టేకు పేరుంది. ఈ భోళాతనం తెరపైనే కాదు తెరవెనుకా ప్రదర్శిస్తుంది. స్వేచ్ఛగా కనిపించడమే కాదు మాట్లాడుతుంది. మనసులో ఉన్నది పైకి అనేస్తుంటుంది. నచ్చినట్లు ప్రవర్తిస్తుంటుంది. వీటిలో కొన్ని విమర్శలకు దారి తీస్తుంటాయి. అయితే ఇటీవల ఓ సందర్భంలో రాధికా ఆప్టే ఓ విషయంలో తన బాధను వ్యక్తం చేసింది. అది చిత్ర పరిశ్రమలో ఉన్న ఆడా మగా వివక్ష గురించి. లేడీ సూపర్‌స్టార్స్ ఉన్నారనే విషయాన్ని ఒప్పుకునేందుకు ఎవరికీ మనసు రాదని రాధికా ఆవేదన పడింది. ఇది ఎవరూ జీర్ణించుకోరని చెప్పింది. ఇందుకు లింగవివక్షే కారణమని తెలిపింది. తనకున్న ఆడా మగా స్నేహితుల్లో ఎవరెవరికి ఎంతెంత చెల్లిస్తారో తెలుసని చెప్పింది. ఇందులో హీరోలకు, హీరోయిన్లకు పారితోషకాల్లో ఉన్న తేడా ఎంతుందో తెలిపింది. రాధికా ఆప్టే మాట్లాడుతూ...'బాలీవుడ్‌లో చాలా అసమానత ఉంది. ఇప్పుడున్న నాయకా నాయికల్లో నాకు చాలా మంది స్నేహితులున్నారు. వాళ్లకిచ్చే పారితోషకాల్లో ఆడా మగాకు చాలా తేడాలున్నాయి. మగవాళ్లకు మూడు రెట్లు ఎక్కువగా చెల్లిస్తున్నారు. ఇక్కడి నాయికల్లో చాలా మంది సూపర్‌స్టార్లు ఉన్నా...కొంతమందికే ఆ పేరు దక్కుతోంది. ఇప్పుడిప్పుడే పరిస్థితిలో మార్పు వస్తోంది. అయినా వ్యత్యాసం అందనంత దూరంలో ఉంది.' అని చెప్పింది. చివరిసారిగా రజినీకాంత్ 'కబాలీ' సినిమాలో కనిపించిన రాధికా...తర్వాత చిత్రాలేవీ చేయలేదు. కొత్తగా స్ఫూర్తిని, శక్తినీ పొందేందుకు కావాలనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపింది.



ఇలియానా

పెళ్లైందుకు... కలిసి ఉండటం ముఖ్యం...!

పెళ్లికి, సహ జీవనానికి పెద్ద తేడా ఏం లేదని చెబుతోంది గోవా సుందరి ఇలియానా. నచ్చిన వ్యక్తితో కలిసి ఉండటం ముఖ్యమని అంటోంది. కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాకు చెందిన ఆండ్రూ నీబోన్‌తో సన్నిహితంగా ఉంటోంది ఇలియానా. త్వరలో పెళ్లి చేసుకుంటారా అని అడిగితే....పెళ్లి తంతుపై తనకు నమ్మకం లేదని అంది. ఇటీవల ఓ సందర్భంలో ఈ బ్యూటీ మాట్లాడుతూ...'పెళ్లయ్యాక ఇద్దరి జీవితాల్లో చాలా మార్పులు వస్తాయి. ప్రాధాన్యాలు మారిపోతాయి. కలిసి ఉంటే అదే బంధాన్ని స్వేచ్ఛగా కొనసాగించవచ్చు. పెళ్లి కంటే ఈ బంధమే మరింత దగ్గరగా ఉంచుతుంది. నా దృష్టిలో పెళ్లికి, సహ జీవనానికి పెద్ద తేడా లేదు. కోరుకున్న వాడితో ఉండటమే నేను కోరుకునేది. నా సినిమాల విషయాలు అతనికి (ఆండ్రూ నీబోన్) చెప్పను. నాయిలను ఎంతో మంది ప్రేమిస్తారు. ఇష్టపడతారు. అదే సమయంలో మాపై జరిగే దుష్ప్రచారం కూడా ఎక్కువే ఉంటుంది. నా ప్రేమ గురించి ఆండ్రూకు చెప్పే సమయం కోసం వేచి చూస్తున్నా. చాలా మంది అతను భారతీయుడు కాదు కదా ఎందుకు ప్రేమిస్తున్నావని అడుగుతున్నారు. నాకది పిచ్చితనంగా అనిపిస్తుంది. ఆండ్రూ నాకు ప్రత్యేకం.' అని చెప్పింది. ఇక కెరీర్ గురించి మాట్లాడుతూ...'కథలో నా పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉందనేది మొదటగా చూస్తాను. పేరున్న నటీనటులు ఉన్నారని సినిమాలు ఒప్పుకోను. రణ్‌బీర్ కపూర్, ప్రియాంకా చోప్రా నటిస్తున్నారని తెలిసినా...నేను 'బర్ఫీ' ఒప్పుకోవడానికి చాలా సమయం తీసుకున్నాను. నటిగా స్వార్థంగా ఆలోచిస్తా. గొప్ప సినిమాలో నాకు పేరు రావాలని ప్రయత్నిస్తాను.' అని అంది. ఇటీవలే 'ముబారకన్' సినిమాలో కనిపించిన ఇలియానా...ప్రస్తుతం మిలన్ లుథ్రియా దర్శకత్వం వహిస్తున్న 'బాద్‌షాహో' లో నటిస్తోంది.

పన్నీర్‌కు పార్టీ



- కీలక దశకు విలీన చర్చలు
- మంత్రివర్గంలోకి పన్నీర్ వర్గం
- శశికళ వర్గంపై వేటుకు రంగం సిద్ధం
- రెండు వర్గాల కలయిక ఎన్డీఏ ప్లాన్

చెన్నై: తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అమ్మపార్టీలోని రెండు వర్గాలు ఒక్కటౌతున్న తరుణంలో ఎవరెవరికి ఏఏ హోదా దక్కుతుందనే అంశం చర్చనీయాంశమైంది. సీఎం పళనిస్వామి వర్గంతో చేతులు కలిసి శశికళను పార్టీ నుంచి పూర్తిగా దూరం చేయాలనుకుంటున్న మాజీ సీఎం పన్నీర్ సెల్వం తన లక్ష్యాన్ని దాదాపుగా నెరవేర్చుకున్నారు. పళనితో పలుమార్లు భేటీ అయిన పన్నీర్ కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. త్వరలో శుభవార్త చెబుతామని పన్నీరు సెల్వం భేటీ తర్వాత ప్రకటించారు. అన్నాడీఎంకే వర్గాల సమాచారం ప్రకారం పన్నీర్ సెల్వం పార్టీ వ్యవహారాలను, పళనిస్వామి ప్రభుత్వ వ్యవహారాలు చూసుకుంటారని తెలుస్తోంది. ప్రస్తుతం సీఎంగా ఉన్న పళనిస్వామి ఆ పదవిలోనే కొనసాగుతూ... పన్నీర్ వర్గానికి చెందిన వారిలో ఒకరికి డిప్యూటీసీఎం పదవి కట్టబెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనను కొన్నాళ్లు పార్టీ వర్గాలకు దూరం చేసిన శశికళపై కక్షసాధించేందుకు పన్నీరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రెండు వర్గాలు ఒక్కటైన వెంటనే పార్టీ ఆఫీసు బేరర్లతో శశికళను అన్నాడీఎంకే నుంచి సాగనంపాలని ప్లాన్ చేశారు. అయితే శశికళ వర్గానికి చెందిన టీవీవీ దినకరణ్‌ను పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీపదవి నుంచితప్పించాలన్న అడ్వకేట్, మహిళా విభాగాల నిర్ణయాన్ని పార్టీ జనరల్ సెక్రటరీ,ఎంపీతంబిదురై వ్యతిరేకించారు. దీంతో అన్నాడీఎంకేలో శశికళ వర్గం తొలగించిన తర్వాతే పార్టీకి పునరుత్తేజం వస్తుందన్న భావనను పన్నీర్ సెల్వం..పళనితో వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

పార్టీ గుర్తు వివాదం సమసిపోయేనా..?

పళని, పన్నీర్ వర్గాలు ఒక్కటైతే పార్టీ గుర్తుపై ఉన్న వివాదం కూడా సమిసిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమ్మమరణం తర్వాత శశికళ వర్గం పన్నీర్ సెల్వంను పార్టీకి దూరం చేయడంతో ఆర్కే నగర్ ఉప ఎన్నికల సమయంలో పార్టీ గుర్తు రెండాకులపై సెల్వం ఈసీని ఆశ్రయించారు. పార్టీ గుర్తు తమకే చెందుతుందని వాదించారు. మరోవైపు శశికళవర్గం కూడా రెండాకుల గుర్తు తమదే నంటూ ఈసీ ముందు వాదించింది. దీంతో ఈ వివాదాన్ని ఎన్నికల కమిషన్ పెండింగ్ లో పెట్టింది. పన్నీర్ అనుకున్న లక్ష్యం నెరవేరి శశికళవర్గాన్ని పూర్తిగా పార్టీ నుంచి బహిష్కరిస్తే రెండాకుల గుర్తు వివాదానికి తెరపడటం ఖాయం. ఈసీ కి లంచం ఇవ్వచూపిన కేసులో శశికళ వర్గం నేత దినకరణ్ అభియోగాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పార్టీ గుర్తు తమకు దక్కుతుందని సెల్వం వర్గీయులు భావిస్తున్నారు. రెండు వర్గాలు కలిస్తే అది 2019 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి కలిసివచ్చే అంశమే.



రెండు వర్గాలు కలిస్తే సంతోషం: పళని స్వామి

అన్నాడీఎంకే పార్టీలోని రెండువర్గాలు ఏకమైతే తనకు అంతకన్నా కావాల్సిందేముంటుందని సీఎం పళనిస్వామి తెలిపారు. అయితే కొన్ని విభేదాల కారణంగా ఇంకా పన్నీరు వర్గంతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పన్నీర్ వర్గానికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే అవకాశం ఉందా అన్న మీడియా ప్రశ్నకు పళని స్వామి సమాధానం దాటవేశారు.

రాజీవ్ గాంధీకి ప్రధాని నివాళి



న్యూఢిల్లీ: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీని, ప్రధాని నరేంద్ర మోడీ గుర్తు చేసుకున్నారు. రాజీవ్ 73వ జయంతి సందర్భంగా ఆయనకు ట్విట్టర్ ద్వారా నివాళి అర్పించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనతో పాటు దేశానికి చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకుందామని ప్రధాని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 1944 ఆగస్ట్ 20న జన్మించిన రాజీవ్ గాంధీ, 1991 మే 21న తమిళనాడులో ఎన్నికల ప్రచారం సందర్భంగా మానవ బాంబు దాడిలో హత్యకు గురయ్యారు. ఆదివారం రాజీవ్ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆయన సమాధి వీర్‌భూమి వద్ద పూలమాలలతో నివాళి అర్పించారు.

వేర్పాటుదాదులు, మావోలకు నిధుల కొరత



ముంబై: పెద్ద నోట్ల రద్దుతో కశ్మీర్ వేర్పాటువాదులు, మావోయిస్టులకు నిధుల కొరత ఏర్పడిందని, దీంతో వారి కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. ఆదివారం మహారాష్ట్ర ముంబై బీజేపీ అధ్యక్షుడు నిర్వహించిన కార్యక్రమంలో నవ భారత్‌కు ప్రతిజ్ఞ అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. 2016 నవంబర్ 8న ప్రధాని మోడీ పెద్ద నోట్లను రద్దు చేయడంతో దేశానికి చాలా లాభాలు కలి గాయని అరుణ్ జైట్లీ తెలిపారు. ఆర్థిక వ్యవస్థ పరిధిలోని లేని ధనమంతా బ్యాంకులకు చేరిందని, దీంతో నిధుల దుర్వినియోగం బాగా తగ్గిందన్నారు. పెద్ద నోట్ల రద్దుకు ముందు జమ్మూకశ్మీర్‌లో ముస్లిం యువత రాళ్ళ దాడులు భారీగా జరిగాయని, నాడు వేలాల్లో యువకులు పాల్గొనగా నేడు పదుల సంఖ్యలోనైనా కనిపించడం లేదన్నారు. పెద్ద నోట్ల రద్దుతో వేర్పాటువాదులతోపాటు మావోయిస్టు లకు నిధుల కొరత ఏర్పడిందని, దీంతో వారి కార్యకలాపాలు బాగా తగ్గాయని అరుణ్ జైట్లీ వివరించారు. నవ భారత్ నిర్మాణమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా మరింత కఠిన నిర్ణయాలకు కేంద్రం వెనకాడబోదని ఆయన స్పష్టం చేశారు.

డార్జిలింగ్‌లో హై అలర్ట్



డార్జిలింగ్: పశ్చిమ బెంగాల్ శివారు డార్జిలింగ్ కొండ ప్రాంత పోలీస్ స్టేషన్లలో హై అలర్ట్ నెలకొంది. గడచిన 24 గంటల్లో రెండు బాంబు పేలుళ్ళు జరగడంతో పోలీసులు మరోసారి అప్రమత్తమయ్యారు. కాలింపాంగ్ పోలీస్ స్టేషన్ బయట అధిక తీవ్రత కలిగిన బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో రాకేష్ రావత్ అనే వ్యక్తి మృతి చెందగా హోంగార్డు, ఓ జవాన్ గాయపడ్డారు. దీనికి కొన్ని గంటల ముందు డార్జిలింగ్‌లో జరిగిన మరో బాంబ్ బ్లాస్ట్‌లో కొన్ని షాపులు ధ్వంసమయ్యాయి. బెంగాల్ భాషను బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ గూర్ఖాలాండ్ ప్రత్యక రాష్ట్రం కోసం గూర్ఖా జనముక్తి మోర్చా పిలుపునిచ్చిన నిరవధిక బంద్ 69 రోజులకు చేరింది. ఈనేపథ్యంలో వరుస బాంబు పేలుళ్ళతో డార్జిలింగ్ కొండ ప్రాంతం దద్దరిల్లడంతో అక్కడ మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లను హైఅలెర్ట్ చేశారు. మరోసారి ఆందోళనలు చెలరేగితే అణచివేసేందుకు పోలీసులకు కొత్త ఆయుధాలను అందజేశారు. మరోవైపు బాంబు పేలుళ్ళకు సంబంధించి జేజీఎం చీఫ్ బిమల్ గురుంగ్‌తో పాటు మరి కొందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే ఈ ఆరోపణలను ఆయన ఖండించారు.

ఉగ్ర చర్యలు మానుకో

- పాకిస్థాన్‌కు అమెరికా హెచ్చరిక

ఇస్లామాబాద్: తీవ్రవాద చర్యలకు పాకిస్థాన్ పుల్‌స్టాప్ పెట్టాలని అమెరికా పేర్కొంది. తన గడ్డపై ఉగ్రవాద చర్యలకు జరగకుండా చూడాలని చెప్పింది. ఈ మేరకు యూఎస్ కంట్రోల్ కమాండ్ కమాండర్ జనరల్ జోసెఫ్ వేటల్ పాక్‌కు సూచించారు. గత వారం రోజులుగా పాక్‌లో పర్యటిస్తున్న ఆయన ఈ విషయాన్ని ఆ దేశ ప్రధాని షాహీద్ ఖాన్ అబ్బాసీకి తెలిపినట్లు పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని అన్ని పార్టీల నాయకులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని పాక్ అమెరికన్ ఎంబసీ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా-పాక్ మధ్య సైనిక సహకారం కొనసాగుతుందని ప్రకటించింది. శాంతి సుస్థిరతకు ఇరు దేశాలు కలసి పనిచేయాలని అమెరికా ఆక్షాంచింది. భారత్-పాక్ మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యలను చర్చించేందుకు చర్యలు చేపట్టాలని కోరింది.

యూకే కంపెనీల సాయంతో ఐసిసిఎస్ కార్యకలాపాలు

ప్రాశ్చాత్య దేశాల్లో ఉగ్రదాడులు నిర్వహించేందుకు ఐసిసిఎస్ యూకే సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఉపయోగించుకుంటుంది. ఇటీవల జరిగిన స్పెయిన్, ఫిన్‌ల్యాండ్ దాడులకు ఆయా కంపెనీలను ఉపయోగించుకొనే నిధులు సముకూర్చుకున్నట్లు ఓ అధికారిక నివేదిక వెల్లడించింది. బ్రిటన్‌లో పలు నకిలీ కంపెనీలను నెలకొల్పి వాటి ద్వారా ఐసిసిఎస్ ఆర్థిక కార్యకలాపాలు జరుపుతున్నట్లు తెలిపింది. ఈ నివేదికను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వేస్టిగేషన్ చేసిందని ఆదివారం 'ది సండేటైమ్స్' అనే పత్రిక తన సంపాదకియంలో వెల్లడించింది. బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర దేశాలు ఐటీ నిపుణుల పేరుతో కంపెనీలు స్థాపించి నిధులను తమ కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నట్లు చెప్పింది. ఆ కంపెనీ సాయంతో సుమారు 7700 యూఎస్ డాలర్లు లావాదేవీలు జరిపినట్లు నివేదిక బహిర్గతపరిచింది. ఈ కేసులో మహ్మద్ ఎల్‌సినావేను విచారిస్తే పలు కీలక సమాచారం వెల్లడైనట్లు తెలిపింది.



పాక్ పౌరులుగా 298 మంది భారతీయులు

గడచిన ఐదు సంవత్సరాల కాలంలో 298 మంది పాకిస్థాన్ పౌరులుగా గుర్తించబడ్డారు. పాక్‌కు వలస వెళ్ళిన 298 మందికి ఆ దేశ ప్రభుత్వం జాతీయులుగా గుర్తించి పౌరసత్వం అందజేసింది. వీరంతా దశలవారీగా పౌరసత్వాన్ని పొందినట్లు పాకిస్థాన్ భద్రతా విభాగం అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ హోంశాఖ ఆ దేశ నేషనల్ అసెంబ్లీలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2012లో 48, 2013లో 78, 2014లో 76, 2015లో 15, 2016లో 69 మంది పాక్ పౌరసత్వం పొందినట్లు తెలిపారు. ఇతర దేశస్థులకు పౌరసత్వం ఇవ్వడం తమకు ఇబ్బందికరంగా మారిందని పాక్ విదేశాంగ అధికా రులు వెల్లడించారు. విదేశీ ప్రజానీకం ఎంతోమంది దేశంలోకి అక్రమంగా చొరబడి నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇండియా, అఫ్ఘనిస్థా న్, బంగ్లాదేశ్, బర్మా తదితర దేశాల నుంచి పాక్‌కు చొరబాటు ఉంటుందన్నారు.

ఐఎస్ఐ ఆక్రమణపై పీఓకేలో నిరసనలు

పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐకు పీఓకేలో వేల ఎకరాల భూభాగాన్ని పాక్ సర్కారు కేటాయించడంపై గిల్‌జిత్ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా తమ నుంచి భూభాగాన్ని సర్కారు సాయంతో ఐఎస్ఐ స్వాధీనం చేసుకుంటుందని నిరసనలు చేపట్టారు. వేల ఎకరాలు పాక్ ప్రభుత్వం ఐఎస్ఐకి ఏ విధంగా కేటాయిస్తుందని నిలదీస్తున్నారు. ముందుగా ప్రభుత్వం కెనాల్ ల్యాండ్ కోసం మూడు వేల ఎకరాలు స్వాధీనం చేసుకుందని స్థానికులు వెల్లడించారు. అయితే, మరో ప్రకటనలో మాత్రం 20 వేల ఎకరాలు కేటాయించినట్లు చూపింది. దీంతో, ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు ప్రభుత్వ తీరును స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ పేరుతో కేటాయింపులు అడ్డగోలుగా చేసినట్లు చెబుతున్నారు. స్థానికుల భూమి ఐఎస్ఐ ఇవ్వడంతో వారంతా నిరాశ్రయులు అయ్యారని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ వాదిస్తుంది. భూములు కోల్పోయిన వారికి స్థలం కేటాయించాలని ఆ పార్టీ నాయకులు సూచించారు. ప్రభుత్వం వారికి న్యాయం చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

విద్యుదాఘాతానికి నలుగురు దుర్మరణం

జైపూర్: రాజస్థాన్ జైపూర్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలో ఆదివారంనాడు విద్యుదాఘాతానికి నలుగురు దుర్మరణం చెందినట్టు పోలీసులు తెలిపారు. ప్రతాప్‌గఢ్ జిల్లాలో భారీ వర్షం కారణంగా భూరి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అయితే, మృతులు తమ పొలం వర్షపు నీటితో నిండిఉండటాన్ని చూడటానికి పొలానికి వెళ్లినప్పుడు విద్యుత్ సప్లయ్ వచ్చింది. వీరి పొలానికి ఆనుకుని విద్యుత్ స్థంభం కూడా ఉంది. మృతులు పొలంలో ఉన్న నీటిలో ఉండగానే విద్యుత్ సప్లై రావడంతో విద్యుదాఘాతానికి అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు కాలు(25), అనిల్(16), ప్రియాంక(11), అంబాలా(16)గా గుర్తించినట్టు ఘంటాలి మహవీర్ సింగ్(ఎస్‌హెచ్‌వో) తెలిపారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్టు, పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు సింగ్ పేర్కొన్నారు.

ఉదయ్‌పూర్‌లో ఆస్ట్రేలియన్ మృతదేహం లభ్యం

జైపూర్: ఉదయ్‌పూర్‌లో ఆదివారంనాడు అనుమానాస్పద పరిస్థితుల్లో ఒక ఆస్ట్రేలియన్ మృతదేహం లభ్యమయినట్టు పోలీసులు తెలిపారు. శిల్పాగ్రాం ప్రాంతంలో లభ్యమైన మృతుడు మిచెల్ జేమ్స్(59)గా గుర్తించినట్టు ఏఎస్ఐ రామ్ సింగ్ ఛుందావట్ తెలిపారు. జులై 28న హోటల్‌లో జేమ్స్ ఒక రోజు ఉన్నాడని, అక్కడ మొబైల్ కొనుగోలు చేసిన రసీదు దొరికినట్లు ఆయన వివరించారు. అయితే, జేమ్స్ దేహంపై ఎటువంటి దెబ్బలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, అయితే, జేమ్స్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడా, లేక ఎవరైనా హత్యచేశారా అనేది దర్యాప్తులో తేలుతుందని సింగ్ వెల్లడించారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచామని, కుటుంబ సభ్యులు ఉదయ్‌పూర్‌కు చేరుకున్నప్పుడు పోస్టుమార్ నిర్వహిస్తామని సింగ్ పేర్కొన్నారు.

ఆర్మీలోనూ రిజర్వేషన్లు: రామ్‌దాస్



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆర్మీ రిక్రూట్ మెంట్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీతో చర్చిస్తానన్నారు. భారతీయ ఆర్మీలో పనిచేయడం ఉద్యోగంగా భావించకూడ దన్న అథవాలే...అది దేశ సేవగా భావించాలన్నారు. దేశానికి సేవ చేసే భాగ్యం ఎస్సీ, ఎస్టీ ఓసీలకు కల్పించాలన్న ఉద్దేశంతోనే తాను ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలి పారు. అయితే రాందాస్ వ్యాఖ్యలపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. మంత్రిగారు చెప్పినట్లు ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో కూడా రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తే మెరిట్...శక్తి సామర్థ్యాలు కలిగిన అభ్యర్థులు అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉంటుంది.

హెచ్1-బీ దరఖాస్తుల్లో మనమే టాప్!




న్యూఢిల్లీ: అమెరికాలో ఐటీ, ఇతర ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే హెచ్1-బీ వీసాల విషయంలో ఇండియా అగ్రస్థానంలో ఉంది. జులై వరకు హెచ్-బీ వీసాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 2.47 లక్షల దరఖాస్తులతో భారతీయులు తొలిస్థానంలో ఉన్నారు. మొత్తం దరఖాస్తుల్లో ఇవి 74 శాతం. 2015-16 సంవత్సరంలో 3.45 లక్షల దరఖాస్తులకు ఆమోదం లభించగా ఇందులో 2.56 లక్షలు భారతీయులవేకావడం గమనార్హం. గతంతో పోల్చుకుంటే ఈ ఆర్థికసంవత్సరం మూడు త్రైమాసికాల్లో వీసా దరఖాస్తుల సంఖ్య పెరిగింది. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా చైనా నుంచి 35,720 మంది దరఖాస్తు చేసుకున్నారు. 3,551 దరఖాస్తులతో మూడో స్థానంలో కెనాడా నిలిచింది. 2006 అక్టోబరు 1 నుంచి 2017 జూన్ 30 వరకు ఇండియా నుంచి 21.83 లక్షల దరఖాస్తులు రాగా, చైనా నుంచి 2.96 లక్షలు, ఫిలిప్పైన్స్ నుంచి 85,918 దరఖాస్తులు వచ్చాయి.

ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు



భోపాల్: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మహిళలకు వరాలు ప్రకటించారు. అటవీ శాఖ మినహా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. 'మేధావి ఛత్ర సమ్మేళన్'లో ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ 33 శాంతి రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. 2015 నుంచి 12వ తరగతిలో 75 శాతం మార్కులు లేదా సీబీఎస్ఈలో 85 శాతం మార్కులు సాధించి... వైద్యవిద్య, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని కూడా చౌహాన్ ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు 'స్కూల్ ఛలే హమ్' క్యాంపెయిన్ చేపట్టినట్టు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ 'న్యూ ఇండియా', 'నయా మధ్యప్రదేశ్' కోసం తీసుకుంటున్న చొరవను శివరాజ్ సింగ్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

ఐక్యూలో ఐన్‌స్టీన్‌ను మించిపోయాడు



లండన్: భారత సంతతికి చెందిన 12 ఏళ్ల బాలుడు ఐక్యూలో ఐన్‌స్టీన్‌ను మించిపోయాడు. బ్రిటన్‌లోని ఛానల్ -4 నిర్వహించిన ''చైల్డ్ జీనియస్'' షోలోని మొదటి రౌండ్‌ను రాహుల్ అవలీలగా అధిగమించాడు. 15 ప్రశ్నల్లో 14 గింటికి టకీమనీ సమాధానమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. రాహుల్ ఇచ్చిన సమాధానాల తీరుతో అతడి ఐక్యూ 162 గా ఉన్నట్లు నిపుణులు అంచనా వేశారు. అంటే ప్రముఖ శాస్త్రవేత్త కంటే ఈ బుడ్డోడి ఇంటెలిజెన్స్ లెవల్ ఎక్కువన్న మాట. టీవీ షోలో మొత్తం 20 మంది చిన్నారులు పాల్గొనగా..ఈ వారానికి ఒకరిని విజేతగా ప్రకటించారు.

నిర్లక్ష్యమే ప్రాణాలు తీసింది



- మరమ్మతుల సమాచారమివ్వని యంత్రాంగం
- వెరసి పట్టాలు తప్పిన రైలు
- 156కు పెరిగిన క్షతగాత్రుల సంఖ్య
- పోలీసుల కేసు నమోదు
- బాధితుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు

లక్నో: కళింగ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ మిగిల్చిన విషాదానికి అధికారుల అలసత్వమే అసలు కారణంగా తెలుస్తోంది. ముజఫర్‌నగర్, మీరట్ జోన్ ట్రాకులకు మరమ్మతులు చేపడుతున్న సమాచారం ఉత్కల్ రైలు డ్రైవర్‌కు ఇవ్వలేదు. దీంతో, ఆ ట్రైయిన్ డ్రైవర్ రైలును ఎప్పటి మాదిరిగానే వేగంగా నడిపించారు. వెరసి రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 25 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా క్షతగాత్రుల సంఖ్య 156కు పెరిగిందని స్థానిక అధికార యంత్రాంగం వెల్లడించింది. ముజఫర్‌నగర్ జోన్ రైల్వే ఇంజనీర్, ఇతర సిబ్బందిపై యూపీ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల కోసం ప్రత్యేకంగా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైలు ప్రమాదానికి సమాచార లోపమే అసలు కారణంగా తెలుస్తోంది. ఈ ఘటన విషయం తెలియగానే దీన్ని ఉగ్రవాద చర్యగా రైల్వే శాఖ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వవర్గాలు అనుమానించాయి. దీంతో, ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎఫ్)ను రంగంలో దిగి విచారణ చేపట్టాయి. అయితే, ప్రమాదంలో ఉగ్రవాదుల ప్రమేయం ఏమి లేదని ఏటీఎఫ్ బృందాలు తేల్చాయి. మానవ తప్పిదమే ఘటన జరిగేందుకు కారణమని యూపీ సర్కారు జరిపిన విచారణలో తేలింది. గత కొద్ది రోజులుగా మీరట్, ఖతౌళి, ముజఫర్‌నగర్ తదితర ప్రదేశాల్లో మరమ్మతులు జరుగుతున్నాయి. అటువంటి సందర్భాల్లో సంబంధిత రైలు డ్రైవరుకు సమాచారం అందించాల్సి ఉంటుంది. దానికి అనుగుణంగా రైలు వేగాన్ని డ్రైవర్ నియంత్రణలో ఉంచుకుంటారు. అయితే, రిపేర్లు జరుగుతున్న విషయాన్ని డ్రైవర్‌కు సూచించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. నార్తర్న్ డ్రైవర్‌కు సూచించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 156 మంది తీవ్రంగా గాయపడ్డారు. అందులో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయాన్ని యూపీ సీఎం ప్రత్యేక కార్యదర్శి అవనీస్ కుమార్ అవస్థీ ఆదివారం వెల్లడించారు. అయితే కేంద్ర రైల్వే శాఖ మాత్రం ప్రమాదంలో కేవలం 21 మంది మృతి చెందారని, 97 మంది క్షతగాత్రులైనట్లు వెల్లడించారు. గాయపడ్డవారిని మీరట్, ముజఫర్‌నగర్‌లోని పలు ఆసుపత్రుల్లో చేర్పించినట్లు అధికారులు వెల్లడించారు.14 కోచ్‌లు పట్టాలు తప్పడంతో ఈ ఘటన సంభవించింది. ముజఫర్‌నగర్ అధికారులు ఇప్పటికే బాధితుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రయాణికుల కుటుంబాలు 0131-2436918, 0131-2436103, 0131-2436564 సంప్రదించాలని కోరారు. రెస్క్యూ చర్యల్లో భాగంగా హైటెక్ క్రేన్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.


కేసు నమోదు చేసిన పోలీసులు

ముజఫర్‌నగర్ రైలు ప్రమాదంలో ఐపీసీ 304ఏతో పాటు వివిధ సెక్షన్ల కింద నమోదు చేశారు. ప్రమాదం కారణంగా ట్రాక్ దెబ్బతినడంతో మీరట్ రైల్వేలైను వెళ్ళే పలు రైళ్ళ సర్వీసులను దారి మళ్ళించారు. సాయంత్రం ఆరు గంటల్లోగా ట్రాక్ పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని రైల్వే అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపడు తున్న సిబ్బందికి స్థానికులు సాయం చేశారు.

మరమ్మతులపై సోషల్ మీడియాలో విమర్శలు

ఉత్తరప్రదేశ్ ట్రాక్ నిర్వహణ పనులే ప్రమాదానికి అసలు కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ ఇద్దరు అధికారులు మాట్లాడుకోవడం 15 నిమిషాల నిడివి గల ఆడియో క్లిప్‌లో స్పష్టంగా ఉంది. ఘటనా స్థలంలో పనులు జరుగుతుంటే, అప్రమత్తంగా ఉండాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం వహించారని ఆ ఆడియోక్లిప్‌లో ఉంది. వెల్డింగ్ పనులు చేసిన సిబ్బంది ఒకచోట పట్టా కూడా బిగించకుండానే వెళ్ళిపోయారన్న సంభాషణకు కూడా ఉంది. బహుశా అదే ప్రమాదానికి కారణమైందని చర్చ జరుగుతుంది. దాంతోపాటు పట్టాలపై కొన్ని పరికరాలను వదిలి వెళ్ళినట్లు కూడా వాళ్ళు చర్చించుకున్నారు. మరమ్మతులు జరిగే సమయంలో ముందస్తు హెచ్చరికలు, కనీసం ఎర్రజెండా అయినా వాళ్ళు ఉంచాల్సి ఉంటుంది. ఇక రైల్వే అధికారుల సంభాషణ సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతుండగా, ఆడియో క్లిప్‌పై దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక రైల్వే బోర్డు అధికారి మహమద్ జంషెడ్ వెల్లడించారు.

బాధ్యులెవరో తేల్చండి!: సురేష్ ప్రభు



ఈ ప్రమాదానికి గల కారణాలను అన్వేషించేందుకు కమిటీ నియమించామని రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు చెప్పారు. కారణాలను ఆదివారం సాయంత్రంలోగా ఇవ్వాలని బోర్డుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అయితే, విచారణ కమిటీ ఇప్పటికే తన ఇన్వెస్టిగేషన్‌ను పూర్తి చేసిన బోర్డు నివేదిక అందజేసినట్టు తెలిసింది. మరోవైపు పట్టాలకు మరమ్మతులు కూడా కొనసాగుతున్నాయి.

కాగితానికే కకోద్కర్ కమిటీ సూచనలు

ముజఫర్‌నగర్ ప్రమాద ఘటన భారత రైల్వేల్లో భద్రతను మరోసారి ప్రశ్నిస్తుంది. గత మూడు సంవత్సాలుగా 237 మంది అమయాక ప్రయాణికులు పలు 87 ప్రమాదాల్లో మృతి చెందారు. ఈ ఘటనలో 23 మంది చనిపోగా, 150 మందికి పైగా క్షతగాత్రులుగా మిగిలారు. ఈ లెక్కలు సంస్థలోని డొల్లతనాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి. రైల్వే భద్రతా అంశాలను అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయాలని కోరుతూ 2012లో అప్పటి యూపీఏ ప్రభుత్వం అనిల్ కకోద్కర్ అధ్యక్షతన ఓ కమిటీని నియమించింది. పలు అంశాలను లోతుగా అధ్యయనం చేసిన కమిటీ, ప్రమాదా నివారణకు పలు కీలక సిఫార్సులను ప్రభుత్వానికి అందజేసింది. ఐదేళ్ళు గడిచినా కమిటీ చేసిన సూచనల్లో కీలకమైన సిఫార్సులు కాగితాలకే పరిమితమయ్యాయి. అందులో... ఐదేళ్ళ కాలానికి ప్రయాణికుల భద్రత కోసం లక్ష కోట్లు వెచ్చించడంతో పాటు, రైల్వే భద్రతా ప్రాధికార సంస్థ ఏర్పాటు లాంటివి ఉన్నాయి. రైల్వే బోర్డుపై పని ఒత్తిడి పెరిగినా, భద్రతా ప్రాధికార సంస్థపై ఎలాంటి పురోగతి జరగలేదు.

కమిటీ కీలక సూచనలు

- రైల్వే కార్యకలాపాల పర్యవేక్షణకు సంస్థ ఏర్పాటు
- ఐదేళ్ళలో అన్ని లెవల్ క్రాసింగ్‌ల ఎత్తివేత
- లెవల్ క్రాసింగ్‌లను తొలగించడానికి అయ్యే ఖర్చు రూ. 50 వేల కోట్లు. నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడం ద్వారా ఈ మొత్తాన్ని ఎనిమిదేళ్ళ తిరిగి రాబట్టుకోవచ్చు.
- అన్ని బ్రిడ్జిల వద్ద నీటి మట్టాలు, నీటి ప్రవాహ వేగాలను తరచూ పర్యవేక్షించాలి.
- రైలు లోకో పైలట్‌కు సూచించేలా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిల వద్ద నీటి మట్టాలను కొలిచే పరికరాలు, టర్బైన్ ఫ్లో మీటర్లను బిగించాలి.
- రూ. 20 వేల కోట్ల వ్యయంతో యూరప్ దేశాల మాదిరిగా అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

ధావన్ 132

ఆంధ్రప్రభ క్రీడాప్రభ

సోమవారం 21 ఆగస్టు 2017

హైదరాబాద్ 12



కోహ్లి-అనుష్క ప్రకృతి ప్రేమ

కాండీ: విరాట్ కోహ్లి, అనుష్క శర్మ ప్రకృతి పట్ల తమకెంత ప్రేముందో చూపించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వాళ్లిద్దరు శనివారం లంకలోని కాండీలో ఓ మొక్కను నాటారు. టెస్టుల తర్వాత లభించిన విరామాన్ని విరాట్ తన స్నేహితురాలు అనుష్కతో కలిసి గడిపిన సంగతి తెలిసిందే.



ధావన్ దంచేశాడు

- స్పిన్నర్లు చుట్టేశారు • తొలి వన్డేలో చిత్తుగా ఓడిన లంక
- 43.2 ఓవర్లలో 216కే ఆలౌట్ • భారత్‌కు 9 వికెట్ల గెలుపు

మళ్లీ పాత కథే. ఫార్మాట్ మారినా లంక తలరాత మారలేదు. అలవాటు మార్చుకోలేదు. అదే పేలవ ప్రదర్శన. ఆతిథ్య జట్టు నుంచి కనీస పోరాటపటిమే కరవైంది. ఇటు బ్యాటింగ్‌లోనూ.. అటు బౌలింగ్‌లోనూ కూడా. తొలుత భారత స్పిన్నర్లకు దాసోహమన్న లంక.. తర్వాత భీకర ఫామ్‌లో ఉన్న శిఖర్ ధావన్ రికార్డు సెంచరీతో చెలరేగడంతో బెంబేలెత్తింది. ఫలితం.. దంబుల్లాలో జరిగిన తొలి వన్డేలో టీమ్‌ఇండియా 9 వికెట్ల భారీ తేడాతో లంకపై ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన లంక 43.2 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ 28.5 ఓవర్లలోనే ఓ వికెట్‌కు 220 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. స్పిన్నర్ల మాయాజాలానికి లంక బ్యాట్స్‌మెన్ చిత్తయ్యారు. వీరు 7 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ 10 ఓవర్లలో కేవలం 34 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. చచల్ 60 పరుగులిచ్చి 2, జాదవ్ 26 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. కోహ్లి 82 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు. అజేయ సెంచరీతో చెలరేగిన ధావన్ (132 నాటౌట్, 90 బంతుల్లో, 20 ఫోర్లు, 3 సిక్స్) మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. రెండో డేనైట్ వన్డే 24న పల్లెకెలెలో జరుగుతుంది.

దంబుల్లా: ఏమా జోరు. అలవాటైన ప్రత్యర్థి. అసలే బ్రహ్మాండమైన ఫామ్‌లో ఉన్న ధావన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. పేసర్లను, స్పిన్నర్లను ఒకేలా ఉతికేశాడు. బంతి పగిలేలా.. బౌలర్లు భయపడేలా బాదాడు. ఆ క్రమంలో వన్డేల్లో అత్యంత వేగవంతమైన (71 బంతుల్లోనే 100) చేసి తన రికార్డును తనే తిరగరాసుకున్నాడు. లంకపై ధావన్ వరుసగా 50కి పైగా స్కోరు చేయడం ఇది ఆరోసారి. మొత్తం ప్రత్యర్థి బ్యాట్స్‌మన్ కంటే ఎక్కువ బౌండరీలు సాధించాడు. ఎడాపెడా షాట్లు గుప్పించాడు. షార్ట్ బంతిని సైతం బౌండరీకి తరలించాడు. స్వీప్ షాట్లు గుప్పించాడు. మరో వైపు విరాట్ కోహ్లి (82 నాటౌట్, 70 బంతుల్లో, 10 ఫోర్లు, 1 సిక్స్) కూడా చెలరేగిపోవడంతో భారత్‌కు 28.5 ఓవర్లలోనే విజయం వశమైపోయింది.

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్‌క ఆదిలోనే దెబ్బ తగిలింది. వైస్‌కెప్టెన్ రోహిత్ జట్టు స్కోరు 23 రుగుల వద్ద 4 పరుగులకే రనౌట్‌గా వెనుదిరిగాడు. ఐతే అప్పటికే జోరందుకున్న ధావన్‌కు కెప్టెన్ కోహ్లి జత కలవడంతో మరింత వేగం పెరిగింది. 9 ఓవర్లకే భారత్ స్కోరు 51కి చేరింది. 13వ ఓవర్లో ధావన్ 50 పరుగులు పూర్తిచేసుకున్నాడు. మలింగ, సండకన్ బౌలింగ్‌లలో ధావన్ కళ్లుచెదిరే సిక్స్‌లు కొట్టాడు. మరోవైపు విరాట్ కూడా జోరు పెంచాడు. 15 ఓవర్లకే భారత్ 100 పరుగులు పూర్తి చేసుకుందంటే వారిద్దరు ఎంతగా చెలరేగిపోయారో అర్థమవుతుంది. 22వ ఓవర్లో డిసిల్వ బౌలింగ్‌లో బంతిని బౌండరీకి పంపి ధావన్ 71 బంతుల్లోనే సెంచరీ పూర్తిచేసుకున్నాడు. వన్డేల్లో అతనికిది 11వ శతకం. సండకన్ వేసిన 27వ ఓవర్లో కోహ్లి అద్భుత షాట్లతో రెండు ఫోర్లు, ఓ సిక్స్ సాధించాడు. ఆ ఓవర్లో వారు ఏకంగా 17 పరుగులు రాబట్టారు. ఇక భారత్ గెలుపు నల్లేరుపై నడకే అయింది.

లంక పేలవం: టాస్ ఓడి లంక ముందుగా బ్యాటింగ్ ఆరంభించింది. డిక్వెల (64, 74 బంతుల్లో, 8 ఫోర్లు) గుణతిలక (35, 44 బంతుల్లో, 4 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. భువనేశ్వర్ వేసిన తొలి ఓవర్లో లంక ఓపెనర్లు ఒకే పరుగు రాబట్టగలిగారు. భువీకి తోడుగా బౌలింగ్‌కు దిగిన పాండ్య మొదటి ఓవర్లో గుణతిలక బౌండరీ సాధించడంతో ఆ ఓవర్లో లంక 8 పరుగులు రాబట్టింది. వీరిద్దరు అడపాదడపా బౌండరీలు సాధిస్తూ 10 ఓవర్లు ముగిసే సరికి వికెట్ ఇవ్వకుండా 55 పరుగులు చేశారు. 11వ ఓవర్లో కోహ్లి బంతిని పేసర్ బుమ్రాకిచ్చాడు. లంక ఓపెనర్లు ఆ ఓవర్లో 9 పరుగులు సాధించి కుదురుకున్నట్లే కనిపించారు. తర్వాత ఓవర్‌లోనూ బౌలింగ్ మార్పు చేసిన కెప్టెన్.. బంతిని లెగ్ స్పిన్నర్ యజువేంద్ర చచల్‌కిచ్చాడు. చచల్ 14వ ఓవర్ ఆఖరి బంతికి లంకను తొలి దెబ్బతీశాడు. చచల్ ఫ్లయిటెడ్ డెలివరీని రివర్స్ స్వీప్ చేయబోయి గుణతిలకె.. రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. గుణతిలకె, డిక్వెల తొలి వికెట్‌కు 74 పరుగులు జోడించారు. లంక ఇన్నింగ్స్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. తర్వాత ఇన్‌ఫామ్ బ్యాట్స్‌మన్ కుశాల్ క్రీజులోకి వచ్చాడు. కుశాల్ (36, 37 బంతుల్లో, 5 ఫోర్లు) డిక్వెల కుదురుకొని నిదానంగా బ్యాటింగ్ చేశారు. కోహ్లి.. ఎడమ చేతి వాటం స్పిన్నర్ అక్షర్‌తో పాటు, పార్ట్‌టైమ్ బౌలర్ కేదార్ జాదవ్‌ను కూడా బౌలింగ్‌కు దించాడు. కుశాల్‌తో కలిసి రెండో వికెట్‌కు 65 పరుగులు జోడించిన డిక్వెల 25వ ఓవర్లో కేదార్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. అప్పటికి లంక స్కోరు 139-2. మరో 11 పరుగులకే కుశాల్.. అక్షర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత లంక బ్యాటింగ్ పతనం అత్యంత వేగంగా సాగింది. 66 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఆల్‌రౌండర్ మాథ్యూస్ (36 నాటౌట్, 50 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్స్) ఒంటరి పోరాటం చేశాడు.


చచల్‌కు కోహ్లి అభినందన

స్కోరుబోర్డు

శ్రీలంక ఇన్నింగ్స్: డిక్వెల (ఎల్బీడబ్ల్యూ) (బి) జాదవ్ 64, గుణతిలక (సి) రాహుల్ (బి) చచల్ 35, కుశాల్ మెండిస్ (బి) అక్షర్ 36, తరంగ (సి) ధావన్ (బి) జాదవ్ 13, మాథ్యూస్ నాటౌట్ 36, కపుగెదెర రనౌట్ (కోహ్లి) 1, డిసిల్వ (సి) జాదవ్ (బి) అక్షర్ 2, పెరెరా (బి) బుమ్రా 0, సండకన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) అక్షర్ 5, మలింగ (స్టంప్డ్) ధోని (బి) చచల్ 8, ఫెర్నాండో (బి) బుమ్రా 0; ఎక్స్‌ట్రాలు 16, మొత్తం (43.2 ఓవర్లలో ఆలౌట్) 216

వికెట్ల పతనం: 1-74 (గుణతిలకె), 2-139 (డిక్వెల) 3-150 (కుశాల్), 4-166 (తరంగ), 5-169 (కపుగెదెర), 6-176 (డిసిల్వ), 7-178 (పెరెరా), 8-187 (సండకన్), 9-209 (మలింగ), 10-216 (ఫెర్నాండో).

బౌలింగ్: భువనేశ్వర్ 6-0-33-0, పాండ్య 6-0-35-0, బుమ్రా 6.2-0-22-2, చచల్ 10-0-60-2, జాదవ్ 5-0-26-2, అక్షర్ 10-0-34-3.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (రనౌట్) (కపుగెదెర) 4, ధావన్ నాటౌట్ 132, కోహ్లి నాటౌట్ 82, ఎక్స్‌ట్రాలు 2, మొత్తం (28.5 ఓవర్లలో వికెట్‌కు) 220

వికెట్ల పతనం: 1-23 (రోహిత్), **బౌలింగ్:** మలింగ 8-0-52-0, ఫెర్నాండో 6-0-43-0, మాథ్యూస్ 2-0-9-0, పెరెరా 2-0-18-0, సండకన్ 6-0-63-0, డిసిల్వ 4.5-0-35-0

ఆశలన్నీ ఆ ఇద్దరిపైనే

- నేటి నుంచి ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

గ్లాస్గో: ఇక కోట్ల జతల కళ్లన్నీ వారిద్దరిపైనే.. అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న వారిద్దరిలో ఎవరైనా స్వర్ణం సాధించి తమ ఆశల్ని నెరవేర్చకపోతారా అని కోట్ల భారతీయులు ఎదురు చూస్తున్నారు. వారు.. ఫేవరెట్లు కిదాంబి శ్రీకాంత్, పీవీ సింధు. భారతీయుల ఆశలను మోసుకుంటూ భారత బ్యాడ్మింటన్ బృందం స్కాట్లాండ్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు వెళ్లింది. సోమవారం నుంచి ఆరంభమయ్యే పోరులో తలపడేందుకు భారత షట్లర్లు సమాయత్తమవుతు న్నారు. ఫామ్‌లో ఉన్న శ్రీకాంత్.. ఈ చాంపియన్‌షిప్‌లో తొలి పతకాన్ని సాధించాలని పట్టుదలతో ఉన్నాడు. మహిళల విభాగంలో 2013, 2014లో సాధించిన కాంస్య పతకాలకు తోడుగా మెరుగైన పతకాన్ని తన ఖాతాలో వేసుకోవాలని సింధు కృతనిశ్చయంతో ఉంది. ఐతే 40 ఏళ్లుగా ఊరిస్తున్న పసిడిని వీరిద్దరిలో ఎవరు తీసుకువస్తారో చూడాలి.



జోరుమీద శ్రీకాంత్

ఇండోనేషియా, ఆస్ట్రేలియాలలో టైటిల్స్ సాధించిన శ్రీకాంత్ ఇక్కడ కూడా అదే జోరును కొనసాగించాలను కుంటున్నాడు. అతను ఈ ఏడాది వరుసగా మూడు ఫైనల్లలో గెలిచి ఇక్కడ కు రాగా, గత రెండు సూపర్ సిరీస్‌లలో క్వార్టర్స్ చేరిన సింధు.. తన అదృష్టాన్ని పరీక్షించు కోనుంది. ''నేను మెరుగ్గా ఆడుతున్నాను. పతకం సాధించగలనన్న నమ్మకం నాకుంది. ఐతే ప్రతి ఒక్కరు పూర్తి ఫిట్‌నెస్‌తో ఇక్కడకు వస్తారు. ఫైనల్ గురించి ఇపుడే ఆలోచించడం లేదు. నా ఆలోచనల్లా తొలి రౌండ్ గురించే'' అని శ్రీకాంత్ అన్నాడు. 2015 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం గెలిచి.. ఆ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డు పుటలకెక్కిన సైనా నెహ్వాల్‌కు మాత్రం గాయాల కారణంగా ఈ సారి కఠిన సవాలు ఎదుర్కోనుంది. సైనా, సింధులకు తొలి రౌండ్‌లో బై లభించింది. ఐతే ఈ టోర్నీకి ముందు భారత పురుష షట్లర్లు ఆరు టైటిల్స్ సాధించి ఊపుమీదున్నారు. బి సాయిప్రణీత్ సింగపూర్‌లో తొలిసూపర్ సిరీస్ టైటిల్‌ను వశం చేసుకున్నాడు. అజయ్ జయరామ్ మాత్రం కాస్త ఫామ్ లేమితో ఉన్నాడు. సమీర్ వర్మ తొలిసారి ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆడుతున్నాడు. అతనికి నేరుగా ప్రవేశం లభించింది. సమీర్ తొలి రౌండ్లో స్పెయిన్ షట్లర్ పాబ్లో అబిన్‌తో తలపడతాడు. మహిళల సింగిల్స్‌లో జాతీయ ఛాంపియన్ రితుపర్ణ దాస్ ఫిన్లాండ్‌కు చెందిన అరి మిక్కెలతో తన తొలి పోరును ఆరంభిస్తుంది. తన్వి లాడ్ ..ఇంగ్లాండ్ షట్లర్ క్లో బిర్చ్‌తో తలపడుతుంది. సైనా, సింధులకు మూడో సీడ్ కరోలినా మారిన్ బెడద ఎక్కువగా ఉంది. ''బహుశా ఇదే మన బలమైన బృందం. ఇటీవల పురుష షట్లర్లు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు. బరిలో ఉన్న నలుగురూ మేటి ఆటగాళ్లను ఓడించగల సత్తా ఉన్నవాళ్లే. ఈ రోజుల్లో ఎవరూ ఫేవరెట్ కాదు. మన ఆటగాళ్ల నుంచి దృఢమైన ప్రదర్శనను ఆశించొచ్చు'' అని జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నాడు.

షెడ్యూలు

21- 23: ప్రిలిమినరీ రౌండ్లు
24: ప్రి క్వార్టర్ ఫైనల్స్
25: క్వార్టర్ ఫైనల్స్
26: సెమీ ఫైనల్స్
27: ఫైనల్స్



స్టార్ స్పోర్ట్స్ 1, 1 హెడిలో ప్రత్యక్ష ప్రసారం

ఆగస్టు 21:

పురుషుల సింగిల్స్
శ్రీకాంత్ X సెర్గీ సాయంత్రం.. 6.10 గంటలకు
సమీర్ వర్మ X పాబ్లో అబియాన్ .. రాత్రి 8.30 గం.

మహిళల సింగిల్స్
రితుపర్ణ దాస్ X అరికి మిక్కెల.. రాత్రి 9.50 గం.
తన్వి లాడ్ X చోయ్ బిర్చ్.. రాత్రి 8.30 గం.

పురుషుల డబుల్స్
మను, సుమీత్ X షుంగ్ , కిమ్ దుక్‌యంగ్ .. రాత్రి 8.45 గం.

మహిళల డబుల్స్
సంజన, ఆరతి X నటల్య, జర్క రాత్రి 8.30గం.

మిక్స్‌డ్ డబుల్స్
అశ్విని, సుమీత్ రెడ్డి X సవాన్, సెత్యానా సాయంత్రం 3.30 గం.
సాత్విక్‌సాయిరాజ్, మనీషా X టామ్ చున్, త్సాయు .. సాయంత్రం 6.10 గం.
ప్రజక్త, యోగేంద్రన్ X లు చింగ్ , చియాంగ్ .... సాయంత్రం 6.30 గం.

వెస్టిండీస్ ఘోర పరాజయం

తొలి డేనైట్ టెస్టులో
ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 209 పరుగుల గెలుపు

బర్మింగ్‌హామ్: ఇంగ్లాండ్‌తో తొలి డేనైట్ టెస్టులో వెస్టిండీస్ ఘోరపరాజయాన్ని చవిచూసింది. మూడు రోజుల్లోనే ముగిసిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 209 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. తొలి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకే ఆలౌటై ఫాలోఆన్ ఆడిన విండీస్.. ఇంగ్లాండ్ పేసర్ల దెబ్బకు 45.4 ఓవర్లలో 137 పరుగులకే చాప చుట్టేసింది. ఓపెనర్ బ్రాత్‌వైట్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విండీస్ రెండు ఇన్నింగ్స్‌లలో 76.4 ఓవర్లలో 261 పరుగులకే 19 వికెట్లు చేజార్చుకుంది. పేసర్లు బ్రాడ్ (3-34), అండర్సన్ (2-12) విండీస్ భరతం పట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 514-8 స్కోరు చేసిన సంగతి తెలిసిందే. డబుల్ సెంచరీ వీరుడు అలస్టర్ క ౦క్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.



బోథమ్‌ను దాటిన బ్రాడ్

మ్యాచ్‌లో 3 వికెట్లు తీసిన పేసర్ స్టువర్ట్ బ్రాడ్ .. ఇంగ్లాండ్ దిగ్గజ ఆల్‌రౌండర్ ఇయాన్ బోథమ్‌ను అధిగమించాడు. బ్రాడ్ ఈ మ్యాచ్‌లో 384 టెస్టు వికెట్ల మైలు రాయిని అందుకున్నాడు. ఇయాన్ బోథం ఖాతాలో 383 వికెట్లున్నాయి. అత్యధిక వికెట్లు దక్కించుకున్న ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రాడ్‌ది రెండో స్థానం. జేమ్స్ అండర్సన్ 492 వికెట్లతో మొదటి స్థానంలో ఉన్నాడు.

పైరేట్స్‌పై పుణెరీ గెలుపు




కబడ్డీలో బాలీవుడ్ తారల సందడి

- యోధాను ఓడించిన పాంథర్స్

లక్నో: ప్రొ కబడ్డీ అంతర్ జోనల్ పోరులో ఆదివారం పుణెరీ పల్టాన్ 47-42 తేడాతో పాట్నా పిరేట్స్‌పై గెలిచింది. పాట్నాను గెలిపించడానికి ప్రదీప్ నర్వాల్ విపరీతంగా కృషి చేశాడు. అతను ఏకంగా 19 పాయింట్లు సాధించినా ఫలితం లేకపోయింది. అతనికి పాట్నా డిఫెన్స్ సరైన తోడ్పాటును అందించలేకపోయింది. పుణెరీ తరపున రాజేష్ మండల్ 10 పాయింట్లు స్కోరు చేశాడు. తొలి అర్థంలో లభించిన ఆధిక్యాన్ని పుణెరీ సొమ్ముచేసుకొని గెలుపును సొంతం చేసుకుంది. తొలి నిమిషాల్లోనే పుణెరీ 3-2 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. తొలి అర్థం ముగిసేసరికి పుణెరీ 25-13 ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్థంలో పుణెరీ ప్రత్యర్థిని ఆలౌట్ చేయడంతో ఆధిక్యం 28-15కు పెరిగింది. ఆ తర్వాత రెండు జట్లూ దూకుడు ప్రదర్శించడంతో రికార్డు స్కోరుకు చేరుకున్నాయి. చివరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగి పుణెరీని విజయం వరించింది. మరో పోరులో జైపూర్ పింక్ పాంథర్స్ 24-22తో యూపీ యోధాపై గెలిచింది.

Vaccum Therapy లింగవర్థక యంత్రం
లింగం చిన్నదని నిరాశ ఎందుకు?
అమెరికా ఏజెన్సీ FDA వారి అభిప్రాయం ప్రకారం Vaccum Therapy లింగవర్థక యంత్రం మరియు ఔషధాల ద్వారా పురుషుడు తన చిన్న లింగాన్ని 75 రోజులలో 7 నుండి 8 అంగుళాల పొడవు, లావు, గట్టిగా, శక్తివంతంగా మరియు దృఢంగా చేసుకొనవచ్చును. మరియు తన ఇష్టానుసారం శృంగార సమయాన్ని పొడిగించుకోవచ్చును. శీఘ్రస్కలనం, నపుంసకత్వం, లింగము వదులుగా ఉండుట, చిన్నగా ఉండుట, సన్నగా ఉండుటను తొలగించుకోవడంకోసం 30 రోజుల ఔషధం.
ఇంటి దగ్గరకే ఔషధం తెప్పించుకోండి
08943212076

ఆధునిక ఆవిష్కారం
Vaccum Therapy
లింగవర్థక యంత్రం
అమెరికన్ ఏజెన్సీ ఎఫ్‌డిఎ ద్వారా వ్యాక్యూమ్ థెరపీ లింగవర్థక యంత్రంతోపాటు ఆయుర్వేదిక్ ఔషధం సేవించడం వలన కేవలం మీ లింగం ఆకారం 7 నుండి 8 అంగుళాల పొడుగు మరియు 2 నుండి 3 అంగుళాల లావు అవుతుంది. దీనితోపాటు ఆయుర్వేదిక్ ఔషధం సేవించడం వలన శీఘ్రస్కలనం, శుక్రాణువులు తక్కువగా ఉండుట, నపుంసకత్వం, సంతానహీనత తొలగించి, వైవాహిక జీవితంలో ఆనందం, సెక్స్ సమయాన్ని 30 నుండి 45 నిమిషాలు పెంచుతుంది. 100% ఆయుర్వేదిక్ చికిత్స.
గమనిక: 30 రోజుల ఔషధంతోపాటు జపానీ ఉత్తేరక నూనె, 100% ఆయుర్వేదిక్ మెడిసిన్
09835234384,09931658485

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.